




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 137 వెల : 4 శుక్రవారం 02 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## కులగణనలో తెలంగాణ
# రోల్ మోడల్

**మా అనుభవాన్ని ఉపయోగించుకోండి**
**మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం**
**రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు**
**రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి**
**పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి**
**ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి**
**మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేవంత్ సూచనలు**



**హైదరాబాద్,మే1 :** కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని

మిగతా 2లో...



# ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

**వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ**
**హాజరైన చిత్రరంగ ప్రముఖులు**

**ముంబయి,మే1 :** భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్..

మిగతా 2లో...

## సమ్మె ఆలోచన
# విరమించుకోండి

**ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది**
**సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే**
**గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం**
**మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్,మే1:** ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది..

మిగతా 2లో...

## దూకుడు పెంచిన
# ఏసిబి

**ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 21 కేసులు**




**హైదరాబాద్,మే1:** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్ర మాస్తుల విషయాల్లో కేసుల నమోదుతో దూసుకెళు ్తంది. కేవలం ఒక్క ఏప్రిల్ నెలలో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 ఆశ్చర్యపరిచే తనిఖీ

మిగతా 2లో...

## కెటిఆర్‌కు
# లండన్ ఆహ్వానం

**- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు**



**హైదరాబాద్,మే1:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావే శానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీ ల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోర మ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహి స్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థా పకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచు కుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంట డంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో

మిగతా 2లో...

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం**

వివరాలు 2లో

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

**వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



వివరాలు 2లో

## కులగణను ఏనాడూ
# పట్టించుకోని కాంగ్రెస్

**తెలంగానలోనూ తూతూత మంత్రంగా సర్వే**
**ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు**
**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి**




**హైదరాబాద్,మే1:** బీసీలకు న్యాయం చేయడా నికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలిం చిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేక రుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధా న్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజ నాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొం దించేందుకు ఉపయోగ పడుతుంది. కులగ ణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంట ప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవం త్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో

మిగతా 2లో...

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి
# పట్టుకుంటాం

**కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక**



**న్యూఢిల్లీ,మే1:** ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకు ంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పంది ంచారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమా ధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచే సుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం

మిగతా 2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

# దూకుడు పెంచిన ఎసిబి

కేసులు, 2 సాధారణ కేసులు చేసినట్లు- ప్రకటించింది. 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబడ్డారు. కాగా, 5. 02 లక్షల సొమ్మును ఏసీబీ సీజ్ చేసింది. ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించింది. మాజీ ఊకఈ హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారమ్ 13.50 లక్షల ఆస్తులుగా గుర్తించారు. లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

### జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం

**న్యూఢిల్లీ,మే1:** ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు- అటు- పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటు-ంది. దీంతోపాటు- బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

# ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

### వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**మహబూబ్‌నగర్,మే1** ఎస్‌ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్‌ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని
ఆరోపించారు. టీఆర్‌ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు..

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ- ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాల న్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమిం చినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకా శం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయం లో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరఫున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని



సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారుణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం



లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్దంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ది జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

### కెటిఆర్ మేడే శుభాకాంక్షలు



**హైదరాబాద్,మే1:** కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ-స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు

### టీజీపీఎస్సీని ప్రశ్నించిన న్యాయస్థానం

**హైదరాబాద్,మే1:** తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని సర్వీస్ కమిషన్ తరపున లాయర్ తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరగగా గురువారం మరోమారు హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. 'ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలన్నారు. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీ-జీపీఎస్సీని ఆదేశించారు.టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# భూభారతిపై విస్తృత అవగాహన

### పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి

**హైదరాబాద్,మే1:**భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం..

## ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు 12వ డివిజన్ ఇన్చార్జి కందుల సతీష్ ఆధ్వర్యంలో



**మే 1 న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ (రాజ్యాంగ పరిరక్షణ)యాత్రలో భాగంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశానుసారం స్థానిక 12వ డివిజన్ అధ్యక్షుడు కుంట సదిడివిజన్ ఇంచార్జ్ కందుల సతీష్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు వజీదా పర్వీన్ ముస్తక్ మాజీ కార్పొరేటర్ బాబూమియా లాయర్ శంకర్ బాబు మైనారిటీ నాయకులు గఫూర్ ఉపాధ్యక్షులు భాస్కర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీధర్ మైనారిటీ అధ్యక్షుడు సిరాజ్ పాషా, బీసీ అధ్యక్షులు ఓడతల సత్యయ్య, మహేందర్ ఆరిఫ్ కుమార్ సారయ్య గార్లు గడిచిన పది రోజుల నుండి డివిజన్ లోనిప్రతి ఇంటికి తిరుగుతూ రాజ్ ఠాకూర్ చేసే అభివృద్ధిని వివరిస్తూ వారికి సంబంధించిన వివరాలను సేకరించి తెలంగాణ ప్రజాప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదో అనే విషయాన్ని క్షుణ్ణంగా రాతపూర్వకంగా వివరాలనింటిని సేకరించి ఈరోజు కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ కి ఇట్టి నివేదికను అందించడం జరిగింది..అనంతరం డివిజన్ నాయకులను మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అభినందించడం జరిగింది...

## అల్లూరు పాఠశాలలో సమ్మర్ యోగ క్లాసులను వినియోగించుకోండి



**మే 1 న్యూస్ 9 పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమ్మర్ క్యాంప్ లో భాగంగా మన పాఠశాల లో ప్రారంభం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఉదయం 8 గంటలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్య సుధ మేడమ్ ప్రారంభం చేయడం జరిగింది. బాధే వెంకటేశం వ్యవహరిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కారంపూడి గిరిజన బాలుర గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-కారంపూడి లోని గిరిజన గురుకుల పాఠశాల బాలుర ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. స్థానిక ఆంధ్రప్రదేశ్ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో 40 సీట్లు, 32 ఎస్టి, 2 బీసీ, 1 ఓసి, 6వ తరగతి నుంచి 9వ తరగతులలో మిగిలిన సీట్లు ఎస్టీలకు మాత్రమే ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు తెలిపారు. పాఠశాలలో దరఖాస్తు పూర్తిచేసి ఈనెల 20వ తేదీ లోపు ఇవ్వవలసిందిగా కోరడమైనది. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా మేడే వేడుకలు




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మరియు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడు కలు ఘనంగా నిర్వహించారు జిల్లా నియోజకవర్గ నాయకులు మేకపోతుల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్య ంలో కారంపూడి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి షేక్ సైదా మరియు ఇతర కామ్రేడ్ సోదరులతో కలిసి బస్టాండ్ సెంటర్ నుంచి చెక్పోస్ట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అమరవీరులకి అంజలి ఘటించారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘాలకు చేస్తున్న అన్యాయాల గురించి వివరిస్తూ కార్మిక సంఘాలన్నీ ఏకమై తగిన బుద్ధి చెప్తామని ప్రపంచ దేశాలే కార్మికుల చేతుల్లో ఎన్నో ఓటములు ఎదుర్కొన్న ఘటనలు గుర్తుంచుకోవాలని ఉపాధి హామీ పనిలో భారీ అవకతోకలు జరుగుతున్నాయని నిజమైన లబ్ధిదారులకి కని కల్పించడమే కాకుండా వ్యవసాయంలో భాగం చేయాలని ప్రజలకి అన్యాయ సంఘటనలు జరుగుతుంటే వారి వెన్నంటే ఉండి వారికి న్యాయం చేసే వరకు పోరాడుతున్న కార్మిక సంఘాలకు తగని గుర్తింపు ఇస్తూ రాష్ట్ర కేంద్ర ప్రభు త్వాలు కొన్ని జీవోలు జారీ చేయాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల పరిధిలోని కార్మిక సోదరులు ఇతర రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు ..

## దేశ ప్రధానిపై షర్మిలారెడ్డి వ్యాఖ్యలు దేశ ప్రజలపై దాడే...

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-శత్రుదేశం మన దేశ సమైక్యతకు,సార్వభౌమత్వానికి సవాలు చేసినపుడు దేశ ప్రజలు అందరూ దేశ ప్రధానికి సపోర్టు గా ఉన్న సమయంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి షర్మిలా రెడ్డి జుగుప్సకరమైన వ్యాఖ్యలును బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.షర్మిలా రెడ్డి గారు నీ వల్ల జన్మనిచ్చినటువంటి కుటుంబానికి సంతృప్తి లేదు, మెట్టినింటికి సంతృప్తిలేదు,నీకు పీసీసీ పదవి ఇచ్చిన నీ యజమాని రాహుల్ గాంధీకి సంతృప్తి లేదు.నీ యజమాని రాహుల్ గాంధీ ఒక స్టేట్మెంట్ ఇస్తే,నీవు మరొక్క స్టేట్మెంట్ ఇస్తావు. లౌకిక వాదం గురించి మాట్లాడేటటువంటి అర్హత నీకు లేదు,నీకు తెలిసిన లౌకికవాదం బ్రదర్ అనిల్ లౌకికవాదం మాత్రమే.నిన్ను రాష్ట్రంలో ఎక్కడ తిరగనివ్వం నీకు భారతీయ జనతా పార్టీ రూపంలో ప్రతిఘటన తప్పదు.ఈ కార్యక్రమంలో షేక్ జానీ భాషా,బత్తుల అప్పారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో ఘనంగా మేడే వేడుకలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను కారంపూడి పట్టణ శివారులోని శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో గురువారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముందుగా మేడే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ఎంతోమంది మహానీయులు రక్తాన్ని చిందించిన త్యాగఫలమే నేడు మేడే జరుపుకుంటున్నామని వారు అన్నారు. మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంతమంది రక్త తర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికి కొత్త వెలుగును అందించారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం ఆధిపతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు సామాజికవేత్త డా.మునీర్ మహ్మద్ షరీఫ్ వ్యాఖ్య.**



**మిర్యాలగూడ 01 మే,( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ నియోజకవర్గ పట్టణ ప్రజలతో పాటుగా పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో 80 మందికి బిపి,షుగర్, థైరాయిడ్ పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ జనం కోస%శీ% జనయేత్రి,జనంతోనే జనయేత్రి అనే మా నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాలలో సేవా దృక్పథంతో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేయడం జరిగింది.ప్రతి నెల మొదటి తారీకున ఏర్పాటు చేసే ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సామాజికవేత్త డా.మునీర్ మహ్మద్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు.మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా గురువారం నాడు మేడే సందర్భంగా చైతన్య నగర్ లో గల చౌదరి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో పతంజలి నిత్య యోగ కేంద్రంతో సంయుక్తంగా ఈ ఉచిత వైద్య శిబిరంకు ముఖ్య అతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా అనేకమందికి వైద్య సేవలు నిర్వహిస్తూ వారికి సూచించిన ఔషధాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ... ఈ కార్యక్రమాలతో పాటుగా రక్తదాన శిబిరాలను ప్రతి సంవత్సరం వేసవిలో మంచినీరు,మజ్జిగ పంపిణీలు లాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంజలి యోగ కేంద్ర నిర్వాహకులు నాగేందర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో పాటుగా తూచా తప్పకుండా అవసరమైన ఔషధాలను ఉపయోగించుకుంటూ ప్రతినిత్యం యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తద్వారా మానసిక ఒత్తుల నుండి ప్రశాంతత ఏర్పడి వారి జీవన ప్రమాణాన్ని పెంచుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు మరియు పతంజలి యోగ గురువు నాగేందర్, కరుణమ్మ,జ్యోతి, సరిత,వెంకటమ్మ,పద్మ,చంద్రకళ,సూర్యకళ,కుసుమ, శ్రీనివాస్,బ్రహ్మాచారి,కొత్తపల్లి సైదులు తోపాటుగా వివిధ ల్యాబ్ టెక్నీషియన్ లైన లక్ష్మణ్,శ్రీనివాస్,యాదగిరి, కృష్ణ,కార్తీక్,షాహీర్,రఫీ తో పాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనారోగ్యానికి గురైన వారికి ఎల్ఓసి తో ఆసరాగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ జిల్లా...** వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, ఐనవోలు మండలాల పరిధిలోని 87 మంది లబ్ధిదారులకు 27లక్షల 50వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు పంపిణీ చేశారు.....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ:-...సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్దిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు.....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహాయంతో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు.....గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సీఎం సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, ఐనవోలు మండలాల పరిధి లోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర, జిల్లా, మండల టౌన్ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఐ.యన్.టి.యు.సి. కార్మిక సంఘ వైస్ ప్రెసిడెంట్, కార్మిక రత్న డా.యముడాల హనుకాంత్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవమును ఘనంగా నిర్వహించుకున్నారు



**హనుమకొండ :** మే, 1 అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఖాజీపేటలోని రైల్వే పార్క్ దగ్గర హనుమకొండ జిల్లా ఐ.యన్.టి.యు.సి. కార్మిక సంఘ వైస్ ప్రెసిడెంట్, కార్మిక రత్న డా.యముడాల హనుకాంత్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవమును ఘనంగా నిర్వహించుకున్నారు. వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ ఆదేశాల మేరకు డిప్యూటి లీగల్ ఏయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాస రావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటి లీగల్ ఏయిడ్ కౌన్సిల్ మాట్లాడుతూ "1886, మే 1న ప్రాణాలర్పించిన కార్మికులను స్మరిస్తూ, శ్రామిక సోదరులకు 'మే డే' శుభాకాంక్షలు తెలిపారు. మే డే చాలా ముఖ్యమైనది ఎందుకంటే ఇది కార్మికుల సహకారం, కార్మికుల హక్కుల కోసం కొనసాగుతున్న పోరాటం అని తెలిపారు. ఈ ప్రపంచంలో కష్టపడే ప్రతివారూ కార్మికులే. శ్రమించే ప్రతివారూ శ్రామికులే. అందరూ అందమైన భవిష్యత్తును నిర్మించేందుకే రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారు. వీరిలో కార్మిక, కర్షకుల శ్రమకు విలువకట్టలేం. చాలా మంది తినీ తినక పనిచేస్తుంటారు. బలహీనంగా ఉన్నా, పనికి వస్తారు. కార్మికుల కోసం ఎన్నో చట్టాలున్నా, అవగాహన లేక కార్మిక, కర్షక దోపిడీ యధేచ్ఛగా సాగుతోంది అని తెలిపారు. కార్మిక లోకం హక్కుగా సాధించిన సెలవు దినం. ప్రతి కార్మికుడి సంక్షేమం ముఖ్యమే. వారికంటూ కొన్ని హక్కులు ఉన్నాయి. వారికంటూ నిర్ధిష్ట పనివేళలు ఉన్నాయి. రోజూ కష్టపడి విధులు నిర్వహించే శ్రమ జీవుల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి న్యాయ సేవాధికార సంస్థలు అందు బాటులో ఉంటాయని సూచించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ప్రభాకర్, భాగ్యమ్మ, రజిని,అజర్,అనిల్, రాము, స్రవంతి, పద్మావతి, క్రిష్ణవేణి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## వేములవాడకు చెందిన ఆడపడుచు.. జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక



**వేములవాడ** సివిల్ జడ్జి (జూనియర్ బెంచ్) పరీక్షల్లో వేములవాడకు చెందిన సంకెపల్లి జాహ్నవి అర్హత సాధించారు. పట్టణంలోని భీమేశ్వరాలయం వీధికి చెందిన ఎస్.హరికిషన్ కూతురు జాహ్నవి ఉస్మానియా యూనివర్సిటీలో బీకాం ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పీహెచ్ఏ చేస్తున్నారు. నాలుగో ప్రయత్నంలో జడ్జిగా అర్హత సాధించారు కాగా జాహ్నవి ప్రాథమిక మరియు ఉన్నత విద్యాభ్యాసము వేములవాడ పట్టణంలోని జవహర్లాల్ నెహ్రూ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించింది. ఆమె జడ్జిగా నియమకం పట్ల జవహర్లాల్ నెహ్రూ విద్యాసంస్థల అధినేత నరహరి శర్మతోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలిపారు

## డంపు యార్డ్ తరలింపు కోసం అలకాపురి కాలనీవాసుల నిరసన ర్యాలీ




**కరీంనగర్ :** డంపు యార్డ్ ను వెంటనే తరలించాలని డిమాండ్ కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ లోని అలకాపురి కాలనీ వాసులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇట్టి ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం నుండి కోతిరాంపూర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఆటో నగర్ లో ఉన్న డంప్ యార్డ్ మా ప్రాంతానికి శాపంగా మారిందన్నారు . డంపు యార్డులో ప్లాస్టిక్, రబ్బర్ అంటించడం వలన రోజు వెలుబడే విష వాయువులతో చుట్టుపక్కన ఉన్న పది కాలనీల్లో చిన్న పిల్లలు, వృద్దులు, గర్భిణీ మహిళలు శ్వాసకోశఇబ్బందులతో, చర్మ వ్యాధులతో నిరంతరం బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంపూర్ ప్రజల జీవనానికి సమస్యగా మారిన డంప్ యార్డ్ ను తక్షణం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నుండి తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే. రేసైక్లింగ్ మెషిన్స్ ద్వారా పునరుత్పత్తి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మా బాధలను అర్థం చేసుకొని వెంటనే డంప్ యార్డ్ తొలగింపు కోసం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. డంపు యార్డ్ తో తాము పడుతున్న ఇబ్బందులను, సమస్యలను , బాధలను పట్టించుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో అల్కాపురి కాలనీ ప్రజల తో పాటు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ముఖరంపుర శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం




**ముకరంపురా:** శ్రీ చైతన్య ఐపీఎల్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించారని మరియు ఏ శ్రీహస 583 మార్కులు మేఘన సిహెచ్ స్నిగ్ధ ప్రియా 577 మార్కులు శ్వేత 575 మార్కులు అక్షిత 574 మార్కులు ఏ దీక్షిత 570 మార్కులు సాధించారని పాఠశాలలో ఏజీఎం ఎం రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం సునీల్ కాంత్ మాట్లాడుతూ 583 మార్కులతో ఒక విద్యార్థిని 570హ579 మార్కులతో ఐదు గురు విద్యార్థులు 560 నుండి 69 మార్కుల్లో నలుగురు విద్యార్థులు 550 నుండి 559 మార్కులతో ముగ్గురు విద్యార్థులు 500 నుండి 549 మార్కులతో 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ పి ప్రవీణ్, ఐపీఎల్ ఇన్చార్జ్ జె మోహన్, ఏవో మనోహర్ రెడ్డి అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ చైతన్య

**సంగారెడ్డి :** పదవ తరగతి విడుదలైన ఫలితాలలో సదాశివ పట్టణానికి చెందిన శ్రీ చైతన్య సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు 34 మంది ఉత్తమ ఫలితాలు సాధించారు. ఏం వరలక్ష్మి 570 మార్కులు , శివత్మిక 564 , సాయిరాం 556, విజయలక్ష్మి 550 మార్కులతో మొదటి ర్యాంకులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థులను చైతన్య సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ రాజ్, కోఆర్డినేటర్ వీరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కులగనన ఒక చారిత్రక నిర్ణయం: అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**నిజామాబాద్ మే 2:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న కులగనన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని స్థానిక నిఖిల్ సాయి హెూటల్ చౌరస్తాలో గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి ఆధ్వర్యంలో నిర్వహించిన నరేంద్ర మోడీ, ఎంపీ అరవింద్ చిత్రపటాల పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి మరియు జిల్లా ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో జనగణనతో పాటు కులగనన కూడా చేయాలనే ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని కేంద్ర మంత్రిమండలి తీసుకోవడం దేశ ప్రజలు హర్షించదగ్గ విషయం అని అన్నారు, ఇంకా ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యొక్క కుల గణన వల్ల ఈ దేశంలో దేశ పౌరులు ఎంతమంది ప్రక్కదేశాలైన పాకిస్తాన్ బంగ్లాదేశ్ వివిధ దేశాల నుండి వచ్చిన అక్రమ చొరబాటుదారులు రోహింగ్యాలు ఎవరనేది పూర్తి లెక్కలు తెలుస్తాయని దీనివల్ల భవిష్యత్తులో దేశ భద్రతకు ఎటువంటి ముప్పు రాకుండా దేశాన్ని తీవ్రవాదుల బారి నుండి రక్షించడానికి వీలవుతుంది అని అర్బన్ ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇంకా ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ దేశాన్ని 60 ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దేశమంతటా కులగనన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని అర్బన్ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు, అదేవిధంగా తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇటీవల నిర్వహించిన కులగణన సర్వే ఒక తప్పుల తడక అని అర్బన్ ఎమ్మెల్యే పేర్కొన్నారు, కేవలము ఒక సామాజిక వర్గాన్ని సంతృప్తిపరచి బీసీలకు అన్యాయం చేశారని అన్నారు. కాగా దేశవ్యాప్తంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వహించే జనగణన మరియు కులగనన పారదర్శకంగా ఉంటుందని దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా అందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా అందరికీ సమాన హక్కులు మరియు రిజర్వేషన్లు కల్పించే విధంగా ఈ యొక్క జనగణన కులగనన దేశ చరిత్రలో ఒక మైలురాయిలా నిలుస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, వివిధ డివిజన్లో కార్పొరేటర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో జాగ్రత్త చర్యలు తీసుకోవాలని : మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ మే 01 :** వడ్ల ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు లు ఎలాంటి అదనపు తాలు ,తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# బ్రిడ్జి కోర్స్ శిక్షణ కార్యక్రమం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ





**కరీంనగర్ మే 01 :** బ్రిడ్జి కోర్స్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ప్రారంభించారు. గురువారం రోజున ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కరీంనగర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిజిల్లా డాక్టర్ వెంకట రమణ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ సూపరిన్టెంట్ డాక్టర్ వీరారెడ్డి తో కలిసి నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో జరుగుచున్న బిఎఎంఎస్ డాక్టర్లకి 60 రోజులపాటు జరుగు బ్రిడ్జి కోర్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ కమ్యూనిటీ ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో నైపుణ్యాన్ని పెంపొందించడం ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బిఎఎంఎస్ ఎం ఎల్ హెచ్ పి లు అందరికీ విడతల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా, కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ నవీన గారు,ఎన్ హెచ్ ఎం డిపిఓ స్వామి మరియు బి ఎ ఎం ఎస్ డాక్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థి తమ వంతు సేవ గ్రామాలకు అందించాలి

# జిల్లా సంక్షేమ అధికారి శ్రీ. పి.లక్ష్మీ రాజం





**బోయినపల్లి మే 01 :** విద్యార్థి తమ వంతు సేవలకు గ్రామాలకు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి శ్రీ. పి.లక్ష్మీ రాజం అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా , బోయినపల్లి మండలం , తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యొక్క ప్రారంభోత్సవ వేడుకలు గ్రామంలోని కాపు సంఘం లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి శ్రీ. పి.లక్ష్మీ రాజం మాట్లాడుతూ , ఈ సేవ పథకంలో భాగంగా ప్రతి యొక్క విద్యార్థి తమ వంతు సేవ ఈ గ్రామానికి అందించాలని అన్నారు.కళాశాల అసోసియేట్ డీన్ కె. పి.సునీత దేవి మాట్లాడుతూ ఈ ప్రత్యేక శిబిరం ఏడు రోజుల పాటు గ్రామంలో నిర్వహిస్తారని, ఇందులో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. శిశు సంక్షేమ అధికారిని రోజా మాట్లాడుతూ, శిశు మరియు గర్భిణీ స్త్రీల సంక్షేమ, బాల రక్షణ, వయోవ్యాధుల సంక్షేమం గురించి తెలియచేశారు. మండల వ్యవసాయ అధికారిని పి.రాణిత మాట్లాడుతూ, వారి అనుభవాలు మరియు రైతులతో మార్పు గురించి తెలిపారు. మే డే సందర్భంగా పరిశుద్ద కార్మికులు కట్ట దుర్గయ్య , కట్ట చంద్రయ్య, నాగి అంజయ్య మరియు కొనగంటి రాజయ్యలను సన్మానించారు విద్యార్థులు అందరూ కలిసి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించడంతో పాటు సస్య రక్షణ చర్యలో భాగంగా పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారులు లక్ష్మీరాజం, రోజా, అసోసియేట్ డీన్ .సునీత దేవి, ప్రణీత అధ్యక్షులు గుడి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ . టి అరుణ్ బాబు,పి మాధవి, విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## మేడే దినోత్సవం లో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్.



**నిజామాబాద్. మే 2:** బీడీ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కట్టుబడి ఉన్నదని నిజామాబాద్ బీడీ మజ్దూర్ సంఘం ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తెలిపారు

కాగా గురువారం జరిగిన మేడే దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తాహెర్ నిజామాబాద్ బీడీ మజ్దూర్ సంఘం కార్యాలయంలో జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా తాహెర్ మాట్లాడుతూ, అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని ఎన్నో ఏళ్లుగా బీడీలు చుట్టడమే తమ వృత్తిగా ఎంచుకున్న ఎందరో మంది బీడీ కార్మికులందరికీ తన తరపున మే డే శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు తాహెర్ అన్నారు ఇంకా ఈ సందర్భంగా తాహెర్ మాట్లాడుతూ ప్రస్తుతం బీడీ కార్మికులకు 1000 బీడీలకు ఇస్తున్న రూపాయలు 500 ను ఇంకా పెంచే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా ప్రస్తుతం బీడీ కార్మికులకు ఇస్తున్న పెన్షన్ను రూపాయలు 3000గా పెంచాలని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని ఇందుకై త్వరలోనే జిల్లాలోని కార్మిక ప్రతినిధుల బృందంతో రాష్ట్ర ముఖ్యమంత్రిని కార్మిక శాఖ మంత్రిని కలిసి బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తెలిపారు ఇంకా ఈ యొక్క కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మరియు న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల సాయి రెడ్డిని శాలువతో సత్కరించారు ఇంకా ఈ యొక్క కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రెటరీ స్వామి తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు

# దీన్ని కేవలం మసాలా దినుసు అనుకుంటే మీరు పొరపాటు పడినట్లే.. దీంతో కలిగే లాభాలు ఇవే



మసాలా వంటకాల్లో ఎక్కువగా వేసే అనాస పువ్వును చాలా మంది చూసే ఉంటారు. వెజ్ లేదా నాన్ వెజ్.. ఏ రకానికి చెందిన మసాలా వంటకం అయినా సరే కచ్చితంగా అందులో అనాస పువ్వు వేస్తుంటారు. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే ఆయుర్వేద పరంగా అనాస పువ్వు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. అలాగే వ్యాధులను తగ్గించడంలోనూ అనాస పువ్వు అద్భుతంగా పనిచేస్తుంది. అనాస పువ్వునే స్టార్ అనిస్ అని, చక్ర ఫూల్ అని కూడా పిలుస్తారు. ఇందులో షికిమిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. దగ్గు, జలుబు, ఫ్లూ, ఇతర జ్వరాలను తగ్గిస్తుంది. అనాస పువ్వును వేసి మరిగించిన నీళ్లను తాగుతుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి..అనాస పువ్వులో అనెథోల్, లినాలూల్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, ఫంగస్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. కనుక బ్యాక్టీరియా లేదా ఫంగస్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు అనాస పువ్వును వాడితే ఫలితం ఉంటుంది. దీంతో మూత్రాశయ ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చర్మ ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. అనాస పువ్వులో నిర్మూలించబడతాయి. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో..సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం అనాస పువ్వులో ఉండే అనెథోల్ అనే సమ్మేళనం షుగర్ లెవల్స్ను తగ్గించడంలో సహాయ పడుతుంది. దీంతో కార్బొహైడ్రేట్ల మెటబాలిజం మెరుగు పడుతుంది. షుగర్ లెవల్స్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అనాస పువ్వును నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సేవిస్తుంటే షుగర్ లెవల్స్ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. అనాస పువ్వులో ఉండే సమ్మేళనాలు బీపీని తగ్గిస్తాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. ఫలితంగా గుండె కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారించవచ్చు.జీర్ణ సమస్యలకు..అనాస పువ్వును పూర్వ కాలం నుంచి జీర్ణ సమస్యలను తగ్గించేందుకు ఔషధంగా ఉపయోగిస్తున్నారు. దీన్ని వాడితే కడుపు ఉబ్బరం, గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అనాస పువ్వులో ఉండే అనెథోల్, ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. అనాస పువ్వులో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దగ్గు, జలుబు, బ్రాంకైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు అనాస పువ్వు నీళ్లను తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. ఇలా అనాస పువ్వు మనకు ఎంతగానో మేలు చేస్తుంది.

# రామవరం లో 139 వ "మేడే"దినోత్సవం సందర్భంగా అల్లనేరేడు మొక్కను నాటిన.



**భద్రాద్రి కొత్తగూడెం మే 01.** కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం సీ ఆర్ పి క్యాంపు లో 139వ మే డే సందర్భంగా జెండా ను రామవరం బ్రాంచ్ కార్యదర్శి పెయ్యాల రంగారావు ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి సిఆర్పి క్యాంప్ సిపిఐ శాఖ కార్యదర్శి ,సీనియర్ నాయకులు మర్రి కృష్ణ అధ్యక్షత వహించారు. అదేవిధంగా మేడే శుభాకాంక్షలతో ఒక అల్లనేరేడు మొక్కను నాటిన ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సిపిఐ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు మర్రి గోపికృష్ణ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా మొక్కను నాటడం జరిగిందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందనీ సంఘటిత మరియు అసంఘటిత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీ యూసీ నాయకులు దాసరి అశోక్, కోర్లపాటి కుమార్, దిలీప్ గుప్తా, గుత్తుల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ సుధాకర్, హైదర్ ఆలీ, నయీమ్, యూత్ నాటి మేడే శుభాకాంక్షలు తెలిపారు.

# చేనేత కార్మికుల వైద్య శిబిరం విజయవంతం

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు





**సిద్దిపేట:** సిద్దిపేటలోని నీలకంఠేశ్వరాలయంలో గురువారం రోజున మేడే కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ సిద్దిపేటలోని ఐఎంఏ డాక్టర్స్ సభ్యులు సిద్దిపేట పట్టణ పద్మశాలి నీలకంఠ సమాజ సభ్యులు సంయుక్తంగా నిర్వహించిన చేనేత కార్మికుల ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మంజుల రాజేందర్ ప్రారంభోత్సవం చేసి పలు మెడికల్ స్టాల్స్ పర్యవేక్షణ చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులు చాలామంది బీదవారు ఉంటారని ఇలాంటి శిబిరాలు వినియోగించుకొని దీర్ఘకాలిక వ్యాధులకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండలని ఆకాంక్షించారు ఆలిండియా ఫెడరేషన్ సభ్యులు బండారు ఆనందప్రసాద్ రాపోలు జగన్ గడ్డం వెంకటేశ్వర్లు బాసబత్తిని రాజేశం గవ్వల శంకర్ కర్నాటి మనోహర్ లు మాట్లాడుతూ ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలోని అన్ని జిల్లాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నామని తెలిపారు సిద్దిపేట ఐఎంఏ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చందర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గణేష్ డాక్టర్ సతీష్ డాక్టర్ ప్రణీత్ కుమార్ డాక్టర్ స్వామి డాక్టర్ సదానందం డాక్టర్ అశోక్ కుమార్ లతో పాటు పదిమంది డాక్టర్స్ సేవలు అందించి అనంతరం మాట్లాడుతూ బీద బడుగు బలహీన ప్రజల కు ఉచిత క్యాంపుల ద్వారా ఫ్రీగా సేవలందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు అఖిలభారత నీలకంఠ అధ్యక్షులు కడవెరుగు నరసింహులు లోక లక్ష్మీరాజం సిద్దిపేట జిల్లా చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్ పద్మశాలి సమాజం అధ్యక్షులు కాముని రాజేశం నీలకంఠ సమాజా అధ్యక్షులు గుండ్ల యోగేశ్వర్ కార్యదర్శి అబత్తిని సురేష్ గుండ్ల జనార్ధన్ సిరిగాది బాలరాజ్ చేర్యాల వెంకన్న మచ్చ పురుషోత్తం జోగు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు ఉచిత శిబిరంలో సుమారు 300 మంది చేనేత కార్మికులు పాల్గొని వారి అనాధ అనారోగ్యసమస్యలకు చెకప్ చేసుకొని మందులు తీసుకున్నారు..

## ఏడాదిలో 175 కోర్సులు పూర్తి ఏపీలో పదోతరగతి బాలిక ప్రతిభ



**విశాఖపట్నం:**సాధారణంగా స్కూల్ అయిపోగానే విద్యార్థులు హోం వర్క్ పూర్తి చేసి, బ్యాగ్ ఓ పక్కన పడేసి ఆటలకు పరుగులుతీస్తారనే సంగతి తెలిసిందే! చాలా మంది ఆల్ మోస్ట్ పదో తరగతి వరకూ ఇలానే చేస్తారని చెప్పొచ్చు. అయితే.. ఇప్పుడు చెప్పుకోబోయే విద్యార్థిని అందుకు పూర్తి భిన్నం. స్కూల్ ముగిసిన తర్వాత అక్కడే ఉండి ఆన్ లైన్ లో 175 కోర్సులు పూర్తి చేసింది.అవును... పదో తరగతిలోకి ఎంటర్ అయితే దాదాపు పిల్లలంతా చదవడం, పరీక్షలు రాయడం, అత్యధిక మార్కులు తెచ్చుకోవడంపైనే దృష్టి సారిస్తారు! అయితే... ఈ విద్యార్థిని మాత్రం అంతకు మించిన ఆలోచన చేసింది. రెగ్యులర్ క్లాసులకు అటెండ్ అవుతూనే.. ఖాళీ సమయాల్లో 175 సర్టిఫికెట్ కోర్సులు పూర్తి చేసింది. అది కూడా ఏడాది వ్యవధిలో కావడం గమనార్హం.ఆ విద్యార్థిని పేరు బండారు ప్రవల్లిక. విశాఖపట్నం జిల్లా భీమిలిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 10వ తరగతి పూర్తి చేసింది. ఈ సమయంలో టైం మేనేజ్ మెంట్, ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్, డ్రోన్, రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇలా 175 కోర్సులు పూర్తి చెసింది. ఒక్కో కోర్సు నేర్చుకోవడానికి మూడు గంటల నుంచి ఒక రోజు సమయం పట్టేదని చెబుతోంది.ఇదే సమయంలో... పదోతరగతి బోర్డు పరీక్షల్లో 600కి 557 మార్కులు సాధించింది. అలా అని ఆమె ప్రతిభ అంతా విద్యలోనే అనుకుంటే పొరపాటే... ఆటల్లోనూ ఆమె అలానే రాణిస్తోంది. ఇందులో భాగంగా.. స్కూల్ క్రికెట్ జట్టుకు వైస్ కెప్టెన్ గా ఉంటూ.. రాష్ట్ర స్థాయిలో పతకాలను కూడా గెలుచుకుంది.అదేవిధంగా... ప్రవల్లిక నుంచి ప్రేరణ పొందిన మరికొంతమంది విద్యార్థులు 100కి పైగా కోర్సులను పూర్తి చేశారు.

## ఊపిరి సలపని పొగలో జెరూసలెం ఇజ్రాయెల్ ను కమ్మేసిన కార్చిచ్చు



**ఇరాన్ :**ఏడాదిన్నరగా హమాస్ తో భీకర యుద్ధం.. లెబనాన్ పైనా దాడులు.. సిరియాపైనా బాం బులు.. ఇరాన్ తోనూ ఘర్షణ.. ఇదీ ఇజ్రా యెల్ పరిస్థితి.. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా పోరాడుతోంది ఆ దేశం..2023 అక్టోబరు 7న హమాస్ మిలిటెంట్లు తమ దేశంలోకి చొరబడి సాగించిన మారణకాండకు ఇజ్రాయెల్ అంతకంతకూ ప్రతీకారం తీర్చుకుంటోంది. మధ్యలో కాల్పుల విరమణ పాటించినా.. తర్వాత అది కొనసాగలేదు. ఇప్పటికీ హమాస్ ల స్థావరమైన గాజాపై భీకర దాడులు కొనసాగిస్తోంది.తాజాగా ఇజ్రాయెల్ లో భీకర కార్చిచ్చు రేగింది. అది కూడా పవిత్ర పుణ్య క్షేత్రం జెరూసలెం శివారులోని అడవుల్లో. అక్కడ ఎగిసిన పొగ జెరూసలెం వరకు వ్యాపించింది. దీంతో జెరూసలెం పైన పొగ దట్టంగా అలముకుంది.అత్యవసర పరిస్థితిఇజ్రాయెల్ లో జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించి.. గత 24 గంటల్లో వేలాదిమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆ దేశంలో ఇప్పటివరకు చెలరేగిన అతిపెద్ద అగ్ని ప్రమాదాల్లో ఇదీ ఒకటని చెబుతున్నారు. ఇప్పటివరకు 13 మంది గాయపడినా ఒక్కరూ చనిపోయినట్లు తేలలేదు.కాగా.. జెరూసలెంను కమ్మేసిన పొగ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సహజంగా పొడి వాతావరణం ఉంటే బలమైన గాలులు తోడైతే పొగ, మంటలు వేగంగా వ్యాపిస్తుంటాయి. రాజధాని టెల్ అవీవ్.. జెరూసలెంను కలిపే రోడ్డును మూసివేశారు. పలు రోడ్లపై దట్టంగా పొగ అలముకుంది.జెరూసలెంకూ ముప్పు?యూదు, క్రిస్టియన్, ముస్లిం.. ఇలా మూడు ప్రధాన మతాలకు కేంద్ర బిందువైన జెరూసలెంకూ కార్చిచ్చు ముప్పు ఉందని తెలుస్తోంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ తెలిపారు. పొగ కారణంగా ఇప్పటికే పలువురు తమ వాహనాలను వదలివెళ్తున్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. సైన్యాన్ని రంగంలోకి దించి పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## ఆదోని యువకుడి ఇంటి ఎదుట హైదరాబాద్ హిజ్రా నిరసన



**హైదరాబాద్:**ప్రేమ పేరుతో మోసం చేసి తనను పెళ్లాడినట్లుగా ఆరోపిస్తూ హైదరాబాద్ కు చెందిన హిజ్రా (హసీనా) ఒకరు కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన యువకుడి ఇంటి ఎదుట నిరసన దీక్ష చేపట్టిన వైనం సంచలనమైంది. సదరు హిజ్రా వాదన ప్రకారం.. తనను గణేశ్ ప్రేమించి పెళ్లి చేసుకొని.. ఇప్పుడు మోసం చేస్తున్నట్లుగా ఆరోపిస్తోంది. ఆదోని మండలానికి చెందిన గణేష్.. తొమ్మిది నెలల క్రితం తనకు పరిచయమైనట్లుగా హసీనా పేర్కొంది.ప్రేమ పేరుతో కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేశాడని.. తామిద్దరం పెళ్లి చేసుకున్నట్లుగా పేర్కొంది. కొద్ది రోజులు తనతోనే ఉన్న గణేష్.. ఊరెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడని.. తిరిగి రాలేదని చెప్పింది. గణేష్ చదువుల కోసం ఇతర అవసరాల కోసం తాను రూ.15 లక్షలు ఖర్చుచేసినట్లుగా పేర్కొంది. తమ మధ్య నాలుగేళ్లుగా ఇన్ స్టాలో పరిచయం ఉందన్న ఆమె.. తనకు ఆరోగ్యం బాగోలేదని.. ఫిట్స్ వస్తున్నట్లుగా పేర్కొంది.తనకు న్యాయం చేయాలంటూ ట్రాన్స్ జెండర్ హసీనా చేపట్టిన నిరసన దీక్షకు మరో నలుగురు హిజ్రాలు మద్దతు పలికారు. దీంతో.. ఈ వ్యవహారం పోలీసులకు చేరింది.

వారు సదరు ట్రాన్స్ జెండర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ వ్యవహారంపై హైదరాబాద్ లో ఇప్పటికే కేసు న మోదై ఉందని.. ప్రస్తుతం కోర్టులో విచారణ జరుగుతున్నట్లుగా ఆదోని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## భర్తతో మేరీకోమ్ విడాకులు హితేశ్ తో డేటింగ్ పై క్లారిటీ



**లండన్:**భారత దిగ్గజ బాక్సర్, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత మేరీకోమ్ తన వైవాహిక బంధం గురించి జరుగుతున్న ప్రచారంపై తొలిసారి స్పందించారు. ఇందులో భాగంగా... తన భర్త కరుంగ్ ఓన్ కోలర్ తో సుమారు ఏడాదిన్నర క్రితమే విడిపోయినట్లు ఆమె ధృవీకరించారు. దీంతో.. జరుగుతున్న ప్రచా రంపై క్లారిటీ వచ్చినట్లయ్యింది.అవును.. భారత దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ వైవాహిక జీవితం గురించి జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ వచ్చింది. ఈ సందర్భంగా తను విడాకులు తీసుకున్నట్లు ఆమె కన్ ఫాం చేశారు. ఇదే సమయంలో.. పెద్దల సమక్షంలోనే విడాకుల ప్రక్రియ పూర్తైనట్లుగా ఆమె అధికారికంగా ప్రకటించారు. ఇదే సమయంలో ఆమె డేటింగ్ వార్తలపైనా క్లారిటీ వచ్చింది!ఈ సందర్భంగా మేరీకోమ్ లాయర్ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా... మేరీకోమ్ కు ఓన్ కోలర్ కు మధ్య ఇప్పుడు ఎలాంటి సంబంధం లేదని.. 2023 డిసెంబర్ 20న ఇద్దరూ పరస్పర అంగీకారంతో కోమ్ చట్టాల ప్రకారం కుటుంబ సభ్యులందరి సమక్షంలో వీరిద్దరూ విడాకులు తీసుకున్నారని స్పష్టం చేశారు.మరోపక్క... భర్తతో విడాకులతో పాటు హితేశ్ చౌధరీ అనే వ్యాపారవేత్తతో ఆమె బంధం గురించి కూడా తరచుగా కథనాలు వస్తున్న వేళ.. వాటిపైనా తన లాయర్ ద్వారా మేరీకోమ్ ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. హితేశ్ చౌధరీతో తనకున్న బంధంపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశారు.ఇందులో భాగంగా... హితేశ్ తో కానీ మరో బాక్సర్ భర్తతో కానీ ఆమెకు వ్యక్తిగత సంబంధం ఉన్నట్లుగా జరుగుతున్న ప్రచారం, వ్యాపిస్తున్న వదంతుల్లో వాస్తవం లేదని.. ఇకపై ఎవరూ దీన్నీ ప్రస్థావించరాదని.

## దాయాది ఎంత డేంజరో చెప్పిన కీలక దేశాలు



**పాకిస్తాన్ :ముంబయి:** పాకిస్తాన్ పాపాల పుట్ట పగులుతుంది. ఇంత కాలం దాయాది దురాగ్గాల్ని ప్రపంచ వేదికలపై ఎలుగెత్తిన భారత సర్కా రుకు ఇప్పుడు కొత్త మద్దతు సమ కూరుతోంది. ప్రపంచంలోనే అత్య ంత అపాయకర దేశం పాకిస్తాన్ అంటూ..కీలక దేశాలైన రష్యా.. యూకేలు వ్యాఖ్యానించటం అంతర్జాతీయంగా ఇప్పుడు సంచలనమైంది. 2019 ఫిబ్రవరిలో జమ్మూ కశ్మీర్ లోని పుల్వామాలో జరిగిన దాడికి కారణమైన లష్కర్.. జైషే వంటి ఉగ్రసంస్తలకు పాకిస్తాన్ నిధులు.. శిక్షణ శిబిరాల్ని సమకూర్చినట్లుగా పేర్కొంది.ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని పాక్ స్పాన్సర్ చేస్తుందన్న విషయాన్ని చూపేందుకు అవసరమైన తగిన ఆధారాలు ఉన్నట్లుగా రష్యా.. యూకే ప్రభుత్వాలు చెబుతున్నాయి. ముంబయిలో జరిగిన 26/11 ఉగ్రదాడులకు గుర్తించాయి.

## భారత్ లో పాక్ పౌరులు చిన్నపాటి కన్సెషన్ ఇచ్చిన భారత్

**న్యూఢిల్లీ :**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ కు భారత్ పలు దౌత్యపరమైన షాకులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. పాకిస్థాన్ పౌరులంతా భారత్ ను వీడి వెళ్లిపోవాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30ని డెడ్ లైన్ గా ప్రకటించింది. అప్పటిలోగా వెళ్లకపోతే అరెస్టులు తప్పవని హెచ్చరించింది. అయితే... తాజాగా చిన్నపాటి కన్సెషన్ ఇచ్చింది!అవును... పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ను వీడి వెళ్లాలని పాక్ జాతీయులను కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన గడువును ఏప్రిల్ 30గా తెలిపింది. దీంతో... బుధవారం నాటికి మొత్తం 786 మంది భారత్ నుంచి వెళ్లిపోగా.. వారిలో 55 మంది దౌత్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.వీరంతా అటారీ–వాఘా సరిహద్దు మీదుగా పాకిస్థాన్ వెళ్లిపోయారు. మరోపక్క పాకిస్థాన్ నుంచి 1,465 మంది భారత్ కు వచ్చారు. వీరిలో 25 మంది దౌత్యాధికారులు, అధికారులు ఉన్నారు. ఈ వివరాలను అధికార వర్గాలు బుధవారం వెల్లడించాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం గడువులో చిన్నపాటి సడలింపు ఇచ్చింది.



వాస్తవానికి భారతదేశంలో ఉంటున్న పాకిస్థాన్ జాతీయులు ఏప్రిల్ 30లోగా సరిహద్దును దాటాలని.. అనంతరం దాన్ని మూసివేస్తామని గతంలో ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో.. తాజాగా వాటిని కాస్త సవరించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ వాఘా–అట్టారీ సరిహద్దు ద్వారా భారత్ నుంచి పాకిస్థాన్ వెళ్లడానికి అనుమతి ఇచ్చింది.ఏప్రిల్ 30తో గడువు ముగిసిన అనంతరం సరిహద్దుల్లో చిక్కుకుపోయిన చాలా మందికి ఇది గుడ్ న్యూస్ అనే చెప్పాలి. మరోపక్క సరిహద్దులు దాటుతున్న వారి ఇబ్బందులకు సంబంధించిన ఫోటోలు, కథనాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి!కాగా... పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మరణించిన అనంతరం భారత్ సీరియస్ గా స్పందించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... స్వల్పకాలిక, సార్క్ వీసాలు కలిగి ఉన్నవారు ఏప్రిల్ 27లోగా.. వైద్య వీసాలు ఉన్నవారు ఏప్రిల్ 29 లోగా దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే! ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. నిర్ణీత గడువుకు మించి భారత్ లో ఏ పాకిస్థానీ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమయంలో... భారతీయులను వివాహం చేసుకున్న పాకిసానీలను బహిష్కరించాలనే నిర్ణయాన్ని పునఃపరిశీలి ంచాలని జమ్మూకాశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ కేంద్రాన్ని కోరారు.ఈ నేపథ్యంలో స్పందించిన కేంద్రం... ఏప్రిల్ 30 గడువును సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ.. పాకిస్థాన్ ను వెళ్లవచ్చని తెలిపింది.

## భారత్ లేదా పాక్.. తొలి దాడి ఎవరికి చేటు



**న్యూఢిల్లీ :**పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో భారత్ పాకిస్తాన్ చర్యలకు దీటైన సమాధానం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఎప్పుడైనా యుద్ధం సంభవించే అవకాశం లేకపోలేదు. అందుకే భారత్ పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటూ జల సంధిని నిలిపివేయడం, పాకిస్తానీయుల వీసాలను రద్దు చేయడం, దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి కీలక చర్యలకు పాల్పడింది. ప్రతిగా పాకిస్తాన్ కూడా భారత్ కోసం తన గగనతలాన్ని మూసివేసింది. భారత్ జల ఒప్పందాన్ని రద్దు చేసినప్పుడు పాకిస్తాన్ నుండి తీవ్రమైన ప్రతిస్పందన వచ్చింది.ప్రస్తుం పాకిస్తాన్ భారత్‌ను చూసి భయపడుతోంది. భారత్ ఎప్పుడైనా యుద్ధానికి మొదటి దాడి చేయగలదని ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే, భారత్ లేదా మరే ఇతర దేశమైనా మరొక దేశంపై మొదటి దాడి చేస్తే ఆ దేశానికి ఎంత నష్టం వాటిల్లుతుంది? ఈ కథనంలో తెలుసుకు ందాం. అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనఒక శత్రు దేశంపై మొదటి దాడి చేయడం వల్ల లాభాలు ఎంత ఉంటాయో నష్టాలు కూడా అంతే ఉంటాయి. మొదటి దాడి వల్ల శత్రువు బలహీనంగా ఉన్న సమయంలో అనూహ్యంగా నష్టం కలిగించవచ్చు. అయితే ఇది అంతర్జాతీయ చట్టాలు, భద్రతా ప్రోటోకాల్‌ల ఉల్లంఘనకు దారితీస్తుంది. అంతేకాకుండా మొదటి దాడి చేయడం వల్ల ఆ దేశానికి ఆర్థిక, సైనిక, సామాజికంగా కూడా నష్టం వాటిల్లుతుంది.క్షీణించిన ఆర్థిక పరిస్థితిఅంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఎటువంటి చట్టబద్ధమైన కారణం లేకుండా మరొక దేశంపై దాడి చేయడం యుద్ధ నేరంగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో మొదటి దాడి చేసిన దేశాన్ని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలు శిక్షించవచ్చు. యుద్ధ పరిస్థితుల్లో ఒక దేశానికి అయ్యే ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల తీవ్రమైన ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. సైనిక పరికరాలు, సైనికులు, ఇతర యుద్ధ సంబంధిత ఖర్చుల కోసం భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను బలహీన పరుస్తుంది.సైనిక నష్టంఏ పరిస్థితిలోనైనా మొదటి దాడి చేసే దేశం తమ సైనికుల ప్రాణాలను కోల్పోయే.. వారు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉంది. ఇది దేశ సైనిక శక్తిని తగ్గిస్తుంది. అంతేకాకుండా యుద్ధం వల్ల సామాజికంగా కూడా నష్టం కలుగుతుంది. దేశంలో నేరాలు, సామాజిక అశాంతి, పౌర హింస పెరిగే ప్రమాదం ఉంది.

## భారత్ నుంచి 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' కు ఛాన్స్ ఉందా

**పాకిస్థాన్ :**ప్రపంచంలోనే కరుడుగట్టిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్.. నాడు పాకిస్థాన్ లో నక్కిన సంగతి తెలిసిందే. దీంతో.. అతడిని మట్టుబెట్టడానికి నాటి అమెరికా అధ్యక్షుడు బరక్ ఒబామా పర్యవేక్షణలో సీల్స్ బృందం 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' ను చేపట్టి లాడెన్ మట్టుపెట్టింది. అయితే... భారత్ కూడా ఈ తరహా ఆపరేషన్ చేసే ఛాన్స్ ఎంతనే చర్చ తాజాగా తెరపైకి వచ్చింది.అవును... ప్రపంచంలోనే కరుడుగట్టిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ అమెరికాకు 9/11 దాడితో కలిగించిన నష్టం అంతా ఇంతా కాదనే సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడిని అగ్రరాజ్యం సీరియస్ గా తీసుకుంది. పక్కాగా ప్లాన్ చేసి 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' ను చేపట్టి లాడెన్ ను తన ఇంట్లోనే గదిలో ఉండగా కాల్చి చంపింది. అనంతరం అతని మృతదేహాన్ని కనిపించకుండా చేసింది!ఈ సమయంలో అదే పాకిస్థాన్ లో ఐక్యరాజ్య సమితి, అగ్రరాజ్యం అమెరికాలు అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించిన, భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్, లష్కరే తోయిబా చీఫ్, ముంబైలో 26/11 దాడుల ప్రధాన సూత్రధారిగా చెబుతున్న హఫీజ్ సయీద్ విషయంలో భారత్ కూడా ఆ తరహా ఆపరేషన్ చేసే ఛాన్స్ ఎంత ఉంది అనే చర్చ తెరపైకి వచ్చింది.వాస్తవానికి హఫీజ్ సయీద్ జైల్లో ఉన్నాడని పాకిస్థాన్ ప్రపంచం ముందు బుకాయిస్తోన్న సంగతి తెలిసిందే. ఏకంగా 31 ఏళ్ల శిక్ష పడటంతో అతడు జైలులో మగ్గుతున్నాడని చెప్పుకొస్తుంది. అయితే... వాస్తవం ఏమిటనే విషయం తాజాగా బయట ప్రపంచానికి తెలిసింది. ఉపగ్రహ



చిత్రాల ద్వారా హఫీజ్ పాకిస్థాన్ లో ఎక్కడ, ఎంత సేఫ్ గా ఉన్నది వెలుగులోకి వచ్చింది.ఇందులో భాగంగా... లష్కరే తోయిబా ఉగ్రవాది లాహోర్ లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో జనాలతో కలిసి అతడు జీవిస్తున్నాడని.. అతడి నివాసానికి పాకిస్థాన్ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని.. ఆ ఇంటి పక్కనే మసీదు, మదర్సా ఉండగా.. పక్కనే ఓ ప్రైవేటు పార్కు, భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని చెబుతున్నారు.

పైగా పహల్గాంలో పర్యాటకులపై జరిపిన ఉగ్రవాద దాడి వెనుక ప్రధానంగా హఫీజ్ సయీద్ హస్తం ఉందని భారత నిఘా వర్గాలు, దర్యాప్తు సంస్థలు భావిస్తున్న నేపథ్యంలో... తాజాగా అతడికి పాక్ ప్రభుత్వం భద్రతను మరింత కట్టుదిట్టం చేసిందని.. అతని ఇంటికి సుమారు 4కి.మీ. మేర అధునాతన సీసీ కెమెరాలు అమర్చిందని కథనాలొస్తున్నాయి.మరోపక్క ఇతడు నివశిస్తున్న ఈ ప్రాంతంలో ఆర్మీకి చెందినవి మినహా మరే ఇతర డ్రోన్లు తిరగకుండా నిషేధం విధించారని.. ఇదే సమయంలో హఫీజ్ ఇంటి సమీపంలో సమాన్య పౌరులెవరికీ అనుమతి లేదని తెలుస్తోంది! ఈ నేపథ్యంలో... పక్కాగా లొకేషన్ తెలిసిన నేపథ్యంలో.. భారత్ సీక్రెట్ ఆపరేషన్ చేపట్టే అవకాశాలపై చర్చ మొదలైంది.వాస్తవానికి గతంలో ఒసామా బిన్ లాడెన్ పాకిస్థాన్ లోనే ఉన్నప్పటికీ.. అబోట్టాబాద్ లోని ఓ రహస్య ప్రాంతంలో తలదాచుకున్నాడు. అయితే.. అది జనావాసాలకు దూరంగా ఉంది. దీంతో.. అమెరికా పని సులువైంది. అయితే... హఫీజ్ సయీద్ మాత్రం జనవాసాల మధ్య ఉండటంతో అతడి కోసం ఆపరేషన్ చేపడితే అది కాస్త క్లిష్టంగానే ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

అయితే.. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారత్ లోని సామాన్య పౌరులు, పర్యాటకులను టార్గెట్ చేసి చంపిన అనంతరం... జనావాసాల మధ్య హఫీజ్ ఉన్నా అది పెద్ద సమస్య కాకపోవచ్చనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మరి కేంద్ర ప్రభుత్వం మదిలో ఏముంది..? సైనిక దళాలకు మోడీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన వేళ వారి మనసుల్లో ఏముంది..? అనేది వేచి చూడాలి.అయితే... భారత్ కు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయిన హఫీజ్ సయీద్ ను కొట్టాలనుకుంటే.. ఇకపై ఆ దేశం భారత్ వైపు కన్నెత్తి చూడకూడదంటే.. ఆర్థికంగానూ, దౌత్యపరంగానూ చాలా బలహీనంగా ఉన్న ఈ దశలోనే నిర్ణయం తీసుకుంటే పని సులువవుతుందనే చర్చా.. మాజీ మిలటరీ అధికారుల నుంచి వినిపిస్తుండటం గమనార్హం!

## డోజ్ వల్ల ఎలాన్ మస్క్ కు టెస్లా నుంచి బిగ్ షాక్ రెడీ




**అమెరికా:**డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసమని ఏర్పాటు చేసిన "డోజ్" కు సారథిగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పనిచేస్తున్న సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం కోసం చేసిన కృషికి ఫలితంగా మస్క్ కు ఈ పదవి దక్కిందని అంటారు. అయితే... దీని వల్ల ఎలాన్ మస్క్ కు టెస్లా నుంచి సమస్యలు సిద్ధంగా ఉన్నాయనే కథనాలు దర్శనమిస్తున్నాయి.అవును... డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ను టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోందని.. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని.. సంబంధిత వ్యక్తులు ఈ విషయన్ని వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు పేర్కొన్నాయి!ట్రంప్ పాలనలో ఎదురవుతున్న విమర్శలకు మస్క్ కూడా ఓ కారణం అనే చర్చ ఇటీవల బలంగా నడుస్తున్న సంగతి తెలిసిందే! ప్రధానంగా... పెద్ద ఎత్తున ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాల్లో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు బలంగా వినిపించాయి. ఇవి మస్క్ వ్యాపారాలపై ప్రభావం చూపిస్తున్నాయని అంటున్నారు.ఇదే సమయంలో.. రాజకీయాల్లో బిజీగా ఉంటూ ఎలాన్ మస్క్ తన వ్యాపారాలను పట్టించుకోవడం లేదనే చర్చ పెట్టుబడిదారుల్లో మొదలైందని చెబుతున్నారు. ఈ మేరకు పలువురు పెట్టుబడిదారులు ఈ మేరకు ఆందోళనలను వ్యక్తం చేశారట. పైగా.. తాజాగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యంలోనే టెస్లా బోర్డు కీలక ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.

ఈ నేపథ్యంలోనే టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి ఎలాన్ మస్క్ ను తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోందని అంటున్నారు. అయితే... ఈ కథనాలపై ఎలాన్ మస్క్ తాజాగా స్పందించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మీడియా కథనాలను ఎక్స్ వేదికగా ఖండించారు. తప్పుడు కథనాలు ప్రచురిస్తూ, పత్రిక విలువల ఉల్లంఘనలకు పాల్పడుతోందని మండిపడ్డారు.

కాగా... టెస్లా ప్రస్తుత ఏడాది మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్ద ఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది! ఇందులో భాగంగా... లాభంలో సుమారు 71 శాతం క్షీణత నమోదు చేసుకుంది. దీనికి డోజ్ సారథి కారణమని టెస్లా కంపెనీ బోర్డు సభ్యులు భావిస్తున్నారని అంటున్నారు.

## పాక్ ను కన్ఫ్యూజ్ చేసి కొట్టే ప్లాన్ ఈడబ్ల్యూ'లను మొహరించిన భారత్

**పాకిస్థాన్ :**ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం భారత్ పాక్ మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో భారత్ ఇప్పటికే దౌత్యపరమైన షా కులు ఇచ్చింది. ఈ సమయంలో పాక్ తన గగనతలాన్ని మూ సివేసింది. ఈ నేపథ్యంలో.. పాక్ రవాణా, సైనిక, పౌర విమా నాలకు భారత్ నోటీస్ ఎయిర్ మన్ జారీ చేసింది.దీంతో... పాకిస్థాన్ విమానాలు చైనా, శ్రీలంక గగనతలాల మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో.. పాక్ ఎయిర్ లైన్స్ పై పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడుతుందని అంటున్నారు. మరోపక్క పాకిస్థాన్ మిలటరీ విమానాల లక్ష్యాలను గుర్తించేందుకు వీలులేకుండా భారత్ ఈడబ్ల్యూ వ్యవస్థలను సరిహద్దుల్లో మొహరించింది. ఇది పాక్ కు బిగ్ స్ట్రోక్ అనే చెప్పాలి!అవును... పాక్ మిలటరీ విమానాలు తమ లక్ష్యాలను గుర్తించేందుకు ఏమాత్రం వీలులేకుండా



ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ (ఈడబ్ల్యూ) వ్యవస్థలను సరిహద్దుల్లో మొహరించింది భారత్. పాకిస్థాన్ వినియోగించే గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్ సిగ్నల్స్ ను ఈ వ్యవస్థ బలంగా అడ్డుకుంటుంది. దీంతో... భారత్ లో లక్ష్యాలను గుర్తించడంలో పాక్ తీవ్ర గందరగోళానికి గురవుతుంది.సెంటర్ ఫర్ ల్యాండ్ వార్ ఫేర్ స్టడీస్ 2024 లెక్కల ప్రకారం భారత్ వద్ద ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ వంటి వ్యవస్థలు సుమారు 50 వరకూ ఉండగా... పాక్ వద్ద సొంతంగా తయారు చేసుకొన్న ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ వ్యవస్థలు లేవు. అందువల్ల చైనా తయారుచేసిన ఈడబ్ల్యూ సిస్టం లను, కమర్షియల్ జామర్లను వాడుతోంది.కాగా... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం తమపై 36 గంటల్లో దాడి చేయవచ్చని పాకిస్థాన్ బుధవారం తెలిపిన సంగతి తెలిసిందే. దీనిపై తమవద్ద కచ్చితమైన నిఘా సమచారం ఉం దని అంటోంది. మరోపక్క.. సమయం గడిచే కొద్దీ ఇరు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం అధిక మవుతోందని పాక్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ తెలిపారు.మరోపక్క పహల్గాం ఉగ్ర దాడికి ఎక్కడ, ఎప్పుడు, ఎలా ప్రతీకారం తీర్చుకోవాలో నిర్ణయి ంచుకునే స్వేచ్ఛను సైన్యానికే మారింది.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హైదరాబాద్ కోకాపేటలో ట్రంప్ టవర్స్ నిర్మాణం

**అమెరికా:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రియల్ ఎస్టేట్ వ్యాపారం భారతదేశంలో విస్తరిస్తూనే ఉంది. హైదరాబాద్‌లోని కోకాపేటలో అత్యాధునిక ట్రంప్ టవర్స్ నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. నగరంలోనే అత్యంత ప్రీమియం రియల్ ఎస్టేట్ జోన్‌లలో ఒకటైన గోల్డెన్ మైల్‌లో 63 అంతస్తులకు పైగా ఎత్తుతో ఈ ట్రంప్ టవర్స్ నిర్మితం కానున్నాయి. ఈ ఏడాది ఆగస్టు లేదా సెప్టెంబర్ మధ్యలో నిర్మాణం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. పూర్తయితే ఇది భారతదేశంలోని అత్యంత ఎత్తైన ట్రంప్ బ్రాండెడ్ భవనాలలో ఒకటిగా నిలుస్తుంది.నాలుగు ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్ ట్రంప్ ఆర్గనైజేషన్ యొక్క భారతదేశ భాగస్వామి అయిన ట్రిబెకా డెవలపర్స్ , స్థానిక రియల్ ఎస్టేట్ సంస్థ ఐరా రియాల్టీల సంయుక్త వెంచర్. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం ?3,500 కోట్లుగా ఉంది.

ప్రస్తుతం భారతదేశంలో ముంబై (వర్లీ), పూణే, కోల్‌కతా , గురుగ్రామ్‌లలో నాలుగు ట్రంప్ టవర్స్ ఉన్నాయి. ముంబైలోని టవర్ 78 అంతస్తులతో వీటిలోకెల్లా అత్యంత ఎత్తైనది.నవంబర్ 2024లో ట్రంప్ ఆర్గనైజేషన్ భారతదేశంలో



హైదరాబాద్, బెంగళూరు, నోయిడా , పూణే సహా మరో ఆరు ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో అమెరికా వెలుపల ట్రంప్ బ్రాండ్ అత్యధికంగా విస్తరించిన దేశంగా భారతదేశం నిలుస్తుంది."అనుమతుల చివరి దశలో ఉన్నాయి. మరో రెండు వారాల్లో క్లియరెన్స్‌లు వస్తాయని ఆశిస్తు న్నాము. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని ఐరా రియాల్టీ వ్యవస్థాపకుడు , మేనేజింగ్ డైరెక్టర్ నర్సి రెడ్డి తెలిపారు. ఐరా రియాల్టీకి కోకాపేట, కొల్లూరు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లలో అనేక నివాస, వాణిజ్య ప్రాజెక్టులు ఉన్నాయి.ప్రపంచవ్యాప్త ట్రంప్ టవర్స్ సౌందర్యాన్ని ప్రతిబింబించేలా హైదరాబాద్ టవర్స్ ఆధునిక గ్లాస్ , క్రోమ్ ఫాసాడ్‌ను కలిగి ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రముఖ భారతీయ వాస్తుశిల్పిని నియమించినప్పటికీ, డెవలపర్ ఇంకా పేరును వెల్లడించలేదు.

– ట్రంప్ టవర్స్ ప్రత్యేకతలు ఇవీ..ట్రంప్ టవర్స్ ప్రత్యేక శైలికి అనుగుణంగా, సౌకర్యాలు రెండు టవర్ల మధ్య కేంద్రంగా ఉంటాయి. "48 అడుగుల ఎత్తైన సౌకర్యాల బ్లాక్, ఓడ డెక్ వలె ఉంటుంది. ఇందులో స్క్వాష్ కోర్టులు, క్లబ్‌హౌస్ , మరిన్ని ఉంటాయి. ఇది రెండు నివాస టవర్లను కలుపుతుంది" అని రెడ్డి చెప్పారు. నిర్మాణం సుమారు నాలుగు నుండి నాలుగున్నర సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది.రెండు టవర్లలో 400కి పైగా లగ్జరీ నివాసాలు ఉంటాయి. 1 యూనిట్ ధరలు 4 కోట్ల నుండి 5 కోట్ల వరకు ఉంటాయి. 2 ఫ్లాట్లు గరిష్టంగా 5,000 చదరపు అడుగుల వరకు ఉంటాయి, చదరపు అడుగుకు సుమారు ?15,000 ధరతో ఇది ఈ ప్రాంతంలో అత్యంత ప్రత్యేకమైన నివాస ఆఫర్‌లలో ఒకటిగా నిలుస్తుంది.

# పాక్ పనికి భారత విమానయాన సంస్థలకు నెలకు ఎంత నష్టమంటే



**న్యూఢిల్లీ** :పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ – పాక్ దేశాల మధ్య నడుమ మొదలైన ఉద్రిక్తతలు కాస్తా ఆంక్షలుగా మారటం.. ఎవరికి వారుగా చర్యలు చేపడుతున్న వైనం తెలిసిందే. భారత ప్రభుత్వం సింధు జలాల ఒప్పందం రద్దుతో సహా పలు ఆంక్షలు.. బహిష్కరణల నిర్ణయాల్ని తీసుకుంటే అందుకు బదులుగా పాక్ సైతం కొన్ని చర్యలు తీసుకుంది. ఇందులో ముఖ్యమైనది భారత విమానాలు పాకిస్తాన్ గగనతలం మీద విహరించకుండా ఆంక్షలు పెట్టింది. ఈ నిర్ణయం భారత విమానయాన సంస్థల మీద భారీ భారం పడుతోంది.భారత్ నుంచి పలు ప్రాశ్చాత్య దేశాలకు ప్రయాణం కావటానికి పాకిస్తాన్ గగనతలం మీదుగా ప్రయాణిస్తే ప్రయాణ సమయంతో పాటు.. దూరం కూడా కలిసి వస్తుంది. ఎయిర్ స్పేస్ మూసివేత కారణంగా భారత విమానయాన సంస్థల మీద భారీ భారం పడునుంది. ఒక అంచనా ప్రకారం ప్రతి నెలా రూ.307 కోట్ల మేర అదనపు భారం పడుతుందని లెక్క కట్టారు. పాక్ గగనతలానికి ప్రత్యామ్నాయంగా వేరే మార్గాల్ని ఎంచుకోవటం కారణంగా అంతర్జాతీయ విమాన సర్వీసులున్న సంస్థల మీద భారం పడుతోంది.ఉత్తర అమెరికా వెళ్లే విమానాలకు పాక్ గగనతలం మూసివేత కారణంగా 16 గంటల ప్రయాణ సమయానికి అదనంగా మరో గంటన్నర టైం ఎక్కువ కానుంది. అదే సమయంలో యూరప్ నకు తొమ్మిది గంటల ప్రయాణానికి అదనంగా మరో గంటన్నర సమయం అదనంగా తీసుకునే పరిస్థితి. అదే మధ్యప్రాచ్యానికి విమాన సర్వీసులు నడిపే సంస్థలకు అదనంగా 45 నిమిషాల ప్రయాణ సమయం పట్టనుంది.ఈ అదనపు గంటన్నర సమయానికి అయ్యే ఖర్చు దాదాపు రూ.29 లక్షలుగా చెబుతున్నారు. ఈ ఖర్చునకు ల్యాండింగ్..పార్కింగ్ ఫీజులు అదనమన్న విషయాన్ని మర్చిపోకూడదు. అదే విధంగా 45 నిమిషాల అదనపు ప్రయాణ సమయానికి దాదాపు రూ.5 లక్షల అదనపు ఖర్చు పడుతుందని చెబుతున్నారు. ఈ భారం విమాన సంస్థలకు ఇబ్బందికరంగా మారి..

ఆ భారాన్ని ప్రయాణికుల మీద విమానయాన సంస్థలు మోపుతాయన్నది మర్చి పోకూడదు. మొత్తంగా పాక్ తన గగనతలాన్ని మూసివేయటం విమానయాన సంస్థలకు కొత్త కష్టాల్ని తెచ్చి పెట్టిందన్న మాట వినిపిస్తోంది.

# టైర్ల శ్మశాన వాటిక ఇక్కడ 6 కోట్ల టైర్లు ఎందుకు పోగు చేశారో తెలుసా

**న్యూఢిల్లీ** :ఒక వాహనానికి టైర్లు ఎంత ముఖ్యమైనవో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చక్రాన్ని కనుగొన్న సమయంలో అది నేటి కాలంలో ప్రజలకు ఇప్పుడు అంత ఉపయోగంగా ఉంటుంది బహుశా ఊహించి ఉండకపోవచ్చు. నేడు ఆ చక్రం కారణంగానే ప్రపంచంలో వాహనాలు ఇటు అటు తిరుగుతున్నాయి. కానీ ప్రపంచంలో ఒక నగరం ఉంది..దానిని టైర్ల శ్మశాన వాటిక అనికూడా అంటారు. దాని గురించి ఈరోజు వివరంగా తెలుసు కుందాం.టైర్ల స్మశాన వాటిక అంటే ఏమిటి?ప్రపంచంలో ఒక నగరం సహజ వాయువు,చమురు నిల్వలతో పాపులర్ అయింది. కానీ ఇది ప్రపంచంలో మరో కారణంతో కూడా గుర్తింపు పొందింది. దానినే టైర్ల శ్మశాన వాటిక అని అంటారు. కువైట్ ఉత్తర దిక్కున సులైబియా టైర్ గ్రేవ్‌యార్డ్ ఉంది. దేశంలోని పనికిరాని టైర్లన్నింటినీ అక్కడే పడేసేవారు. దాదాపు 20 సంవత్సరాలుగా అక్కడ టైర్లు తెస్తున్నారు. దీని



వల్లే 2012 నుండి 2020 మధ్య ఈ ప్రదేశంలో మూడుసార్లు భారీ అగ్ని ప్రమాదాలు జరిగాయి.ఎన్ని టైర్ల కుప్ప ఉంది?టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. కువైట్‌లో ప్రతేడాది లక్షల సంఖ్యలో టైర్లు మారు స్తారు. అందుకే వాటిని ఈ ప్రదేశంలో పోగు చేస్తారు. అలాగే ప్రపంచం నలుమూలల నుండి కూడా ఇక్కడకు పెద్ద సంఖ్యలో టైర్లు వస్తాయి. ఒక నివేదిక ప్రకారం.. కువైట్‌లో ఆరు కోట్ల కంటే ఎక్కువ టైర్ల కుప్ప ఉంది. దీన్ని ప్రపంచంలోనే అతిపెద్ద టైర్ డంపింగ్ ప్రదేశంగా భావిస్తారు. ఇక్కడ అల్-సులైబియా, అల్-జహర్‌లో టైర్ల పెద్ద కొండలను చూడవచ్చు. టైర్లను సరిగ్గా పారవేయకపోవడం వల్ల వాటిని బహిరంగంగా వదిలి వేస్తారు.భూమిపై నరకం అని ఎందుకు అంటా రు?కువైట్‌లో టైర్ల రీసైక్లింగ్ వ్యవస్థ లేదు. కానీ కొన్ని దేశాలలో టైర్లను రీసైకిల్ చేసి కొత్త పదార్థాలను తయారు చేస్తా రు.. కానీ కువైట్‌లో ఈ వ్యవస్థ అభివృద్ధి చెందలేదు. ప్రభుత్వం టైర్లను సరిగ్గా పారవేయడంపై కఠినంగా వ్యవహరి ంచక పోవడంతో చాలా మంది వాటిని ఎడారిలో పడేస్తున్నారు. పాత టైర్లకు నిప్పంటుకోవడం వల్ల అక్కడి గాలి విషపూ రితమ వుతోంది. అందుకే దీన్ని అంటారు.

# దేశంలో సంపన్నమహిళా ఎంపీల్లో ఏపీదే మొదటి స్థానం



**అమరావతి:**మిగిలిన రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ కు ఒక తేడా ఉంది. సాధారణంగా సంపన్న రాష్ట్రన్నంతనే ఆ రాష్ట్ర చట్టసభ సభ్యులు సంపన్నులుగా ఉండటం కనిపించదు. అందుకు భిన్నమైన సీన్ ఏపీలో కనిపిస్తుంది. రాష్ట్ర ఆర్థిక స్థితిని చూస్తే అయ్యో అనిపించేలా ఉండే అప్పులు కనిపిస్తాయి. ఈ రాష్ట్రం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధుల ఆస్తులు చూస్తే కళ్లు చెదరక మానదు. తాజాగా ఇదే అంశం మరో రూపంలో బయటకు వచ్చింది. దేశంలో అత్యధిక సంపన్న మహిళా ఎంపీల్లో ఏపీ టాప్ ప్లేస్ లో నిలవటం విశేషం.అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్ సంస్థ పలు ఆసక్తికర అంశాలతో కూడిన నివేదికను వెల్లడించింది. లోక్ సభలోని 75 మంది మహిళా ఎంపీల్లో సంపన్నులు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. మన చట్టసభల్లో బిలియనీర్లకు కొదవ లేదు.లోక్ సభలోని 75 మంది మహిళా ఎంపీల్లో ఆరుగురు.. 37 మంది రాజ్యసభ సభ్యురాళ్లలో ముగ్గురు.. వివిధ రాష్ట్రాలు.. కేంద్రపాలిత ప్రాంతాల్లోని అసెంబ్లీల్లోని 400 మంది మహిళా ఎమ్మెల్యేల్లో ఎనిమిది మంది బిలియనీర్లుగా ఈ రిపోర్టు వెల్లడించింది. యావత్ దేశంలోని అన్ని చట్టసభల్లో మొత్తం 513 మంది మహిళలు సభ్యులుగా ఉండగా.. వీరి మొత్తం ఆస్తి విలువ రూ.10,417 కోట్లుగా తేల్చారు.అంటే.. మొత్తం చట్టసభల్లోని మహిళా ప్రజాప్రతినిధుల సరాసరి ఆస్తి రూ.20.34 కోట్లు ఉంటే.. ఏపీ మహిళా ప్రజాప్రతినిధుల వ్యవహారం మరోలా ఉంది. ఏపీకి చెందిన మహిళా చట్టసభ సభ్యుల సరాసరి ఆస్తి రూ.74.22 కోట్లు ఉండటం గమనార్హం. దేశంలోని మొత్తం మహిళా ప్రజాప్రతినిధుల్లో 143 మంది (మొత్తంలో 28 శాతం మంది) క్రిమినల్ కేసుల్ని ఎదుర్కొంటున్నారు.లోక్ సభలో మొత్తం 75 మంది మహిళా ఎంపీలు ఉంటే.. వారిలో 32శాతం మంది అంటే.. 24 మంది.. రాజ్యసభలోని 37 మందిలో 27 శాతం అంటే.. 10 మంది నేరారోపణల్ని ఎదుర్కొంటున్నారు. ఇక.. దేశ వ్యాప్తంగా ఉన్న మహిళా ఎమ్మెల్యేలు 400 మంది కాగా.. వారిలో 27 శాతం మంది అంటే.. 109 మంది నేరారోపణల్ని ఎదు ర్కొనటం గమనానర్హం. మహిళా ఎంపీలు.. ఎమ్మెల్యేల్లో 78 మంది హత్య.. హత్యాయత్నం లాంటి తీవ్రమైన నేరాలకు పాల్పడినట్లుగా నేరారోపణలు ఉండటం విశేషం. నేరారో పణలున్న మహిళా ఎంపీలు.. ఎమ్మెల్యేలకు సంబంధించి తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. గణాంకాలు విస్మయానికి గురి చేసేలా ఉన్నాయి. తెలంగాణకు చెందిన 12 మంది మహిళా ఎంపీలు.. ఎమ్మెల్యేల్లో ఐదుగురు (42 శాతం) మీద తీవ్ర నేరారోపణలు ఉన్నాయి. ఇక.. ఏపీ విషయానికి వస్తే మొత్తం 24 మంది మహిళా ప్రజాప్రతినిధుల్లో 9 మంది (38 శాతం) మీద తీవ్ర నేరారోపణలు ఉన్నాయి. ఈ విషయాల్ని ఆయా సభ్యులు తమ అఫిడవిట్లలో పేర్కొన్న అంశాల ఆధారంగా ఈ రిపోర్టును సిద్ధం చేశారు.పార్టీల వారీగా చూస్తే.. బీజేపీకి మొత్తం 217 మంది మహిళా ఎంపీలు.. ఎమ్మెల్యేలు ఉండగా.. కాంగ్రెస్ కు 83 మంది మహిళా ఎంపీలు.. ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీ మహిళా ఎంపీ.. ఎమ్మె ల్యేల్లో 23 శాతం మంది మీద నేరాభియోగాలు ఉంటే.. వారి లో 11 శాతం మంది మీద తీవ్ర నేరారోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే.. 34 శాతం మంది నేర అభియోగాలు ఉంటే.. 20 శాతం మంది మీద తీవ్ర నేరారోపణలు ఉన్నాయి.టీడీపీకి మొత్తం 20 మంది చట్టసభల్లో మహిళా సభ్యులు ఉంటే.. వారిలో 65 శాతం మంది మీద నేరారోపణలు.. 45 శాతం మీద తీవ్ర నేరారోపణలు ఉండటం గమనార్హం. ఆమ్ ఆద్మీకి చెందిన 13 మంది మహిళా ఎంపీలు.. ఎమ్మెల్యేల్లో 69 శాతం మీద నేరారోపణలు.. 31 శాతం మంది మీద తీవ్రనేరారోపణలు ఉన్నట్లుగా నివేదిక వెల్లడించింది.దేశంలోని మహిళా ఎంపీల్లో 64 శాతం మంది 41-60 ఏళ్ల వయస్కులు కాగా.. 22 శాతం మంది మాత్రం 25-40 ఏళ్లు వారుగా తేలింది. 14 శాతం మంది 61-80 ఏళ్ల మధ్యలో ఉన్నారు. మొత్తంగా చట్టసభల్లో మహిళా సభ్యుల సరాసరి వయసు 49 ఏళ్లు. దేశంలోని మహిళా ఎంపీలు.. ఎమ్మెల్యేల్లో 71 శాతం మంది గ్రాడ్యుయేషన్ లేదంటే అంతకంటే ఎక్కువ చదువుకున్న వారు.

# చెయ్యాల్సిందంతా చేసి 'దేవుడిపై భారం'పాక్ మంత్రి వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ** :చేయాల్సిందంతా చేసి, అమాయక పర్యాటకుల ప్రాణాలు తీసి, అసలు మనిషి ప్రాణమంటేనే ఏమాత్రం విలువ లేకుండా ప్రవర్తించి, నిత్యం భారత్ నాశనం కోరుతూ అందుకోసం ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్.. తాజాగా దేవుడిపై భారం వేసింది. ఈ సందర్భంగా... యుద్ధం జరగకుండా దేవుడే ఆపాలంటూ పాక్ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం.అవును... పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే... రోజులు గడుస్తున్న కొద్దీ అవి మరింతగా పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్. భారత్ పాక్ ల మధ్య శాంతిని నెలకొల్పాలని వివిధ దేశాలు ప్రయ త్నిస్తున్నప్పటికీ.. ఇరుదేశాలు తగ్గడం లేదని అన్నారు.తాజాగా మీడియాతో మాట్లాడిన ఖవాజా ఆసిఫ్... పహల్గాం దాడి నేపథ్యంలో ఇరు



దేశాల మధ్య రోజురోజుకీ ఉద్రిక్తత పెరుగుతోందని.. శాంతి నెలకొల్పాలని వివిధ దేశాలు ప్రయత్నిస్తున్నాయని.. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు రోజు రోజుకీ తీవ్రతరంగా మారుతున్నాయని అన్నారు. ఒకవేళ భారత్ దాడులు నిర్వహిస్తే.. తాము ప్రతిదాడులు చేస్తామని చెప్పుకొచ్చారు.నిత్యం నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ మీరుతుండగా... ఆసిఫ్ మాత్రం భారత్ క్షేత్రస్థాయిలో తీవ్రంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇక.. ఇరు దేశాల మధ్య శాంతికి భారత్ అంగీకరించే పరిస్థితులు కనిపించట్లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే... ఇరు దేశాల మధ్య సయోధ్యకు ఆ దేవుడే సహకరించాలని కోరుకుం టున్నట్లు ఆసిఫ్ తెలిపారు.7వ రాత్రి కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన!:జమ్మూకశ్మీర్ లోని కుప్వారా, ఉరి, అఖ్నూర్ సమీపంలోని నియంత్రణ రేఖ వెంబడి బుధ వారం వరుసగా ఏడో రాత్రి కూడా పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. దీంతో... పాక్ కాల్పులకు భారత సైన్యం ధీటుగా స్పందిం చింది. మరోపక్క అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ) వెంబడి పరా హ్వాల్ సెక్టార్ లోనూ కాల్పులు జరిపింది.

## తిరుపతి వెళ్లే వందేభారత్ లో వడ్డించిన సాంబార్ లో బొద్దింక



**తిరుపతి:**భారత రైల్వే ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న రైల్ సర్వీసుల్లో ప్రీమియం రైలుగా పేర్కొనే వందేభారత్ కు సంబం ధించిన నిర్వహణ మీద ఆరోపణలు వసు న్నాయి. అన్నింటికి మించి.. ఈ రైలులో వడ్డించే ఫుడ్ మీద ఇప్పటికే బోలెడన్ని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. తాజాగా తిరుపతి – సికిం ద్రబాద్ వందేభారత్ రైలులో నాణ్యత లేని ఆహారాన్ని సర్వ్ చేశారంటూ ఫిర్యాదు తెర మీదకు వచ్చింది.ప్రయాణ టికెట్ తో పాటు ట్రైన్ లో సర్వ్ చేసే ఆహారానికి అదనంగా డబ్బులు చెల్లించాల్సిందే. అలా చేసిన తర్వాత కూడా ప్రయాణికులకు వడ్డించే ఫుడ్ క్వాలిటీ మీద జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. అయితే.. అందుకు భిన్నంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. తాజాగా వందేభారత్ రైల్లో ప్రయాణించిన ప్రయాణికుడికి వడ్డించిన సాంబార్ లో పురుగులు ఉండటం కలకలాన్ని రేపింది.దీంతో.. సదరు ప్రయాణికుడు ఆగ్రహాన్ని వ్యక్తం చేయటంతో.. సదరు ప్రయాణికుడికి భోజనానికి బదులుగా ఇన్ స్టంట్ నూడుల్స్ ను ఇచ్చి సరిపెట్టారు. అంతేకాదు.. నాణ్యత లేని ఆహారాన్ని అందించిన వైనంపై లిఖిత పూర్వక ఫిర్యాదు ఇచ్చారు. వందే భారత్ లాంటి ప్రీమియం రైళ్లలో అందించే సేవల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్న మాట బలంగా వినిపిస్తోంది. పురుగులున్న సాంబార్ ను సర్వ్ చేసిన సంస్థ మీద ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# పోలీస్ స్టేషన్ల పేరు మార్పు



**హైదరాబాద్** : హైదరాబాద్ కమిషనరేట్ పునఃవ్యవస్థీకరణకు సీపీ సీవీ ఆనంద్ చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా పలు పోలీస్ స్టేషన్ల పేర్ల మార్పు, కొత్తవి ఏర్పాటు, సిబ్బంది నియా మకం చేపడుతూ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం లేకుండా కమిష నరేట్‌కు మంజూరైన 17వేల మంది సిబ్బందిని అంతర్గత సర్దుబాటు, పలు మార్పులను సూచిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలను హోంశాఖ ఈ నెల 24న ఆమోదిస్తూ జీఓ 57ను జారీ చేసింది. ఈ మేరకు కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని కమిషనరేట్ కార్యాల యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సీపీ వివరాలు వెల్లడిం చారు.నగరంలోని పలు డివిజన్‌లు, పోలీస్టేషన్‌ల పేర్లను మార్చారు. గోల్కొండ డివిజన్‌ను టౌలిచౌకిగా, సెక్రటేరియట్ పోలీస్ స్టేషన్‌ను లేక్ పోలీస్ స్టేషన్‌గా, షాహినాత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను గోషామహల్‌గా మార్చారు. పలు ట్రాఫిక్ పోలీస్టేషన్‌ల పేర్లను కూడా మార్చారు. మారేడ్‌పల్లి, బోయినపల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్టేషన్లను తీసివేశారు. నాంపల్లి, అంబర్‌పేట, లంగర్‌హౌస్ బహదూర్‌పురా, నల్లకుంట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లను గాంధీనగర్, ఉస్మానియా యూనివర్సిటీ, కుల్సుంపుర, ఛత్రినాక, సైదాబాద్ ట్రాఫిక్ పోలీస్టేషన్లుగా మార్చారు.సైబర్ క్రైం సెల్‌పెరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ లా అండ్ ఆర్డర్ జోన్‌లో ఒక సైబర్ క్రైం సెల్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సెల్‌లో ఎస్సై, ఐదుగురు కానిస్టేబుళ్లు ఉంటారు. మహిళా భద్రత, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లను అనుసంధానం చేసి అదనపు సిబ్బందిని నియమించారు.

# ఆదివారాల్లోనూ అకడమిక్ వర్క్..



**హైదరాబాద్** : ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బీటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు జేఎన్‌టీయూ తీపికబురు చెప్పింది. విద్యార్థులు తమ క్లాస్‌వర్క్‌ను త్వరగా పూర్తి చేసుకునేందుకు వీలుగా అవసరమైతే ఆదివారాల్లోనూ తరగ తులు నిర్వహించేందుకు వీలు కల్పించింది. ఈ మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. కోవిడ్ పరిణామాల అనంతరం బీటెక్ విద్యార్థుల అకడమిక్ షెడ్యూల్ గందరగోళంగా తయారైంది.రెండో సెమిస్టర్ వేసవి సెలవుల అనంతరం నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడడంతో ఇంటర్న్‌షిఫ్?లు, క్యాంపస్ ఉద్యోగాలకు వెళ్లాల్సిన విద్యార్థులు సెప్టెంబరు వరకు వేచి ఉండాల్సి వస్తోంది. ఈ విషయాన్ని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ కిషన్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు రావడంతో ఆయన సానుకూలంగా స్పందించారు.గతంలో సెప్టెంబరు ఆఖరుకు ముగిసే సెకండ్ సెమిస్టర్‌ను మూడు నెలలు ముందుగా అంటే జూన్ నెలాఖరు కల్లా ముగిసేలా అకాడమిక్ క్యాలెండర్‌ను సవరించారు. రివైజ్డ్ క్యాలెండర్ ప్రకారం జూన్ నెలాఖరుకు బీటెక్ ఫైనలియర్ పరీక్షలు పూర్తిచేసి, మొదటి లేదా రెండోవారంలోగా విద్యార్థులకు ఫలితాలు ఇచ్చేందుకు వీలవుతుందని అకడమిక్ అఫైర్స్ డైరెక్టర్ ఎన్వీ రమణ తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా మూడు నెలల ముందు(జూన్)గానే తమ బీటెక్ పూర్తికానుండడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మనకొచ్చే ప్రతి ఆలోచన మదిలో మెదిలే ప్రతిభావన



**హైదరాబాద్** :మనకొచ్చే ప్రతి ఆలోచన మదిలో మెదిలే ప్రతిభావన.. మనం చేసే ప్రతి పని ఇలా అన్నింటికీ మెదడే కారణం. కాబట్టి, మెదడు విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చిన్న చిన్న గాయాలు కూడా ఒక్కోసారి పెద్ద సమస్యలకు దారి తీయొచ్చన్న విషయాన్ని మర్చిపోకూడదు. నిపుణులు చెప్పేదాని ప్రకారం, తలకు దెబ్బ తగిలాక కొన్ని మార్పులు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యులను సంప్రదించాలి. మరి ఈ మార్పులు ఏంటో ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం.తలకు దెబ్బ కారణంగా మెదడుపై తీవ్రమైన ప్రభావం పడితే కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.మెదడుకు పెద్ద దెబ్బ తగిలినప్పుడు ఆలోచనలు నెమ్మదిస్తాయి. ఏదైనా పని లేదా అంశంపై దృష్టి పెట్టడం, ఏకాగ్రతతో పనిచేయడం కష్టంగా మారుతుంది. మనసు పదే పదే విచలితమవుతుంది.కొందరికి జ్ఞాపకశక్తికి సంబంధించిన సమస్యలు కూడా వస్తాయి. కొత్త విషయాలను గుర్తుపెట్టుకోవడం లేదా పాత విషయాలను జ్ఞప్తికి తెచ్చుకోవడం కష్టంగా మారుతుంది. కొత్త విషయాలను గుర్తుపెట్టుకోవడంలో ఇబ్బందిని వైద్య పరిభాషలో యాంటిరోగ్రేడ్ ఆమ్నీషియా అని అంటారు.మెదడుకు తీవ్రమైన గాయం అయినప్పుడు కొందరికి రాత్రిళ్లు నిద్ర దూరమవుతుంది. ఓపట్టాన నిద్రపట్టదు. భావోద్వేగాలపై నియంత్రణ కూడా తగ్గుతుంది. అకారణంగా నవ్వడం లేదా రోదించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.మెదడుకు తీవ్రమైన గాయం అయిన సందర్భాల్లో కొందరికి చికాకు, ఆందోళన, డిప్రెషన్ వంటి వాటి బారిన పడతారు. ఇతరులతో సామాజిక బంధాలు నెరపడంలో ఇబ్బంది ఎదుర్కుంటారు. నలుగురితో కలుపుగోలుగా ఉండటంలో సమస్య తలెత్తుతుంది.

## గుడ్ న్యూస్.. తగ్గిన గ్యాస్ సిలిండర్ ధరలు



**హైదరాబాద్** :సామాన్యులకు ఎంతో అవసరమైన గ్యాస్ ధరలు కాస్త తగ్గాయి.. వాణిజ్య వ్యాపా రులకు ఉపశమనం కలిగిం చడానికి.. చమురు మార్కెటింగ్ కంపెనీలు 2025 మే 1 నుంచి అమలులోకి వచ్చేలా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను సవరించాయి. 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర గురువారం నుంచి తగ్గాయి.. అయితే.. ప్రాంతాల వారీగా ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ రిటైల్ అమ్మకపు ధర 15రూపాయల మేర ధర తగ్గింది.. నేటి నుండి రూ.1747.50.లుగా ఉంది.హైదరాబాద్ లో వాణిజ్య సిలిండర్ 19 కేజీల ధర.. రూ.1969 గా ఉంది.. రూ.16.5 ధర తగ్గింది. 47.5 కేజీల సిలిండర్ ధర రూ.4198.50 గా ఉంది.. రూ.41.5 ధర తగ్గింది.గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర హైదరాబాద్‌లో 14.2 కేజీలది రూ.905 గా ఉంది. ఈ ధరలో ఎలాంటి మార్పు లేదు.. 5కేజీల సిలిండర్ ధర రూ.335.5 గా ఉంది. దీని ధరలో కూడా ఎలాంటి మార్పుల లేదు..విజయవాడలో వాణిజ్య సిలిండర్ 19 కేజీల ధర.. రూ.1921 గా ఉంది.. రూ.44.5 ధర తగ్గింది.

# ఇది పాకిస్థాన్ లో ప్రజల పరిస్థితి




**న్యూఢిల్లీ :**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రపంచ దేశాలు భారత్ కు అండగా నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అగ్రరాజ్యం అమెరికా, యూకే, ఫ్రాన్స్, రష్యా, ఇజ్రా యెల్ మొదలైన దేశాలు భారత్ కు మద్దతు పలికిన పరిస్థితి. మరోపక్క పాకిస్థాన్ పై ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వెల్లివెత్తు తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవా దులకు పాక్ అడ్డాగా నిలుస్తుందనే చర్చ బలంగా నడుస్తుంది.ఇక పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి విషయానికొస్తే.. ఐఎంఎఫ్ ఇచ్చే అప్పుపైనే పాక్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే పాకిస్థాన్ లో నిత్యావసర వస్తువుల ధరలు గతంలో ఎన్నడూ లేనిస్థాయిలో సామాన్యులకు అందనంతగా పెరిగిపోయాయి. మరోపక్క సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేయడంతో పాక్ 'కరువు ఫ్యూచర్' కళ్ల ముందు కనిపిస్తుందని అంటున్నారు.పాకిస్థాన్ లో ఇప్పటికే చాలా మంది ప్రజలకు సరైన తిండి, బట్టా లేదని.. ప్రధానంగా రోజు రోజుకీ దిగజారిపోతున్న ఆ దేశ ఆర్థిక పరిస్థితి.. అక్కడి సామాన్య ప్రజానికం రోజువారి జీవనాన్ని మరింత దుర్భర స్థితికి తెచ్చేసిందని అంటున్నారు. మరోపక్క పాక్ కు పంపించే ఎగుమతులను భారత్ నిలిపేసింది. ఈ సమయంలో పాక్ పరిస్థితిని చూపిస్తూ ఓ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తుంది.అవును... పాకిస్థాన్ లోని పరిస్థితులకు, ప్రజల స్థితిగతులకు అద్దం పట్టేలా ఓ వీడియో నెట్టింట హల్ చల్ చెస్తుంది. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే... ఇక్కడి నాయకులు మాత్రం భారత్ తో యుద్ధంపై మేకపోతు గాంభీర్యం మాటలు మాట్లాడుతున్నారనే ఆలోచన వచ్చే విధంగా ఓ వీడియో సోషల్ మీడియాలో దర్శనమిచ్చింది. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న ఓ ప్రాంతం, అందులోని ప్రజల అధ్వాన్న స్థితి ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది.దీంతో... ఇంత దౌర్భాగ్యకర పరిస్థితుల్లో, అధ్వాన్న స్థితిలో ఉన్న దేశాన్ని చక్కబెట్టుకోకుండా, సరిదిద్దుకోకుండా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ.. అన్నం పెడుతున్న భారత్ వంటి దేశం చేయి కొరికే ఆలోచన చేయడం మూరత్వం కాక మరేమిటంటూ నెటిజన్లు స్పందిస్తున్నారు.కాగా... పాకిస్థాన్ కు భారత్ నుంచి పెద్దమొత్తంలో అవసరమైన పండ్లు, కూరగాయలు, కోళ్ల దాణా, డ్రైఫ్రూట్స్ ఎగుమతి అవుతుంటాయనే సంగతి తెలిసిందే.

# చదువుకున్నోళ్ళు సైబర్ మోసాలకు బలి





**హైదరబాద్ :**హైదరబాద్ మియాపూర్‌కు చెందిన 40 ఏళ్ల ఐటీ ఉద్యోగి, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఓ యాడ్ ద్వారా ట్రేడింగ్ స్కామ్‌కు గురై3 8.62 లక్షలు కోల్పోయాడు. వ్యాపారంలో 1.3 కోట్లు లాభా లుగా చూపించినా, అతని ఖాతాలో జమయిన మొత్తం కేవలం 200 మాత్రమే. ఈ కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బాధితుడు మొదట ఓ వాట్సాప్ గ్రూప్‌లో చేరాడు. ఈ గ్రూప్‌లో "ప్రియా శర్మ"గా తాను పరిచయం చేసుకున్న యువతి అతనికి ట్రేడింగ్ గురించీ, అధిక లాభాలు పొందే పద్ధతుల గురించీ వివరించింది. ఆమె అతనికి ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ" అనే యాప్ ఉపయోగించమని సూచించింది. దీనివల్ల బ్లాక్ ట్రేడ్స్, అప్పర్ సర్క్యూట్ స్టాక్స్ వంటి విషయాల్లో మోహపూరితమైన వ్యూహాలతో అతన్ని పెట్టుబడి పెట్టించేందుకు ప్రోత్సహించిందివాట్సాప్ గ్రూప్‌లో వేరే సభ్యుల ద్వారా ఇచ్చిన టెస్టిమోనియల్స్, స్క్రీన్‌షాట్‌లతో ఆకర్షితుడైన బాధితుడు తొలుత 50,000 పెట్టుబడి పెట్టి, తరువాత నెమ్మదిగా పెంచుతూ మొత్తం 14.87 లక్షలు పెట్టాడు. మొత్తంగా అతను తన ఖాతా మరియు భార్య ఖాతా ద్వారా 38.62 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు.ట్రేడింగ్ జరుగుతున్న సమయంలో ప్రియా అతనికి కోటి లాభాలు వచ్చాయని చెప్పింది. కానీ, ఆ మొత్తాన్ని వెనక్కి తీసుకునేందుకు ముందు, 18 లక్షలు ట్యాక్స్ క్లీయరెన్స్ పేరుతో డిమాండ్ చేసింది. బాధితుడు ఈ మొత్తం తన లాభాల నుంచి తీసుకోమని అడిగినప్పుడు, ఆమె దానికి అంగీకరించకుండా.. ట్యాక్స్‌ను వేరుగా చెల్లించాల్సిందేనని చెప్పింది.ఇంకొక సంఘటనలో, హైదరాబాద్‌కు చెందిన 55 ఏళ్ల వ్యక్తిని ఇండియామార్ట్ అనే వాణిజ్య వెబ్‌సైట్‌లో ట్రాన్స్మిషన్ లైన్ టూల్స్ కోసం వెతుకుతున్న సమయంలో, మోసగాళ్లు మోసగించారు.

## భయపెడుతున్న సమ్మర్ 2.5 రెట్లు పెరిగిన కిడ్నీలో రాళ్ల కేసులు



**హైదరబాద్ :**మే వచ్చేసింది.. ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తు న్నాయి.. మరోవైపు తీవ్ర ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో కిడ్నీలలో రాళ్లు ఏర్పడే కేసులు రెండు నుంచి రెండున్నర రెట్లు పెరిగాయని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ తన నివేదికలో తెలిపింది. డీహైడ్రేషన్, ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం, విపరీతంగా ఎండల్లో తిరగడం వల్ల రోజుకు సుమారు 300 నుంచి 400 మంది రోగులు కిడ్నీలో రాళ్ల సమస్యతో రావడంతో వారికి ఏఐఎన్‌యూల చికిత్స చేస్తున్నారని వైద్యులు తెలిపారు.వాస్తవానికి వైద్యులు.. వేసవిని "స్టోన్ సీజన్" అంటారు. ఈ కాలంలో ముఖ్యంగా కిడ్నీలకు చాలా ప్రమాదం ఉంటుంది. ప్రధానంగా.. శరీరంలో నీరు ఆవిరి అయిపోవడం, ఉప్పు ఎక్కువగా తినడం, తగినంత నీరు తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల వేసవిలో కిడ్నీలలో రాళ్లు ఎక్కువగా ఏర్పడతాయి.ఏఐఎన్‌యూకు రోజుకు సగటున 300 నుండి 400 కిడ్నీలో రాళ్ల కేసులు వస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఇది బాగా ఎక్కువ. రాష్ట్ర వ్యాప్తంగా శీతాకాలంతో పోలిస్తే ఈ బాధితుల సంఖ్య రెట్టింపు దాటిపోయింది. దీనికి కారణం జంక్ ఫుడ్ తినడం, ఎక్కువగా కదలకపోవడం, తగినంత నీరు తాగకపోవడం.. ఈ సమస్య పిల్లలు, యువతలో ఎక్కువవుతోంది. 10-17 సంవత్సరాల మధ్య పిల్లల్ల రాళ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పాఠశాలలో ఉన్నప్పుడు నీళ్లు తాగకపోవడం, స్నాక్స్ ప్యాకెట్లు కొని తినడం, కూల్ డ్రింకులు తాగడం దీనికి కారణమని వైద్యులు తెలిపారు.పురుషులతో పోలిస్తే మహిళలకు ఈ సమస్య కొంత తక్కువే కానీ, గర్భవతులుగా ఉన్నప్పుడు ఈ సమస్య వచ్చి, గుర్తించకపోతే ముప్పు ఎక్కువ అని అంటున్నారు. పిల్లల్లో ఈ సమస్య వల్ల దీర్ఘకాలంలో వారి కిడ్నీల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఈ సందర్భంగా ఏఐఎన్‌యూకు చెందిన సీనియర్ కన్సల్టెంట్ మాట్లాడుతూ.. కిడ్నీలో రాళ్ల కేసులు ఈసారి అసాధారణంగా పెరిగాయన్నారు. ముఖ్యంగా పిల్లలు, యువతలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. వేడి పెరిగిపోవడం, తగినంత నీరు తాగకపోవడం ఇందుకు ప్రధాన కారణాలన్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లలు జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల వారికి ఈ కిడ్నీలో రాళ్ల సమస్య ఎక్కువ అవడం ఆందోళన కలిగిస్తోంది.

## హైకోర్టులో టీజీపీఎస్సీ గ్రూప్ 1 పంచాయితీ..



**హైదరాబాద్, మే 1:** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల గ్రూప్ 1 ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు టీజీపీఎస్సీ నోటి ఫికేషన్ ఇచ్చింది మొదల్లు పరీక్షలు, ఫలితాలు, మూల్యాంకనం, ర్యాంకులు.. ఇలా ప్రతిదీ వివాదాస్పదంగా మారాయి. టీజీపీఎస్సీ ఫైనల్ ఫలితాల్లో తెలుగు మీడియంకి చెందిన అభ్యర్థులు ఒక్కరూ ఎంపిక అవకపోవడం ఈ వివాదాలకు ఊతమిచ్చినట్లైంది. దీంతో పలువురు అభ్యర్థులు ఈ వ్యవహారంపై హైకోర్టు ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం బుధవారం (ఏప్రిల్ 30) విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ.. వరుస హాల్‌టికెట్ల వారికి ఒకే విధమైన మార్కులు వచ్చాయని, నిర్దేశించిన సమయానికి ప్రొవిజనల్ మార్కుల జాబితా ఇవ్వలేదని కోర్టుకు తెలిపారు. పైగా కొన్ని పరీక్ష కేంద్రాల్లోని వారే అధికంగా ఎంపికైనట్లు వెల్లడించారు.ఆ తర్వాత 20 రోజులకి తుది మార్కులు టీజీపీఎస్సీ వెల్లడించిందనీ.. ఆ 20 రోజుల్లో అవకతవకలు జరిగాయనే అనుమానంగా ఉందని అన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం మూల్యాంకన ప్రక్రియ గురించి టీజీపీఎస్సీని ప్రశ్నించింది. తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారని ప్రశ్నించింది. దీనితోపాటు తెలుగులో రాస్తే తక్కువ మార్కులేశారని ఆరోపణలు వస్తున్నాయి. జవాబులకు సంబంధించి ఏదైనా కీ పేపర్ ఏదైనా ఉంటుందా.

# సింహాచలం ట్రాజెడీ పాలన మీద పట్టు మిస్ ఏంటి చంద్రబాబు



**సింహాచలం:**మిగిలిన అంశాలు ఎలా ఉన్నా.. పాలన విషయంలోనూ.. అధికారుల చేత పనులు చేయించే విషయంలో చంద్రబాబుకు ఉన్న సామర్థ్యం గురించి ప్రత్యేకంగా చెబుతారు. అలాంటి చంద్రబాబుకు తాజాగా సర్కారు నడిపే విషయంలో ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారా? ప్రభుత్వం కొలువు తీరి ఏడాది దగ్గరకు వస్తున్న వేళలో.. కీలక సమయాల్లో పాలనాపరమైన పొరపాట్లు కొట్టొచ్చినట్లుగా కనిపించటమే కాదు..ఈ వైఫల్యాల కారణంగా ప్రజలకు ఎదురవుతున్న కష్టాలు ఇప్పుడు కొత్త చర్చకు అవకాశాన్ని ఇస్తున్నాయి.సింహాచలం గోడ కూలి ఏడుగురు మరణించిన ఉదంతం లోతుల్లోకి వెళ్లితే.. విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఏపీలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటి సింహాచలం. తిరుమల తిరుపతి శ్రీవారికి బ్రహ్మోత్సవాలు ఎంత ముఖ్యమో.. సింహాచలేశుడికి ఏటా నిర్వహించే చందనోత్సవం ఎంతటి భారీ కార్యక్రమమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి ఏడాది ఒక్క రోజున సింహాచల చందనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఏడాదిలో ఈ ఒక్క రోజున స్వామివారి నిజరూపాన్ని చూసే అవకాశం లభిస్తుంది. ఈ కారణంగా.. వేలాది మంది భక్తులు పోటెత్తుతారు.ఇంతటి పెద్ద ఉత్సవం వేళ.. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవటంతో పాటు.. వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇక్కట్లు ఎదురు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. షాకింగ్ అంశం ఏమంటే.. ఇంతటి పెద్ద కార్యక్రమం జరుగుతున్న వేళ.. ఆలయానికి పెద్ద తలకాయ లాంటి ఈవో సెలవు మీద అమెరికాకు వెళ్లి ఉండటం చర్చనీయాంశంగా మారింది.ఇంతటి క్రియాశీలక కార్యక్రమాన్ని అవగాహన లేని అధికారికి ఈవోగా అదనపు బాధ్యతలు ఇవ్వటం ఒక ఎత్తు అయితే.. సీనియర్ మహిళా అధికారిణికి ముఖ్య ఉత్సవ అధికారిగా నియమించారు. ఆమె సైతం చేతులెత్తేసి తప్పుకున్నారు. మరో అధికారికి బాధ్యతలు అప్పగిస్తే.. ఆయన కూడా అంతే. ఇలా ఎవరికి వారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన దానికి ఫలితంగా ఏడుగురి భక్తుల ప్రాణాలు పోయేలా చేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి .దేవాదాయ శాఖ ఇంత దారుణంగా ఫెయిల్ కావటం ఏమిటి? అన్నది ఒక ప్రశ్న అయితే.. కీలకమైన దేవాదాయ శాఖలో చోటు చేసుకుంటున్న పరిణామాల్ని చంద్రబాబు ఫోకస్ చేయటం ఎలా మిస్ అవుతారని ప్రశ్నిస్తున్నారు.గత ప్రభుత్వ పాలన పుణ్యమా అని వ్యవస్థలన్ని దారుణంగా దెబ్బ తిన్నాయని.. పనులు చేయటమే మానేశాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు.. యుద్ధ ప్రాతిపదికన అన్ని శాఖల్ని రివ్యూ చేయటం.. అక్కడి లోపాల్ని సరిదిద్దే కార్యక్రమాన్ని జెట్ స్పీడ్ తో చేయాల్సి ఉందన్న విషయాన్ని మర్చిపోకూడదు.గత ఏడాది జరిగిన చందనోత్సవం సందర్భంగా ఏర్పాట్లు ఏ మాత్రం బాగోలేవన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఇలాంటి వేళ.. కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత పని తీరు సరిగా లేని కీలక అధికారుల్ని వెంటనే ఎందుకు మార్చ లేదు? అన్నది మరో ప్రశ్న. గత ఏడాది సింహాచలం ఈవోగా వ్యవహరించి.. కీలకమైన చందనోత్సవ కార్యక్రమాన్ని డిజాస్టర్ చేసిన ఈవో త్రినాథరావును కంటిన్యూ చేయటం.. ఆయన బాధ్యత లేకుండా ఈ విశేష కార్యక్రమాన్ని వదిలేసి విదేశాలకు ఎలా వెళతారన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.ఇలాంటి వైఫల్యాలు చంద్రబాబు ప్రభుత్వానికి శాపంగా మారుతున్నాయని చెప్పక తప్పదు. ఈ తీరును ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా మార్చాల్సిన బాధ్యత చంద్రబాబుదే. ఈ విషయంలో జరిగే పొరపాట్లకు ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# రూ.లక్షకు చేరువైనా పసిడిని కొనటం ఆపలేదట



**హైదరబాద్ :**శుభదినంగా అక్షయ తృతీయకు ఉన్న పేరు ప్రఖ్యాతులు అన్నిఇన్ని కావు. ఈ రోజున బంగారం ఎంత కొన్నా.. దానికి రెట్టింపు బంగారాన్ని సదరు ఏడాదిలో కొనటం ఖాయమన్న సెంటిమెంట్ ఎక్కువ. ఈ కారణంతోనే అవసరం ఉన్నా లేకున్నా.. ఖరీదు ఎంతన్నది పట్టించుకోకుండా అక్షయ తృతీయ రోజున బంగారాన్ని కొనేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తుంటారు.గత ఏడాది అక్షయ తృతీయ రోజున పది గ్రాముల బంగారం ధర రూ.72,300 ఉంటే.. ఈ ఏడాది అందుకు భిన్నంగా పది గ్రాముల బంగారం ధర రూ.99,900 పలికింది. అంటే.. ఏడాది వ్యవధిలో పది గ్రాముల మీద పెరిగిన భారం ఏకంగా 37.6 శాతం. అయినప్పటికి అమ్మకాల జోరు తగ్గకపోవటం విశేషంగా చెప్పాలి.అక్షయ తృతీయ రోజున దేశ వ్యాప్తంగా రూ.12 వేల కోట్ల విలువైన 12 టన్నుల బంగారాన్ని.. రూ.4వేల కోట్ల విలువైన వెండిని కలిపి మొత్తం రూ.16వేల కోట్ల వరకు లావాదేవీలు జరిగినట్లుగా అంచనా వేస్తున్నారు. ఇదే విషయాన్ని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్ స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్ఫర్మ్ చేస్తున్నారు. అక్షయ తృతీయ రోజున భారీగా పసిడి అమ్మకాలు జరగ్గా.. అందుకు భిన్నంగా ఈ ఏడాది జనవరి - మార్చి మొదటి మూడు నెలల కాలంలో బంగారం డిమాండ్ దాదాపు 15 శాతం తగ్గినట్లుగా చెబుతున్నారు.అధికర ధరల కారణంగా విలువ మాత్రం 22 శాతం పెరిగినట్లుగా తెలుస్తోంది. 2025లో భారతదేశంలో పసిడి గిరాకీ 700-800 టన్నుల (టన్ను అంటే వెయ్యి కేజీలు) మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది మొదటి నుంచి ఇప్పటివరకు బంగారం ధరల్లో 25 శాతం మార్పు రావటం గమనార్హం. అక్షయ తృతీయ..పెళ్లిళ్ల సీజన్ బంగారం కొనుగోలు చేసేలా చేస్తుంది. బంగారాన్ని అధికంగా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న వారి విషయానికి వస్తే.. 25-40ఏళ్ల మధ్య ఉన్న వారు బంగారం.. వెండిని కొనేందుకు ఇష్టపడుతున్నట్లుగా గుర్తించారు. మొత్తంగా పెరిగిన బంగారం ధరతో పసిడి డిమాండ్ పెద్దగా తగ్గలేదని చెప్పక తప్పదు.

# కార్మికుల శ్రమను గుర్తిద్దాం..




**హైదరాబాద్:** హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుంది. ఆధునిక టెక్నాలజీ యుగంలో చాలా మంది కార్మికుల చేత చేయించుకోవాల్సిన పనులను సాంకేతికత సహాయంతో చేయించుకుంటున్నారు. అయితే ఎంత టెక్నాలజీ ఉన్నా ఎవరు చేయాల్సిన పనులు వారు చేయాల్సిందే. నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, సెంట్రింగ్, ఫాల్ సీలింగ్, పెయింటర్, టైల్స్ ఫిట్టింగ్ చేసేవారి పాత్ర కీలకం.ప్రస్తుతం ట్రాన్స్‌పోర్ట్ రంగంలో ఓలా, ఉబర్, ర్యాపిడో వంటివి అందుబాటులోకి వచ్చినా ఆ వాహనాలను నడపాల్సింది మాత్రం డ్రైవర్లే. ఇక కేపీహెచ్‌బీ, మూసాపేట్ ప్రాంతాల్లో కార్మికులకు పెద్ద అడ్డాలే ఉన్నాయి. కంపెనీల్లో పనిచేసే వారంతా 95 శాతం మేర రోజూవారి లేదా నెలవారీ కూలీ తీసుకునే కార్మికులే ఉన్నారు. చాలా మందికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం సైతం ఉండదు.కార్మికులు పనిచేస్తున్న ప్రదేశంలో వారికి అవసరమయ్యే పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలు, వర్క్‌మెన్ కాంపన్సేషన్ పాలసీలు ఉండేలా సంబంధిత కాంట్రాక్టర్లు, పనిచేయించుకుంటున్న యజమానులు చూసుకోవాల్సిన బాధ్యత ఉంది. అలాగే కార్మికులు లేబర్ కమిషనర్ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవడం వల్ల కొన్ని ప్రయోజనాలను అందుకోవచ్చు. కార్మికులు ఐక్యంగా ఉంటూ తోటి కార్మికుడు లేదా కార్మిక కుటుంబం ఆపదలో ఉంటే వారికి అవసరమైన సహాయ, సహకారాలు అందే విధంగా చొరవతీసుకోవాలి.కార్మికులను గౌరవిద్దాం..మనం ఎంత అభివృద్ధి చెందినా కార్మికులను ఎప్పుడూ చిన్నచూపు చూడకూడదు. టెక్నాలజీతో పనులు వేగంగా చేసుకోవచ్చు కానీ కార్మికులు శ్రమతో చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయి. కార్మికులు ఎవరికి వారు అప్డేట్ అయ్యి ఇతర పనుకు వెళ్తే నిత్యం అవసరం అయ్యే ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మేస్త్రీ, పెయింటర్ వంటి పనులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్, గ్రాసరీ, కొరియర్ డెలివరీ బాయ్స్ ఎవరి స్థాయిలో వారు దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు. అందువల్లే మన పనులు అనుకున్న సమయానికి పూర్తవుతున్నాయన్న విషయం గుర్తుంచుకోవాలి.

# ఆ స్టూడెంట్ ప్యాకేజ్ చూస్తే కళ్లు చెదరాల్సిందే



**హైదరబాద్ :**శ్రద్ధతో చదవితే మంచి భవిష్యత్ ఉంటుందనేది నిజమైన మాట. రాత్రింబవళ్లు కష్టపడి చదివితే.. ఆ కష్టానికి ప్రతిఫలం కూడా అలాగే ఉంటుంది. ఉన్నత చదువులు బంగారు భవిష్యత్‌కు పునాది వంటిది. మీ టాలెంట్ చూసి జాబ్‌లు కూడా మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తాయి కూడా. ఇదిలా ఉండగా.. కష్టపడి చదివితే మంచి ఉన్నత ఉద్యోగం సాధించవచ్చని నిరూపించింది ఓ విద్యార్థిని. ఏడాది రూ.1.4 కోట్ల వేతనంతో ప్లేస్‌మెంట్ సాధించి ఔరా అనించింది. తన నాన్నను చూసి కోడింగ్ నేర్చుకున్నానని చెబుతున్న ఆ స్టూడెంట్ ఎవరు.. ఆమె తన చదువుకోసం ఎలా ప్రిపేర్ అయ్యిందో తెలుసుకుందాం.గీతం విద్యార్థిని కారుమూరు ప్రియాంకా రెడ్డి ప్రతిష్ఠాత్మక అమేజాన్ సంస్థలో ఉద్యోగం సాధించింది. సంగారెడ్డి జిల్లా రుద్రారంలోని గీతం క్యాంపస్‌లో విద్యార్థులకు నియామక పత్రాలను అందజేశారు. ప్రియాంక గీతం యూనివర్సిటీ హైదరాబాద్ క్యాంపస్‌లో సీఎస్సీ విద్యార్థిని. 2024-25 విద్యాసంస్థరంలో దాదాపు 275కు పైగా బహుళ జాతి కంపెనీలు హైదరాబాద్ గీతంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. అత్యధికంగా యాక్సెంచర్ కంపెనీకి 91 మంది విద్యార్థులు ఎంపికవగా, టెక్ మహేంద్ర కంపెనీకి 87 మంది, రీనెక్స్ టెక్నాలజీ సంస్థకు 70 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రకటించారు. అట్లాసియన్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, డెలైట్, హెచ్‌ఎస్‌బీసీ వంటి సంస్థలు ఆకర్షణీయమైన వేతనాలతో వివిధ విభాగాలకు చెందిన గీతం విద్యార్థులను ఎంపిక చేసినట్టు పేర్కొన్నాయి.తాను సాధించిన దానిపట్ల విద్యార్థిని కారుమూరు ప్రియాంకా రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. తన నాన్నే తనకు ఇన్స్పిరేషన్ అని ఆమె చెప్పుకొచ్చారు. తన తండ్రి చూసే కోడింగ్‌లో చాలా ఇంట్రెస్ట్ పెరిగిందన్నారు. క్యాంపెస్ ప్లేస్‌మెంట్స్‌లో అమేజాన్‌తో పాటు తనకు మరో రెండు కంపెనీల్లో అవకాశం వచ్చిందని.. అయితే అమెజాన్‌లో చేరేందుకే మొగ్గు చూపినట్లు తెలిపారు. అమెజాన్‌లో రూ.1.4కోట్ల వేతనంతో ఉద్యోగం సాధించడం పట్ల తాను సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. యూకే కేంబ్రిడ్జ్‌లో అమెజాన్ ప్లేస్‌మెంట్ వచ్చిందన్నారు. ఫస్ట్ ఇయర్ నుంచి కోడింగ్ ప్రాక్టీస్ చేస్తూ వచ్చానన్నారు. ఆన్‌లైన్‌లో ఎన్నో కోడింగ్ క్లాసెస్ ఉన్నాయన్నారు. రోజు రెండు గంటల పాటు కోడింగ్ నేర్చుకునేందుకు స్పెండ్ చేయాలన్నారు.
ఈ ఘనత వారిదే: ప్రియాంక తండ్రిఈ సందర్భంగా ప్రియాంక తండ్రి కూడా ఆనందం వ్యక్తం చేశారు.

# ఈ 5 ఆహార పదార్థాలతో నిమ్మకాయ తింటే హానికరం..



**హైదరబాద్ :**నిమ్మకాయ మన ఆహార రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉండే పండు. ఇందులో విటమిన్ సి తోపాటు అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వేసవిలో నిమ్మకాయ నీరు తాగడం వల్ల శరీరం ఉత్తేజంగా ఉంటుంది. ఆహారంలో కొన్ని చుక్కల నిమ్మకాయను పిండడం వల్ల ఆహారం రుచి రెట్టింపు అవుతుంది. కానీ, నిమ్మకాయను అన్నింటితో కలిపి తినకూడదని మీకు తెలుసా? నిజానికి, నిమ్మకాయ తినడం వల్ల శరీరానికి ప్రయోజనం చేకూర్చే బదులు హాని కలిగించే కొన్ని విషయాలు ఉన్నాయి. మీ జీర్ణవ్యవస్థకు హాని కలిగించడమే కాకుండా చర్మ సంబంధిత సమస్యలను కూడా ఆహ్వానించవచ్చు. నిమ్మకాయను ఎప్పుడూ కలిపి తినకూడని కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం..పాల ఉత్పత్తులుపాలు లేదా ఏదైనా పాల ఉత్పత్తితో నిమ్మకాయ తినడం మానుకోవాలి. నిజానికి నిమ్మకాయ ఒక పుల్లని పండు. దీనిలో చాలా ఎక్కువ మొత్తంలో సిట్రిక్ ఆమ్లం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీరు పాలు, పెరుగు లేదా ఇతర పాల ఉత్పత్తులతో కలిపి నిమ్మకాయ తింటే, లేదా వాటిని తిన్న వెంటనే తింటే గ్యాస్, మంట, వాంతులు లేదా విరేచనాలు వంటి కడుపు సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, పాలు తాగిన తర్వాత నిమ్మకాయను తినకండి లేదా అందులో నిమ్మకాయ కలిపిన ఏ పాల ఉత్పత్తిని తినకండి.తీపి పండ్లుమామిడి, అరటిపండు, పుచ్చకాయ, ఆపిల్, స్ట్రాబెర్రీ వంటి తీపి పండ్లతో నిమ్మకాయను ఎప్పుడూ తినకూడదు. నిమ్మరసాన్ని తీపి పండ్లతో కలిపి తీసుకుంటే, అది గుండెల్లో మంట, కడుపులో ఆమ్లత్వం, ఉబ్బరం వంటి సమస్యలను కలిగిస్తు ంది.టమోటా, చింతపండు లేదా వెనిగర్‌టమోటా, చింతపండు లేదా వెనిగర్ వంటి చాలా పుల్లని ఆహార పదార్థాలతో నిమ్మకాయ తినకుండా ఉండాలి. నిజానికి, పుల్లని పదార్థాలలో ఆమ్లం పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో పుల్లని పదార్థాలను కలిపి తింటే, అది కడుపులో చికాకు, ఆమ్లత్వం వంటి సమ స్యలను కలిగిస్తుంది. అందువల్ల, ఆహారంలో టమోటా, వంటి పుల్లని మానుకోవాలి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మానవ జీవితమే ఒక గణితం..





**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మనిషి ప్రతిరోజు నిద్రలేచినప్పటినుండి పడుకునే వరకు చేసే ప్రతి పనిలో గణితం అంతర్భాగమై ఉంటుందని విద్యార్థులు బాల్యం నుండే గణితం పై మక్కువ పెంచుకోవాలని గణితంలో చతుర్విధ ప్రక్రియలు ఎక్కాలు నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదుగుతారని మర్రిపాడు గ్రంథాలయ ఇంచార్జ్ డి నారాయణరావు అభిప్రాయపడ్డారు. వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ఉదయం యధావిధిగా విద్యార్థుల చేత తెలుగు కథలు పుస్తకాల పఠనం చేయించి తదుపరి వేగంగా తక్కువ సమయంలో గణిత ప్రక్రియలు చేసే వేదిక్ మ్యాథ్స్ పై ఉదాహరణలతో శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం చిత్రలేఖనం, కొన్ని వ్యాయామాలు, ప్రాక్టీస్ చేయించడం జరిగింది.

# ఆత్మకూరు పర్యటన లో సీఎం చంద్రబాబు పలువురికి హామీ



**ఆత్మకూరు/నెల్లూరు బ్యూరో :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో సీఎం చంద్రబాబు నాయుడు పింఛన్లు పంపిణీ చేశారు. చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్‌ను అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కొరకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. సుస్మిత ఐదేళ్ల కుమార్తె చైత్రికను గురుకుల పాఠశాలలో చేర్పించి చదువు చెప్పిస్తామని హామీ ఇచ్చారు. మరో మహిళ అంకోజి సుమ తన కుమారుడికి ఉపాధి మార్గం చూపించాలని విన్నవించగా వ్యవసాయ శాఖ నుంచి డ్రోన్ అందించి శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తానని అన్నారు. అనంతరం కాలనీ వాసుల నుంచి పలు అర్జీలను సీఎం చంద్రబాబు నాయుడు స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చాం

# మన్యం బందులో గిరిజనులు స్వచ్ఛందంగా పాల్గొనాలి.. ఎమ్మెల్యే రేగం మత్య లింగం పిలుపు.



**అరకులోయ:** ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రెండవ తేదీ శుక్రవారం జరగనున్న మన్యం బందులో పార్టీలకు అతీతంగా గిరిజనులంతా స్వచ్ఛందంగా పాల్గొనా లని అరకులోయ శాసనసభ్యులు రేగం మత్య లింగం పిలుపునిచ్చారు. గురువారం తన కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ తో ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి సాధనా కమిటీ తలపెడు తున్న మన్యం బందులో వైసీపీ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బందు సందర్భంగా జరగనున్న చలో ఐటీడీఏ కార్యక్రమంలో గిరిజనులంతా ఏకమై తమ గళం విప్పాలని ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అరకు ఎన్నికల సభలో జీవో నెంబర్ 3 పునరుద్ధరిస్తామని గొప్ప ప్రకటన చేసిన చంద్రబాబు ఆ ప్రకటనను గాలి కి వదిలేశా రని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జీవో నెంబర్ త్రీ కు ప్రత్యామ్నాయ మార్గం ఆలోచించి మాట నిలుపుకోవాలని ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అరకు నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ రమేష్, సోషల్ మీడియా డుంబ్రిగూడ ప్రతినిధి పాంగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# శోభన్ బాబు నటించిన రంగుల సంగీత వైభవం "బాబు" చిత్రానికి 50 వసంతాలు....



**భీమవరం :** శోభన్ బాబు నటించిన రం గుల సంగీత వైభవం "బాబు" చిత్రానికి 50 వసంతాలు పూర్తి అయ్యాయి. 1975-2025 శోభన్ బాబు 1975 లో 8 చిత్రాల్లో నటించగా 3వ చిత్రంగా మే 2న "బాబు" చిత్రం విడుదలై సంచలనమైన కలెక్షన్ వాసులు చేసింది. దర్శకులు కె రాఘవేంద్రరావు శోభన్ బాబుతో మొదటి చిత్రం "బాబు" విడుదలై 50 వసంతాలైన సందర్భంగా భీమవరంలో అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవా సమితి సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, పూడి శ్రీనివాస్, బొండా రాంబాబు మాట్లాడుతూ 1975 మే 2న వచ్చిన ఈ సినిమాను రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారని, ఈ సినిమాలో శోభన్ బాబు, వాణిశ్రీ, లక్ష్మి ముఖ్య పాత్రలు పోషించారని, శోభన్ బాబు ఈ సినిమా ద్వారా మంచి గుర్తింపు పొందారన్నారు. ఎన్నో అద్భుతమైన సినిమాలను తెరకెక్కించి తెలుగు సినిమా చరిత్రలో తనకంటూ ప్రత్యేక పేజీని ఏర్పాటు చేసుకున్నారు దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు అని, శోభన్ బాబుతో ఎన్నో చిత్రాలను చేసి అద్భుత విజయాలను అందుకున్నారని అన్నారు. రాఘవేంద్రరావు మొదటి దర్శకత్వం వహించిన బాబు చిత్రం 50 వసంతాలు చేసుకోవడం దర్శకునిగా రాఘవేంద్రరావు 50 వసంతాలు పూర్తి చేసుకోవడం విశేషమని అన్నారు. బాబు చిత్రం 53 థియేటర్లో విడుదలై రికార్డ్ సాధించిందన్నారు. మాజీ ఎమ్మెసి ఎమ్. సుధాకర్ బాబు, బి. బాలసుబ్రమణ్యం, టి. వీరప్రసాద్, టి. సాయి కామరాజు, యు. విజయ్ ఎస్. ఎన్. రావు, కుర్ర రాంబాబు, ధార సత్యనారాయణ, లంక చాముండేశ్వరావు పాలుగొన్నారుదు

# అందరూ ఒక్క కేజీ రొయ్యలను తినాలి....

**జిల్లా రొయ్య రైతుల ఆధ్వర్యంలో రొయ్యల అమ్మకాల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....**





**భీమవరం :** ఏడాదికి ఖచ్చితంగా ఒక్క కేజీ రొయ్యలను తినాలని, రొయ్యలు ఆరోగ్యానికి మంచివేనని రాష్ట్ర పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరంలో జిల్లా రొయ్య రైతుల ఆధ్వర్యంలో రొయ్యల అమ్మకాల కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఆక్వా రంగానికి ప్రభుత్వం మేలు చేస్తుందని, ప్రోసెసింగ్ చేసి రొయ్యలను శుద్ధి చేసి అన్ని రకాల కౌంట్ రొయ్యలను అందించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, గొట్టుముక్కల సుబ్బరాజు, మళ్ల రాంబాబు, వీరవల్లి చంద్రశేఖర్, యరకరాజు చినబాబు, తోట విజయ్ కుమార్, గుళ్ళపల్లి విజయలక్ష్మి, యరకరాజు గోపాలకృష్ణ, యరకరాజు హరిబాబు, కడల ప్రసాద్, జవ్వాది బాలాజీ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం సంఘటన బాధాకరం

**మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** సింహాచలం నరసింహ స్వామి నిజరూప దర్శనం సమయం లో చోటుచేసుకున్న సంఘటనలో ఏడుగురు మరణించడం ఎంత బాధాకరమని దేవాదాయ శాఖ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి బాధ్యత రాహిత్యమే దీనికి కారణమని ప్రభుత్వం వచ్చాక హిందూ దేవాలయాల్లో చేస్తున్న ఘోరాలు అత్యంత దారుణంగా ఉన్నాయని ఆయన ఆరోపిం చారు. గతంలో ఉన్న కాంట్రాక్టులని రద్దుచేసి నాయకులు సంబంధించిన వ్యక్తులకు కాంట్రాక్టు ఇవ్వడం వల్ల నిర్మాణాల్లో నాణ్యత లోపం కనబడుతుందన్నారు. పచ్చ మీడియా కి ఏమి కనిపించట్లేదా అని ప్రశ్నించారు. సనాతన ధర్మాన్ని కాపాడుతా నంటూ రోజుకో వేషం వేసే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు. ఘటన సమయంలో అధికారులు కానీ పోలీసు లు గాని ఆ ప్రాంతంలో లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఇటీవల తిరుపతిలో చనిపోతే సనాతన ధర్మరాజు అని చెప్పుకునే పవన్ కళ్యాణ్ వ్యక్తి చేతులు దులుపు కున్నారన్నారు. శ్రీకరంలోని నక్షత్ర తాబేలు తాబేలు చనిపోతే కనీసం పోస్టుమార్టం కూడా చేయకుండా వాటిని దహనం చేశారని ఆరోపించారు. ఆలయాల వద్ద భక్తులు చనిపోతూ ఉంటే సనాతన ధర్మ వాది ఏ ఆలయంలో మెట్లు కడుగుతున్నాడు చనిపోయిన వారి ప్రాణాలను ఎలా తిరిగి తీసుకు వస్తారు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వానికి ఎన్ని వేల కోట్లు అప్పులు తీసుకురావాలా అని తప్ప ప్రజలకు న్యాయం చేయాలని ఆలోచన లేదన్నారు. మృతి చెందిన కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దుర్ఘటనకు కారణం 'కొట్టు' అవినీతే

**ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్**



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** సింహాచల క్షేత్రం లో చోటు చేసుకున్న దుర్ఘటన కు దేవాదాయ శాఖ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ అవినీతి కారణమని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆరోపించారు. స్థానిక క్యాంప్ కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన కొట్టు సత్యనారాయణ అవినీతికి పాల్పడటం వల్ల సింహాచలంలో గోడ నిర్మాణం నాసిరకంగా జరిగిందని అక్కడి ప్రజల ఆరోపిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వైసిపి నాయకులు సనాతన ధర్మం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వంలో హిందూ ధర్మానికి ఎంతో అపచారం జరిగిందని, తిరుపతితో సహా అనేక హిందూ దేవాలయాల్లో ఎన్నో అపచారా లు చోటుచేసుకు న్నాయి అన్నారు. ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదాన్ని కలుషితం చేశారని విమర్శించారు. రాష్ట్రం లో ఎక్కడ ఏ దుర్ఘటన సంభవించిన అది ప్రభుత్వానికి ఆపాదించే ప్రయత్నం మానుకోవాలని ఎత్తవు పలికారు. మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ శవ రాజకీయాలు మానుకొని సద్విమర్శ లు చేయాలని అన్నారు. ఏదయినా దుర్ఘటన జరిగినప్పుడు బాధితులకు న్యాయం చేసేందుకు అందరు సహకరించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఏదో విధంగా బురద జల్లాలనే ప్రయత్నం మానుకో వాలన్నారు. ప్రజలు చీకొట్టినా వైసిపి నాయకుల్లో మార్పు రావడం లేదన్నారు. ఐదు సంవత్సరాలుగా పంచాయతీలను ఎలాంటి అభివృద్ధి లేకుండా భ్రష్టు పట్టించారని విమర్శించారు. పవన్ మంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి పంచాయతీలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కొట్టు సత్యనారాయణ ఇప్పటికైనా శవ రాజకీయాలు మానుకొని నిజాయితీ గా వ్యవహరించాలని ఆయన కోరారు.

# సిపిఐ ప్రజాసంఘాలలో చేరిన మాజీ విద్యార్థి సంఘం నాయకులు తిరుమల కొండయ్య

**తిరుమల కొండయ్య నాయకత్వంలో 70 మంది విద్యార్థి యువకులు సిపిఐ లో చేరిక**
**పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**
**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి యువకులను మోసగిస్తున్నాయి ప్రభుత్వాలపై సమర శంఖం పూరించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**





**బద్వేల్/నెల్లూరు బ్యూరో :** బద్వేల్ పట్టణంలో ని మార్తోమానగర్ నివాసముంటున్న మాజీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బొజ్జ తిరుమల కొండయ్య ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థి యువకులు సిపిఐ చేస్తున్న పోరాటాలను ఆకర్షించి అనుబంధ ప్రజా సంఘాలలో ఈరోజు చేరడం జరిగినది సిపిఐ లో చేరిన వారికి పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడం విద్యార్థులను యువకులు మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు కులాల పేరుతో మతాల పేరుతో ప్రాంతీయ విద్వేషాలతో పాలన సాగిస్తున్నారని రాష్ట్రాలలో ఎన్నికలు జరిగినప్పుడు ప్రతిసారి ఏదో ఒక సంఘటన తెరపైకి తీసుకురావటం ఆనవాయితీగా మారిందని ఆయనకు వంతపడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి అంటే కేవలం అమరావతి అన్న చందంగా ఉందని అన్ని ప్రాంతాలకు సమగ్ర అభివృద్ధి జరగాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని గతంలో అమరావతి శంకుస్థాపనకు వచ్చి చెంబుడు నీళ్ల ముంతెడు మట్టి ఇచ్చిపోయారని తిరిగి రేపు రాష్ట్రంలో పునః ప్రారంభానికి వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధుల పైన నిర్దిష్ట ప్రకటన చేయాలని అదేవిధంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమ పైన కూడా మాట్లాడాలని ఆయన కోరారు సిపిఐ లో చేరిన వారిలో గోపాల్ నరసింహ రాఘవ శివ, రాము, కృష్ణ అఖిల్ బన్నీ ఉన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, పి.వి రమణ, నాగేష్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు పాల్గొన్నారు.

# కార్మికహక్కుల పరిరక్షణకై పోరాడాలి!






## ఏఐటీయూసీ నేతల పిలుపు!

**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** కార్మిక హక్కులను , చట్టాలను పరిరక్షించుకునేందుకు, మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల ఉద్యమాలను కొనసాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూసనపూడి సోమసుందర్ పిలుపు ఇచ్చారు! మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. సోమసుందర్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినం కోసం నూటా ముప్పై తొమ్మిదేళ్ళ క్రితం చికాగో కార్మికులు సాగించిన పోరాటం , చేసిన త్యాగం స్ఫూర్తి తో ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు సంఘటితం అయ్యారని, అనేక హక్కులు సాధించుకున్నారని చెప్పారు. స్వాతంత్ర్యం రాకముందే ఆవిర్భవించిన ఏఐటీయూసీ దేశంలో కార్మిక హక్కులకోసం నిరంతర పోరాటాలు సాగించి ఎన్నో చట్టాలు సాధించిందని వివరించారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల కొమ్ముకాస్తూ , కార్మిహక్కులను హరిస్తున్నదని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తున్నదని అన్నారు. బడా కార్పొరేట్ కంపెనీలకు 14 లక్షల కోట్ల బాకీలు రద్దు చేసిన మోదీ ప్రభుత్వం కార్మికుల కనీసవేతనం, కనీస పింఛను పెంచడం లేదన్నారు. కుల మత ప్రాంతీయ, భాషా భేదాలు లేకుండా కార్మికులు ఐక్యం కావాలని, తద్వారానే పోరాటాన్ని ఉధృతం చేయగలమని అన్నారు. అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కనీసవేతనం 36 వేలు ఇవ్వాలన్న ఎఐటియుసి వాదనను వ్యాప్తిలోకి తీసుకువెళ్లాలన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామన్న కూటమి హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ రద్దయిన 28 కార్మికచట్టాలను పునరుద్ధరించాలని, కనీసవేతనం 36 వేలు ఇవ్వాలని, ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని కోరుతూ 20 వ తేదీన చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల తోనే తాడేపల్లిగూడెం కార్మికోద్యమం పుట్టిందని , ఒకప్పుడు అంటరాని వారిగా చూడబడిన పారిశుద్ధ్య కార్మికులకు సమాజంలో గౌరవం, గుర్తింపు తెచ్చింది ఏఐటీయూసీ సంఘమేనని గుర్తు చేశారు. మునిసిపల్ వర్కర్ల అప్ కాస్ ను రద్దు చేసి కార్మికుల భద్రతను ప్రమాదం లోకి నెట్టవద్దని అన్నారు. జిల్లా వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరిస్తున్నాయన్నారు. యాజమాన్యాలకు అనుకూలంగా తెచ్చిన లేబర్ కోడ్లు రద్దయ్యేవరకూ పోరాటం సాగించాలని కోరారు. కనీస వేతనం, కనీస పింఛను పెంచాలని డిమాండ్ చేశారు. ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీత భత్యాలు, పి.ఎఫ్. సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆది నారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ జరిగేవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోడె సాయి బాలాజీ, ఏరియా కార్యదర్శి అత్తిలి బాబీ, సీనియర్ నాయకులు రాజా వెంకట్రావు , ఏరియా కమిటీ సహాయ కార్యదర్శి ఇనకోటి వెంకటరావు, బ్యాంక్ ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ ప్రతినిధి లింగంపల్లి గాంధీ, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొడమంచిలి చంద్రరావు, మార్కెట్ యార్డు హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు మేళం నాగరాజు, గోదావరి గ్రామీణ భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు గంధం సత్యనారాయణ, కోశాధికారి కంకిపాటి రాజు, ఎల్ అగ్రహారం యూనియన్ అధ్యక్షుడు దెయ్యం పాండురంగరావు, ఆరుగోలను విజయదుర్గా భవననిర్మాణ యూనియన్ అధ్యక్షుడు నూకల సత్యనారాయణ, ఎస్. డబ్ల్యు.సి. గోడౌన్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాదాసు సత్యనారాయణ, సి. డబ్ల్యు.సి గోడౌన్ యూనియన్ నాయకులు తాడేపల్లి వెంకటేష్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు తాడేపల్లి గాంధీ , సుబ్బరాజు , తదితరులు మాట్లాడారు. లీగల్ సర్వీస్ అథారిటీ స్థానిక న్యాయసేవాధికార సంస్థ తరపున న్యాయవాదులు దూలం విజయ్ కుమార్, మాకా సత్యనారాయణ ఏఐటీయూసీ మేడే సభకు హాజరై కార్మిక సమస్యలు, ప్రమాద బీమా కేసులు, ఇతర వివాదాలు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సులభంగా అందుబాటులోనే పరిష్కరించుకోవచ్చని కార్మికులకు వివరించారు. భారీ ర్యాలీ: మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు సెంటర్ ఎస్.వి. రంగారావు విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. హౌసింగ్ బోర్డు సెంటర్ , గొల్లగూడెం, ఆర్టీసీ కాంప్లెక్స్, తాలూకా ఆఫీస్ సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్ , ఓవర్ బ్రిడ్జి మీదుగా ఏలూరు రోడ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మందిరం వరకూ ర్యాలీ కొనసాగింది. మున్సిపల్ , ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు , ఆర్టీసీ కార్మికులు, మార్కెట్ యార్డు, సి. డబ్ల్యు.సి. , ఎస్. డబ్ల్యు.సి. గోడౌన్ జట్ల కార్మికులు, పట్టణం, పరిసర గ్రామాలనుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భవన నిర్మాణ

# సాంప్రదాయ బద్దంగా విజయదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ....

**పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు....**



**భీమవరం :** భీమవరం 39వ వార్డులోని దుర్గాపురం అప్పలరాజు వీధిలో శ్రీవిజయదుర్గ అమ్మవారి దివ్య మందిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్స వాన్ని సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. చావలి విశ్వనాధ సిద్ధాంతి శిష్యుని బ్రహ్మత్వంలో పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన, పంచగవ్యప్రాశన, రక్షాబంధన, ఋత్విగ్వరుణ, దీక్షా ధారణ.యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన, అంకుర్పారణ, యోగిని, వాస్తు,మండపారాధన, వర్ధనీకలశస్థాపన, మూల మంత్ర హెూమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీవిజయదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# రచనా రూపంలో ఒక మహాకవి శ్రీశ్రీ....

**తెలుగుజాతి చరిత్రలో శ్రీశ్రీ కవితా మహా ప్రస్థానం .. సాహి త్యాభిమాని సత్యనారాయణ**



**భీమవరం :** మహాకవుల కలం నుండి జాలువారిన ఎన్నో సాహితీ ఖండాలు తెలుగు జాతి చరిత్రలో నిలిచాయని, వారిలో శ్రీశ్రీ కవితా మహాప్రస్థానం ఒకటని సాహిత్యాభిమాని, రిటైర్డ్ ప్రిన్సిపల్ డా పి సత్యనారాయణ, రచయిత కలిగోట్ల గోపాలశర్మ అన్నారు. మహాకవి శ్రీశ్రీ జయంతోత్సవ కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం జె ఎల్ బి మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీగా లోకంలో పేరుగాంచి అభ్యుదయ రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షునిగా విరసం అధ్యక్షునిగా ఎన్నో సాహిత్య పోకడలను జాతికి అందించిన శ్రీశ్రీ యుగాంతం వరకు చిరస్మరణీయుడని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, హెచ్ ఎం పీబీ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీశ్రీ తెలుగు సినీ ప్రపంచంలో రచించినటువంటి గీతాలు దరిద్రపై నిలిచి పోతాయని, సాహిత్యంలో కార్మికుల జీవితాలను వారి కష్టాలను రచనా రూపం లో రచించి కార్మిక కర్షక ఒక మహాకవిగా శ్రీశ్రీ నిలిచారని అన్నారు. శ్రీశ్రీ భీమవరం పలు మార్లు విచ్చేసి అనేక తెలుగు సాహిత్య కార్యక్రమంలో పాల్గొన్నారని, అభినవ బోజ గన్నాబత్తుల పెదతాత శ్రీశ్రీని ఘనంగా సత్కరించారని,ఆ విధంగా ఆయనను దర్శనం చేసుకుని అదృష్టవం తులుగా నిలిచామన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత,రాణి తదితరులు పాల్గొన్నారు.

# అమాయకులపై ఉగ్రవాదుల మారణకాండ అత్యంత హేయం....





**భీమవరం :** పహల్గాంలో ఉగ్రవాదుల నరమేధాన్ని నిరసిస్తూ భీమవరం నాచువారి సెంటర్ లో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భీమవరం, న్యూజెన్, బ్లోసమ్స్, కాపు వనిత క్లబ్ – మహిళ సంఘాలు ఆధ్వర్యంలో శాంతియుత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మహిళ సంఘాల సభ్యులు ఆరేటి రాణి, గంధం శ్రీదేవి,అల్లం వాణీ,రూప వాణి,శీతల్,సుబత్ర, ఆండాళ్, భవాని, ప్రశాంతి, సరోజ, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్తాను బుద్ధి చెప్పాలని, ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలని అన్నారు. అమాయకులపై ఉగ్రవాదుల మారణకాండ అత్యంత హేయమని అన్నారు. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. అనంతరం ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు.

# రైల్వే కార్మికులు సేవలు అద్వితీయం....



**భీమవరం :** రైల్వే స్టేషన్ లో రైల్వే కార్మికులు సేవలు అద్వితీయ మని, నిరంతరం హమాలీలు, కూలీలు అంది స్తున్న సేవలు అమోఘమని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సూపరిం టెండెంట్ జీ శ్రీనివాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ లో కార్మిక దినోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం హమాలీలు, కూలీలకు నూతన వస్త్రాలను, రగ్గులు, చీరలు అందించారు. రైల్వే సిఐ దస్తగిరి, రైల్వే టిసి వివేక్ మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులకు అందుబాటులో ఉంటూ హమాలీలు, కూలీలు ఎంతో సేవలు అందిస్తున్నారని, కార్మిక శక్తి మహాశక్తి అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 30 మంది హమాలీలు, కూలీలకు నూతన వస్త్రాలు, చీరలు, రగ్గులను అందించామని అన్నారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రమణ్యం, మేస్త్రి దుర్గ ప్రసాద్, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

# వెండి పీఠానికి 105 గ్రాముల వెండి అందజేత...



**భీమవరం :** భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి పీఠానికి దాతలు 105 గ్రాముల వెండిని విరాళాలు అందించారు. గురువారం భీమవరం మండలం గుట్లపాడుకు చెందిన వర్దినీడి నాగేశ్వరరావు 105 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు. అమ్మవారి వెండి పీఠానికి దాతలు ముందుకు వచ్చిన విరాళాలు అందిస్తున్నారని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు సభ్యులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు పోరాడతాం

**సిఐటియు నేత ఉమామహేశ్వరరావు**

**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాటం చేయాలని 20వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సమ్మెళనం జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత కార్మిక సంఘాల కార్యాలయాలు వద్ద పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎన్కె గ్రౌండ్లో జవ్వాది శ్రీను అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. స్థానిక యూనియన్ సభ్యులు, మున్సిపల్ కార్మికులు, ఆశా, అంగనవాడీ, మిడ్డేమిల్సు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎన్ కె గ్రౌండ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ, నిర్వహించారు. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ మేడే కార్మికుల జన్మహక్కు అని, మేడే పోరాటాల ద్వారా అనేక చట్టాలు సాదించుకు న్నామని, చట్టాలను మోడీ లేబర్ కోడ్లు రూపంలో తీసేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమ లేనిదే పెట్టుబడి దారులకు సంపద లేదని ఆయన అన్నారు.1886 లో అమెరికా చికాగో నగరంలో మార్కెట్ వద్ద సమ్మె చేస్తుంటే యాజమాన్యం గూండాలు చేసిన అరాచకాలకు అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని, ఆ రక్తపు మరకలతో నిండిన గుడ్డ ఎర్రజెండా అని ఆయన అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం రోజున ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు రోడ్లు పైకి వచ్చి భారాలు వేసినా, హక్కులు తీసేసినా పోరాటాలు చేసి ఫలితాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు. 1862 లోనే మనదేశంలో హౌరాలో రైల్వే కార్మికులు 8 గంటలు పనిదినం కోసం సమ్మె చేసి విజయం సాదించారని ఆయన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరావు మాట్లాడుతూలి అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సంధర్భంగా పట్టణంలో జెండా ఆవిష్కరణ లు, భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించామని అన్నారు. కార్మికుల శ్రమను దోపిడీ చేయడం ద్వారా నే పెట్టుబడి దారుల కు సంపద పెరుగుతుందని అన్నారు.దేశంలో పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులు చట్టాలు పై దాడి చేస్తుంన్నదని విమర్శించారు. కార్మికులు పొందుతున్న చట్టాలు ఎవరి దయా దాక్షణ్యాల తో వచ్చినవి కావని కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితంగా వచ్చాయని అన్నారు. కేంద్రప్రభుత్వం 44 చట్టాలను 4 కోడ్లు గా కుదించి వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



చేతుల్లో ఉన్న విద్యుత్తు, విద్య వంటి వాటిని కేంద్రం స్వాధీనం చేసుకొని ప్రజలపై భారాలు వేస్తుందని తెలిపారు. నిత్యా వసరవస్తువులు ధరలు విపరీతంగా పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పక్కదారి మళ్ళించ డానికి మతం పేరుతో ఉన్మాధాన్ని రెచ్చ గొట్టుతున్నారన్నారు ఆరోపించారు. కరెడ్ల రామకృష్ణ,కాసా శ్రీదేవి, బంకురు యశోద,సత్తి కోదండరామిరెడ్డి, చల్లా చంద్రరావు, జవ్వాది శ్రీను,తాటిపర్తి గణ్ణేశ్వరరావు, ధనాల వెంకటరావు,మరుకుర్తి గంటలరావు, అధికారి శ్రీను,గొర్రెల సతీష్ కుమార్, నరమాల కృష్ణ, దేశంశెట్టి సతీష్, పులిమంతుల రమణ, వెచ్చం రామారావు పాల్గొన్నారు.

# కార్మికుల పోరాటాలకి మేడే స్ఫూర్తి..

**అరకులోయ:** కార్మికుల పోరాటాలు, ఉద్యమాలకు మే డే పూర్తిగా నిలుస్తుందని జిసిసి హమాలీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం మన్మధరావు అన్నారు.స్థానిక జిసిసి గోడౌన్ ప్రాంగణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జిసిసి హమాలీస్ తో కలిసి మన్మధరావు ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని ఆవిష్క రించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అమెరికా నగరంలోని చికాగో పట్టణంలో ఆనాటి కార్మికులు ఎనిమిది గంటల పని దినాల కోసం అనేక పోరాటాలు చేశారని,ఆ పోరాటాల ఉద్యమాల ఫలితంగా మే ఒకటో తేదీన ఎనిమిది గంటల పని దినాలకు ఆమోదముద్ర లభించిందని ఆయన తెలియజేశారు. నాటినుండి మే ఒకటో తేదీన కార్మికులు ఓ పండుగల కార్మిక దినోత్సవం ను జరుపు కుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. మే డే స్ఫూర్తితో కార్మికులు సంఘాలు పెట్టుకుని సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తూ హక్కులను సాధించుకుంటూ వస్తున్నారని ఆయన అన్నారు. నేడు అమలులో ఉన్న కార్మిక చట్టాలన్నీ పోరాటాలతో ఉద్యమాలతో సాధించు కున్నవే తప్ప ఎవరో జాలి తలిస్తే వారి దయాదాక్షిణ్యాల మీద వచ్చినవి కాదని ఆయన తెలియజేశారు. ప్రాణ త్యాగాలు పోరా టాలు ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను అధికారంలో ఉన్న మోడీ



ప్రభుత్వం రద్దు పరుస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావాలని కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు.దేశంలో 50 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు ఉన్నారని వారికి కనీస వేతనాలు లేవని,పిఎఫ్, గ్రాడ్యుటి,ఈఎస్ఐ వంటి సౌకర్యాలు లేవే లేవని ఆయన విచారం వ్యక్తం చేశారు.యజమానులు వారి స్వార్థం కోసం కార్మికుల



సంక్షేమాన్ని పక్కన పెట్టిన పాలకులు పట్టించుకోకపోవడం తీవ్ర విచారకరమన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పేర్ల మీద కార్మికులతో 12 గంటల పాటు యాజమాన్యాలు వెట్టి చాకిరి చేయించు కుంటున్నాయని ఆయన దుయ్యబట్టారు.ఈ అంశంపైనే ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు సిద్ధమవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.అనంతరం అరకులోయ పట్టణంలో జీసీసీ హమాలీలు ర్యాలీ నిర్వహించారు.ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ర్యాలీలో నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్. రమణ,జిసిసి యూనియన్ ప్రధాన కార్యదర్శి వంతాల పండుబాబు,పి.పరశు రాం,మర్రి సందు, పేరయ్య, వెంకటేశ్వరరావు, బలరాం, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫెయిల్ విద్యార్థులు శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి.. ఐ టి డి ఎ డిడి రజిని పిలుపు

**అరకులోయ:** ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగపరచుకొని మంచి మార్కులు సాధించాలని డిడి ఎల్ రజిని పిలుపు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఆమె శిక్షణ తరగతు లు జరుగుతున్న సి ఏ హెచ్ ఆశ్రమ పాఠశాల, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి శిక్షణ తరగతులు జరుగుతున్న తీరును సమగ్రంగా పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలలో పాల్గొని మంచి మార్కులు సాధించి ఇంటర్మీడియట్ కోర్స్ లో చేరాలన్న సంకల్పంతో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. 10 వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులను ఇంటి వద్ద ఉంచకుండా జరుగుతున్న శిక్షణా తరగతులకు పంపించాలని తల్లిదండ్రులను ఈ



సందర్భంగా ఆమె కోరారు. పిల్లలను ఇంట్లో ఉంచుకుంటే భవిష్యత్తు నాశనం అవుతుందని, శిక్షణా తరగతులకు పంపిస్తే విద్యార్థుల జీవితం వికసిస్తుందని ఆమె అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు విద్యార్థులను శిక్షణా తరగతులకు పంపించాలని ఆమె కోరారు. పది ఫెయిల్ అయిన విద్యార్థులకు జరుగుతున్న శిక్షణ తరగతులలో పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరు కాకపోవడం విచారకరమన్నారు. జి టి డబ్ల్యూ ఏ ఎస్ బాలుర పాఠశాలలో జరుగుతున్న శిక్షణ తరగతు లకు 187 మందికి 106 మంది మాత్రమే హాజరవుతున్నారని, అలాగే జీ టీ డబ్ల్యూ ఏ ఎస్ బాలికల పాఠశాలలో జరుగుతున్న శిక్షణా తరగతులకు 140 మందికి 95 మంది మాత్రమే హాజరయ్యారని మిగిలిన విద్యార్థులు కూడా త్వరగా చైతన్యవం తులై శిక్షణా తరగతులను సద్వినియోగపరచుకోవాలని డిడి ఎల్ రజిని కోరారు. పది సప్లమెంటరీ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులంతా మంచి మార్కులతో పాస్ అయ్యే విధంగా ఉపా ధ్యాయులు స్టడీ హవర్లో రోజుకి ఆరుగురు చొప్పున ప్రత్యేక శిక్షణ అందివ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.పది సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సందేహాలు నివృత్తి చేయడానికి ఉపా ధ్యాయులంతా తగిన కృషి జరపాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జి టి డబ్ల్యు ఏ ఏఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ బి. దయానిధి, రవ్వలగూడ, లోతేరు ప్రధానోపాధ్యాయులు హెబి కే%శీ%దు, నారాయణ రావు, బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, గన్నెల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం జానకమ్మ , కొత్త బళ్ళుగుడా ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి పాల్గొన్నారు.

# భవన కార్మికుల భవన నిర్మాణానికి కృషి చేస్తా... ..

**భవన కార్మికులకు మంచిరోజులు వచ్చాయ్ .. ఎమ్మెల్యే అంజిబాబు...**

**భీమవరం.. వీరవాసరం :** భవన కార్మికుల నూతన భవన నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే గ్రాండ్స్ నుంచి నిధులు అందించడానికి కృషి చేస్తానని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. గురు వారం వీరవాసరంలో మండల భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజి



బాబు పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా కష్టజీవుల ప్రభుత్వంగా ఉంటుందని, భవన కార్మికు లకు మంచిరోజులు వచ్చాయని అన్నారు. పని చేసేటప్పుడు కార్మికులకు రక్షణ ఎంతో అవసరమని, కార్మికులు తగు జాగ్రత్త లు పాటించాలని అన్నారు. దేశానికి వెన్నెముక శ్రామిక శక్తి అని, వారి అవిశ్రాంత,అంకిత భావానికి గుర్తింపు కార్మిక దినోత్స వమన్నారు.కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎమ్మెల్యే అంజి బాబు అన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు,మండల భవననిర్మాణ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శారీరకంగా మానసికంగా విద్యార్థి దశ నుండి శిక్షణ పొందితే అక్షర విజయాల అందుకోగలరు..

**భీమవరం:** శారీరిక మానసిక దృఢత్వం పెంపొందించు కుంటే అన్ని రంగాలలో విజయాలు సాధించగలరని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణ రాజు అన్నారు. కళాశాల పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇన్నర్ ఇంజనీరింగ్(పి ఏ ఐ ఈ) పేరిట నిర్వహించిన ఉత్కర్ష యోగ, మేధా యోగ, ప్రజ్ఞాయోగ వంటి అంశాలపై భీమవరం లోని వివిధ పాఠశాలలకు చెందిన ఐదు నుండి 17 సంవత్సరాల వయసు మధ్య ఉన్న విద్యార్థులకు వేసవి శిక్షణ అందించారు. శిక్షణలో ప్రధానంగా విద్యార్థులు మనసును ప్రశాంతంగా ఆహ్లాద కరంగా నిలుపుకొని లక్ష్యాలు సాధించ గలమని ఆత్మవిశ్వాసం పెంపొందించుకునే విధంగా శిక్షణ జరిగిందని పి ఏ ఐ ఈ కోఆర్డినేటర్, ఇంజనీరింగ్ కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ పి భవాని పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీం సహకారంతో విద్యార్థులకు నాలుగు




రోజులపాటు నిర్వహించిన శిక్షణ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కళ్ళకు గంతలు కట్టుకొని బోర్డుపై వ్రాసిన అక్షరాలను సైతం తిరిగి రాయగలిగే స్థాయికి మనసును మానసిక పరిణితిని పెంపొందించుకోగలిగారని ఆర్ట్



ఆఫ్ లివింగ్ ట్రైనర్ సాయికిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేస్తున్న యోగా మానసిక క్రియలను వారి తల్లిదండ్రులు కూడా స్వయంగా వీక్షించి ఆర్ట్ ఆఫ్ లివింగ్ బృందాన్ని అభినందించారు. పి రమేష్ రాజు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**వర్ధన్నపేట ప్రతినిధి: మే 1**
వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేటలోని నాటక కల సమితి ప్రాంగణంలో జరిగాయి. పెద్ద ఎత్తున బీజేపీ నాయ కులు అభిమానులు హాజరైయ్యారు. వారి అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గజ మాలతో వారిని సత్కరించి, కేక్ కట్ చేపించన బీజేపీ నాయకులు, అభిమానులు.ఈ సందర్బంగా దివిటిపల్లి గ్రామ వాసి బుంగ జ్యోతి రమణ (ఎం ఏ జెర్నలిజం, వరంగల్ కాంటెస్టెడ్ ఎం పి ) 100 మంది దివిటిపల్లి గ్రామస్తులు బిజెపి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.అనంతరం 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం,వర్ధన్నపేట మండల అధ్యక్షురాలు శ్రీమతి కొండేటి అనిత, సత్యం,కౌన్సిల్ మెంబర్ మైస రాము,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజు,సీనియర్ నాయకులు బొంపల్లి దేవేందర్రావు,వడ్లకొండ మణిదీప్,తేజ నాయక్, ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, ఐత రవి,మల్లెపాక అనిల్, ఎంపీ అనిల్, గిరిప్రసాద్ కొండేటి బాబు, కొండేటి శివ, వినోద్,యాకూబ్,దేవేందర్, బాబురావు,సోమిరెడ్డి, మహంత్, రాకేష్,ఆకోజు సాంబయ్య, అజయ్ సంపత్,రాజు, అశోక్,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితా ల్లో ప్రభంజనం సృష్టించి న సిర్పూర్(టి) సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు



**సిర్పూర్ టౌన్ :మే 1,**
– కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు పదో తరగతి ఫలితాలో ప్రభంజనం సృష్టించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఫలితాలో ప్రతిభ కనబరిచి మండల టాపర్లుగా నిలిచారు. సిర్పూర్(టి)సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి లో విద్యాభ్యాసిస్తున్న రెబ్బెన గ్రామము బెజ్జూర్ మండలానికి చెందిన వై అనూష 600 గాను 582 మార్కులు సాధించి మండల్ టాపర్ గా నిలవగా, సిర్పూర్(టి) రైల్వే స్టేషన్ కాలనీకి చెందిన ఇగరపు ప్రశాంత్ – ప్రభావతి దంపతుల కుమార్తె ప్రవళిక 547 మార్కులు సాధించి మండల్ సెకండ్ టాపర్ గా నిలిచింది. ఉత్తమ ప్ర తిభ కనబరిచి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థినులు అనూష,ప్రవళిక ను వారికి సహ కరి ంచిన ఉపాధ్యా యులను ప్రిన్సిపల్ శారద,మండల విద్యాధికారి వేణుగోపాల్ అభినందించారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పై సాలూరు టౌన్ లో సెమినార్



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే1,** వక్ఫ్ బోర్డు సవరణ అనేది బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వక్ఫ్ బోర్డు ఆస్తులు విద్య,వైద్యం,స్కాలర్ షిప్ వంటి వాటికి,మైనారిటీల అభివృద్ధి కి ఉపయోగ పడుతుందని తెలిపారు.వక్ఫ్ బిల్ గురించి సెమినార్ , వక్తలు పార్వతీపురం జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు , బీజేపీ స్టేట్ అధికార ప్రతినిధి పూడి తిరుపతి రావు , ఉత్తరాంధ్ర వక్ఫ్ సవరణ బిల్ ఇంచార్జ్ షేక్ నూర్ భాషా షరీఫ్ , బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతాడ మోహనరావు పాల్గొనడం జరిగింది. నియోజక వర్గ ఇన్చార్జి గొర్లె భానోజీ రావు ,పేర్ల విశ్వేశ్వర రావు,వానపల్లి మురళీ తదితరులు పాల్గొన్నారు.

# మిలీనియం హాల్‌లో ఘనంగా కార్మిక హక్కుల దినోత్సవం

**పెద్దపల్లి జిల్లా : మే 1,** విజిలెన్స్, సమగ్రత, నైతిక పాలనను ప్రోత్సహించ డానికి, విజిలెన్స్ విభాగం మే డే ఈడీసీ మిలీనియం హాల్‌లో ఉదయం 9:30 గంటలకు కాంట్రాక్ట్ కార్మికుల కోసం కార్మిక హక్కుల దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించింది.




ఈ కార్యక్రమానికి సుధాకర్, భోగరాజు, ఏజీఎ మ్ (విజిలెన్స్) అధ్యక్షత వహించారు. బినోయ్ జోస్ ( ఏజీఎమ్ – ప్రాజెక్ట్ నిర్మాణం), శ్రీ కె. లింగయ్య (ఏజీఎమ్ – ఆపరేషన్స్), శ్రీ టి. శ్రీనివాస్ (ఏజీఎమ్ సి హెచ్ పి), శ్రీ విజయ్ కుమార్ (ఏజీఎమ్ – టీఎండి), శ%శ్రీ% ఆదేశ్ కుమార్ పాండే (సీనియర్ మేనేజర్ – ఎచ్ ఆర్), శ్రీ దీపక్ కుమార్ పాఠక్ (సీనియర్ మేనేజర్ – ఎచ్ ఆర్), అభిషేక్ కుమార్ (డ్రై. మేనేజర్ – ఎచ్ ఆర్) వంటి అనేక మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు.శ్రీ ఆదేశ్ కుమార్ పాండే స్వాగత ప్రసంగంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం సుధాకర్ భోగరాజు అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేశారు. కార్మిక హక్కుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను, కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను పరిరక్షించడం యొక్క ప్రాముఖ్యతను వారికి అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కుల గురించి అవగాహనను వ్యాప్తి చేయడాన్ని ఆయన నొక్కి చెప్పారు.కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగుల రాష్ట్ర బీమా, ప్రసూతి ప్రయోజనాలు, సమాన వేతనం, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలకమైన కార్మిక చట్టాలను హైలైట్ చేస్తూ దీపక్ కుమార్ పాఠక్ సమగ్రమైన, సమాచారాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన కాంట్రాక్ట్ కార్మికులందరూ ఉత్సాహంగా పాల్గొన్నందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కార్మికుల శ్రమను గుర్తిద్దాం హక్కుల కోసం పోరాడుదాం

**ఓదెల:మే 1,** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పలు గ్రామాలలో మే డే సందర్భంగా హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుందని, ప్రతి కార్మిక వాడల్లోనూ ఎంతో ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. ఓదెలు మండల కేంద్రంలో కనగర్తి, మడక, కొలనుర్, మరియు ఊరు ఊర వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఎర్రజెండా ఎగరవేసిన సిపిఐ యువ నేత జిల్లా కార్యవర్గ సభ్యులు ఓదెల మండల కార్యదర్శి కోడెం స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుందని అన్నారు. ఆధునిక టెక్నాలజీ యుగంలో చాలా మంది కార్మికుల చేత చేయించుకోవాల్సిన పనులను సాంకేతికత సహాయంతో చేయించుకుంటున్నారు. అయితే ఎంత టెక్నాలజీ ఉన్నా ఎవరు చేయాల్సిన పనులు వారు



చేయాల్సిందే. నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, సెంట్రింగ్, ఫాల్ సీలింగ్, పెయింటర్, టైల్స్ ఫిట్టింగ్ చేసేవారి పాత్ర కీలకం అన్నారు.
మనం ఎంత అభివృద్ధి చెందినా కార్మికులను ఎప్పుడూ చిన్నచూపు చూడకూడదు.టెక్నాలజీతో పనులు వేగంగా చేసుకోవచ్చు కానీ కార్మికులు శ్రమతో చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయి. కార్మికులు ఎవరికి వారు అప్డేట్ అయ్యి ఇతర పనులకు వెళ్తే నిత్యం అవసరం అయ్యే ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మేస్త్రీ, పెయింటర్ వంటి పనులపై తీవ్ర ప్రభావం పడుతుంది అన్నారు. ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్, గ్రాసరీ, కొరియర్ డెలివరీ బాయ్స్ ఎవరి స్థాయిలో వారు దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు. అందువల్లే మన పనులు అనుకున్న సమయానికి పూర్తవుతున్నాయన్న విషయం గుర్తుంచుకోవాలి. మేడే స్ఫూర్తిగా కార్మికులు హక్కులో కోసం నిరంతరం పోరాడుదాం అని స్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల గ్రామ శాఖ కార్యదర్శి, సూత్రాల స్వామి, ఓదెల మండల కార్యవర్గ సభ్యులు, రామడుగు వెంకటేష్, హరిపురం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మల సదయ్య, కొల్లూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా ఎరుపెక్కిన నర్సంపేట గడ్డ

**-చికాగో అమరవీరుల త్యాగాలతో ఎగుర వేసిన పోరాట పతాకాన్ని ఎత్తి పడదాం**
**-ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం**

**నర్సంపేట నియోజకవర్గం: 1 మే**
వరంగల్ జిల్లా,నర్సంపేట నియోజకవర్గంలో ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో 139వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎర్రజెండాలు ఎగరవేసి చికాగో అమరవీరులకు నివాళులు అర్పించారు.పట్టణ కేంద్రంలో కాలు గజ్జె-డబ్బు చప్పులతో కామ్రేడ్ల ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి మోడెమ్ మల్లేష్ మాట్లాడుతూ:అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు సమగ్రమైన చట్టం లేక కనీస సౌకర్యాలు లేక కార్మికులు నిరంతరం శ్రమ దోపిడీకి గురవుతున్నారాని, పాలక వర్గాలు సైతం కార్మికుల కష్టాలను గురించి ఆలోచించకుండా పెట్టుబడిదారీ వర్గాలకు బహుళ జాతి కంపెనీలకు దాసోహం అంటూకార్మిక వర్గ శ్రమను కారుచౌకగా దోచిపెట్టడానికి అనేక సంవత్సరాలుగా




కార్మికవర్గం పోరాడి సాధించుకున్న నలభై నాలుగు రకాలకార్మిక చట్టాలను నాలుగు కొడులుగా మార్చివేసి కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేసిందని, బిజెపి సర్కార్ ఆపరేషన్ మధ్యపారతంలోని ఆదివాసీలపైన దాడులు దౌర్జన్యాలకు కోరుకుంటూ ఆదివాసుల జీవితాలను విధ్వంసం చేస్తూ అటవీ ప్రాంతంలో ఉండబడిన ఖనిజ సంపదలను కార్పొరేట్ శక్తులకు సామ్రాజ్యవాదులకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కొనసాగిస్తూ ఆదివాసీలను అతి క్రోరంగా హింసిస్తూ హత్య చేయడం జరుగుతుందని, కావున వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కాగారును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మే 1వ తేదీన 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం చికాగో కార్మిక అమరవీరులు తమ సాహసాలతో త్యాగాలతో ఎగుర వేసిన పోరాట పతాకాన్ని ఎత్తి పడుతూ, కార్మిక హక్కులపై ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థల దాడులను పాలకవర్గాల దాడులను ప్రతి ఘతీద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు ఎల్లన్న, రామ్ చందర్, అశోక్, యాకన్న, శ్రీను, మల్లయ్య, జనార్ధన్, రమేష్, శీను, పోషాలు, పుల్లన్న, లక్ష్మన్న, చందర్, రాజేందర్, రవి, బాబు, రవి, రాజు, స్వామి, బద్రు, పరమేష్, వీరన్న రాజు, రవి, రమేష్, లింగన్న, చంద్రమౌళి, బాబు, రాములు, కిషన్, దేవన్న, యాకయ్య, రాధిక, రాజ్ కుమార్ సతీష్, గణేష్, రహీం, చిరంజీవి, శ్రీనివాస్, బాబన్న, రమేష్ బాలరాజు, కళ్లెపు ప్రసాద్, రంజిత్, రాజు, సూరయ్య, సాంబయ్య, పూల్ సింగ్, చింత దేవేందర్, రంజిత్ కుమార్, అనిల్ కుమార్, ప్రశాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమను గౌరవిద్దాం కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం



**వరంగల్ జిల్లా: మే. 01.** :వరంగల్ నగరంలోని కరీమాబాద్ ఏరియాలో 32వ డివిజన్ ఉర్సు గుట్ట పాత బీరన్నకుంట, కొత్త బీరన్నకుంట ప్రభుత్వ పాఠశాల 40 వ డివిజన్ నాన్ మీయ తోట, డీకే నగర్ మల్లు స్వరాజ్యం నగర్ పలు ప్రాంతాలలో మేడే జెండాలు ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామన్నపేట కరీమాబాద్ ఏరియా కార్యదర్శి సింగారపు బాబు పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. చికాగో నగరంలో రోజుకు 12 గంటల నుండి 18 గంటల వరకు కార్మికులతో పని చేయించుకునేవారు హే మార్కెట్ నందు, రోజుకు 8 గంటల పని దినం కల్పించాలని వేలాదిమంది కార్మికులు కలిసి ప్రదర్శన నిర్వహించడం జరిగినది. ఈ ప్రదర్శన ఉద్రిక్తంగా మారి వీరోచిత పోరాటంలో వేలాదిమంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ఆనాడు కార్మికుల పోరాటానికి గుర్తుగా ఎర్రజెండా వెలిసింది, ఆరోజున మనమందరము మేడే జరుపుకుంటున్నాము. అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు రావడం జరిగినది ఈ లేబర్ కోడ్ వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, లేని పక్షాన ఆందోళన తీవ్రతరం చేయడం జరుగుతుంది. అలాగే బిజెపి ప్రభుత్వం మతతత్వ విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. ఇప్పటికైనా బిజెపి వైఖరి మార్చుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ.. లేని పక్షాన ప్రజలందరూ ఏకమై బిజెపి మెడలు వంచి గద్దె దించేదాకా ప్రజలందరూ ఐక్యంగా పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, అప్పాజీ వాణి, మూడేడ్ల ఉపేందర్, కరీమాబాద్ ఏరియా కమిటీ సభ్యులు చీర కవిత, ఎండి అబ్బు, ఎండి ఆలం, మేకల అరుణ,ఎండి జహానా, ఎండి జుబేదా మాదాసు దివ్య, ఎండి జహీర్, ఎండి రంజాన్, ఎండి సూరయ్య, ఎండి మాశు బీ, మేకల సరిత, బోరగాని రమ్య, మాచర్ల ఎల్లమ్మ,ఎండి ఇర్ఫాన్, లక్ష్మి, జీవన్ ఎండి నాజర్, చిమ్మని భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**– సిఐటియు, సిపిఎంల అధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

**గార్ల: మే 1,** :కేంద్రం లో ప్రధాని మోడీ ప్రభుత్వం అక్రమంగా తీసుక వచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టా లను తక్షణమే రద్దు చేస్తూ బిల్లు పాస్ చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్,సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. సిఐటియు,సిపిఎం అధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుక లను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా పట్టణ పురవీధులలో నాయకులు,కార్మికులు ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరల ను ధరించి భారీ ప్రదర్శన నిర్వహిం చి,పలు సెంటర్ లలో ఎర్రజెండాలను ఎగురవేశారు.అనంతరం నెహ్రూ సెంటర్ లో జరిగిన ముగింపు లో వారు మాట్లాడుతూ 1886లో అమెరికా దేశంలో ని చికాగో నగరం లో అక్కడి కార్మిక వర్గం ఎనిమిది గంటల పని దినాలు కావాలని,ఇతర హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేసిన వీరోచిత పోరాటం అప్పటి యజమానులు, పెట్టుబడిదారుల ను కంటికి నిద్ర లేకుండా చేసిందని గుర్తు చేశారు .ఈ పోరాటం పైన యజమానులు ప్రభుత్వ తుపాకులను ఎక్కుపెట్టి అనేక మంది కార్మికులను బలి తీసుకున్న వెనకడుగు వేయ లేదని చెప్పారు.అలాంటి మహత్తర పోరాట స్ఫూర్తిని నింపిందనే మేడే అన్నారు.1917 లో సోవియట్ యూనియన్ లో విప్లవం జయప్రదమై కమ్యూనిస్టు లు అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా ఎనిమిది గంటల పని విధానం అమలులో కి వచ్చిందని అన్నారు.అలాంటి పోరాట చరిత్ర కలిగిన కార్మికుల ను నష్ట పెట్టే విధంగా 29 కార్మిక చట్టాలను మార్చి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసిందని ఆవేదన వెలిబుచ్చారు.కార్మిక హక్కుల ను మార్చి బానిసలు గా మార్చాలని చూస్తే ప్రభుత్వాలపై కార్మిక వర్గం ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు.పని గంటలు తగ్గించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మికులు సిద్ధం కావాలని ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ యునైటెడ్ మెడికల్ %డ% హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బైరపాక శ్రీనివాస్, నాయకులు కె.ఈశ్వర్ లింగం, యం.సుందర్ కుమార్, వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్,బి.అప్పిరెడ్డి, ఎల్లయ్య, ఎ.రామకృ ష్ణ,నాగరాజు, రామకృష్ణ, మోహన్, సుజాత, ఉమావతి,సత్యం, మౌలానా, నరసింహారావు,మల్లయ్య మేస్త్రి లు,అసంఘటిత రంగాల కార్మికులు, హెల్త్ సిబ్బంది,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే డే వేడుకలలో పాల్గొని జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు



**గుర్రంపోడు :మే 1** :గుర్రంపోడు మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం తరపున మెయిన్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలియజేసిన నాగులవంచ తిరుపతిరావు.
ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర రావు,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న,మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి,నాగులవంచ నాగేశ్వరరావు,కామల్ల రాములు, షేక్ సిరాజు,మాజీ సర్పంచ్ సల్వాది నగేష్,సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్,కునూరు సైదిరెడ్డి,వేముల యాదయ్య,రామారావు,వనమాల మహేందర్,మేడి లింగయ్య,కుందారపు యాదగిరి,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ మండలం కేంద్రంలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు



**బెజ్జూర్:మే 01,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేడే కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని కార్మికుల యూనియన్ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరి ంచారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉండి పోరాడితే సాధించనిది ఏది లేదని వారు అన్నారు. కార్మికులందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా పంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం



**మహేశ్వరం : మే 01:** మహేశ్వరం మండల పరిధిలోని మన్సాన్ పల్లి గ్రా మంలో మేడే సంధర్భంగా గ్రామ పంచాయతి సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్ర మ ంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ రమేష్, ఉప సర్ప ంచ్ బి. నర్సింహా యాదవ్, ఎస్. యాదయ్య, ఎ. గణేష్, పంచాయతీ సెక్రటరీ జావిద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వికలాంగుని ఆవేదన



**కౌటాల :మే 01**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని గోండాయి పేట్ గ్రామ నివాసి పులి మాణిక్ అనే వ్యక్తి వికలాంగుడు. ఇతనికి ఎలాంటి స్థిర -చర ఆస్తులు కనీసం ఇళ్ళు కూడా లేదు.ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం ఎదురు చూస్తున్న నిరుపేదలకి నిరాశ ఎదురు వుతున్నది. కమిటీల పేరట మోసం చేస్తూ వారి అనుచరుల పేర్లు ఎంపిక చేసుకుంటూ నిరు పేదలకు అన్యాయం చేస్తున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామంలో విచారణ జరిపి అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ, ఇందిరమ్మ కమిటీ ఎంపిక జాబితాలో తన పేరు లేదని,తను వికలాంగున్ని కావున అధికారులు పరిశీలన చేసి ఇల్లు మంజూరు చేయాలని వేడుకొంటున్నాడు. కార్యదర్శిని చరవాణి ద్వారా విషయం తెలియజేయగా వెంటనే వారు సానుకూలంగా స్పందించి, వికలాంగునికి ఇల్లు మంజురుకు సహకరిస్తానని అన్నారు.

## ఘనంగా ప్రపంచకార్మికుల దినోత్సవ వేడుకలు

**ఉపాధి హామీ కార్మికులతో కలిసి మేడే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్**



**బెజ్జూర్:మే 01 :**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో నేడు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కార్మి కుల తో,మేటిలతో మాట్లాడుతూ పని ప్రదేశంలో ఖచ్చితంగా మాస్టర్ అందుబాటులో ఉంచాలని,కార్మికులకు టెంటు,మంచినీళ్ల సౌకర్యం కల్పించాలని,ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా ఉపాధి హామీ కార్మికులతో కలసి కట్ చేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తేలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టీ ఏ రవీందర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి తుకారం,మెటీలు రంగు సురేష్ గౌడ్,గుమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వయసుకు తగ్గ బరువు, ఎత్తుకు తగ్గ బరువు ఆరోగ్యం




**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి : మే 1, :**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో అంగన్వాడి 2 వ కేంద్రం నందు పిల్లలు పుట్టిన తర్వాత వారి వయసుకు తగ్గట్టు బరువు, బరువు తగ్గట్టుగా హైటు ఉండాలని, అలా ఉండాలి అంటే పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని వి.ఎచ్, ఎస్, ఎన్, డి, కార్యక్రమం నిర్వహించారు.పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వాళ్లు హెల్తీగా ఉంటారని, దృఢత్వంతో ఉంటూ శారీరకంగా పెరుగుతారని,అందుకని వారికి తగినంత పౌష్టికాహారం అందించాలని సూపర్వైజర్ వసంత లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వీరజ్యోతి, నాగమ్మ, పద్మ,హెల్పర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు సైదమ్మ, తల్లి -తండ్రులు, పిల్లలు తదితరులు. పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు పోరాడుదాం

**జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు,సిఐటియు మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా**



**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి : మే 01,** గురువారం సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మఠంపల్లి మండల కేంద్రంలో.వివిధ కార్మికులతో కలిసి మేడే ను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ .అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని, అనేకమంది కార్మికులు రక్తం చిందించారని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారని,ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్షా దినంగా పాటిస్తూ ఉన్నారని తెలిపారు.నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని,కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని తెలిపారు. మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సి.పి.ఎం. సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి.మండల కమిటీ సభ్యులు కే వెంకట్ రెడ్డి. పొడిచెట్టి రాము కె.కోటయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య సైదా నాయక్, మధ్యాహ్నం భోజనం మండల అధ్యక్షురాలు శాంతకుమారి, దేవదానం, గురువారెడ్డి, లచ్చు నాయక్, మైసయ్య,మల్లేష్, కుమారి, లారీ యూనియన్ మండల అధ్యక్షులు దగ్గుపాటి మహేష్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

**ఆదిలాబాద్ : మే 1,** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని 170 కాలనీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే, ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కుంటాల రాములు హాజరై ఎర్రజెండా ను ఎగురవేశారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కామ్రేడ్ కుంటాల రాములు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు కార్మికులు మేడే ఉత్సవాలు జరుపుకుంటున్నారని, కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి 8 గంటల పని దినాన్ని సాధించారని అన్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపి ప్రభుత్వం దేశంలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయలేదని అన్నారు. కార్మికులు పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించు కోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాందాస్, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులంతా కలిసి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- 86 వేలు బాధ్యత కుటుంబానికి అందజేసిన ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి**



**చెన్నారావుపేట: 1 మే :**
వరంగల్ జిల్లా, చెన్నా రావుపేట మండ లం,ఉ ప్పరపల్లి గ్రామానికి చెందిన గుల్లపల్లి అశోక్ ఇటీవల కాలంలో అనారో గ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడానికి గ్రామ ప్రజల సహకారంతో వాట్సప్ గ్రూప్ ద్వారా సేకరించిన 86 వేల రూపాయలను గురువారం గ్రామ ప్రజలతో కలిసి అందజేసిన ఉప్పరపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, పులి దేవేందర్. మృతుడి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి గ్రామ ప్రజలందరూ మీకు ఎల్లవేళలా తోడుంటారని తెలిపారు.గ్రామంలోని ప్రతి ఇంటి కష్ట సుఖాలను గ్రామ ప్రజలందరూ ఎల్లవేళలా పంచుకుంటూ ఒకరికొకరు సహాయపడుతూ ఐక్యమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, దొమ్మటి కార్తీక్, గుల్లపల్లి రమేష్, ఉద్యమకారుడు ఊడుగుల సాంబయ్య, గుల్లపల్లి విజేందర్, ఆకుల సుమన్, గుల్లపల్లి నాగరాజు, గుల్లపల్లి మధు, గుల్లపల్లి శ్రీకాంత్, గుల్లపల్లి రాములు, గునిగంటి రమేష్ పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితా ల్లో ప్రభంజనం సృష్టించి న కాగజ్నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర 1 పాఠశాల

**అత్యధిక మార్కులు సాధించిన యశ్వంత్, కౌశిక్,కళ్యాణ్,**
**సాయి చరణ్, మనోజ్, రామ్ చరణ్ రెడ్డి**
**ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను,వారికి సహకరించిన**
**ఉపాధ్యాయులను అభినందించిన ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ**



**సిర్పూర్ కాగజ్ నగర్: మే 1,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గం సిర్పూర్ కాగజ్ నగర్ మండలంలోని చింతగూడ బలగాలలో ఉన్న తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థ కాగజ్ నగర్ బాలురు - 1 విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో బంజనం సృష్టించారు.అత్యధిక మార్కులు సాధించిన,బి. జశ్వంత్ - 553/600,పి.కౌశిక్ కళ్యాణ్ - 550 /6 00.పి. సాయి చరణ్ -545/ 600.యం. రామ్ చరణ్ రెడ్డి -541 /600.డి.మనోజ్ -520/600 ఏ వన్ గ్రేట్ లో అత్యధిక మార్కులు సృష్టించి,విజయం సాధించారు.అంతేగాకుండా ఏ 2 గ్రేడ్ 6గురు విద్యార్థులు,బి1లో 13 మందివిద్యార్థులు,బి2లో 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 94 % ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కే.రోమి ప్రతిభ తెలియ జేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ మాట్లాడుతూ!ఉత్తమ ఫలితాలు కనబర్చిన విద్యార్థులను వారికి సహకరించిన ఉపాధ్యాయు లను పాఠశాల ప్రిన్సిపాల్, కె. రోమి ప్రతిభ అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ, ఉపాధ్యాయులు,పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మసీదుకు విరాళం అందించిన బిఆర్ఎస్ నాయకులు



**గుర్రంపోడు: మే 1,**
:గుర్రంపోడు మండలం కట్ట వారిగూడెం గ్రామం మసీదు మోల్సాబ్ కు మసీద్ వద్ద నిర్మిస్తున్న ఇంటి నిర్మాణానికి గుర్రంపోడు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు, నాగులవంచ నాగేశ్వరరావు, ఎర్ర మాద ఉపేందర్ రెడ్డి, గురువారం నాడు ఆర్థిక సాయం అందించారు. అనంతరం గ్రామస్తులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామల్ల రాములు, మౌలానా, ఫరీద్, సిరాజ్, తాజుద్దీన్, జునేద్, నిరంజన్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో గుర్రంపోడు కేజీబీవీ100% ఉత్తీర్ణత

**464 మార్కులతో టాపర్ టి.గౌతమి**
**పత్రికా సమావేశంలో తెలిపిన స్పెషల్ ఆఫీసర్ డి.విజయశ్రీ**



**గుర్రంపోడు: మే1,**
:నల్లగొండ జిల్లా గుర్రంపోడులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) పదవ తరగతి పరీక్షల్లో మరోసారి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 21 మంది విద్యార్థులు హాజర్ అవ్వగా అందరూ ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ విజయంతో పాఠశాల 100 శాతం ఫలితాలతో ప్రఖ్యాతి పొందింది. ఈ విజయంలో టి. గౌతమి అనే విద్యార్థిని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె 600 మార్కులలో 464 మార్కులు సాధించి తరగతిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఇంచార్జ్ డి. విజయశ్రీ మీడియాతో మాట్లాడుతూ..ఈ ఫలితాలు విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల పట్టుదలకూ, పాఠశాల వాతావరణానికి ప్రతిబింబం అని అన్నారు. విద్యార్థులందరికీ వ్యక్తిగత శ్రద్ధ చూపడం, ప్రత్యేక తరగతులు నిర్వహించడం వల్లే ఈ స్థాయిలో విజయం సాధ్యమైందని ఆమె వివరించారు. అభివృద్ధి చెందుతున్న గ్రామీణ విద్యా వ్యవస్థలో కేజీబీవీ పాఠశాలలు అమ్మాయిల విద్యను ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ విజయంతో పాఠశాలలో ఆనందం నెలకొనింది. విజయవంతమైన విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలు

**కార్పొరేటర్ పల్లం పద్మ రవి**



**వరంగల్ జిల్లా: మే 01** :వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ - రవి, స్థానిక డివిజన్ లోని బి ఆర్ నగర్ లో తాపీ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండాని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భవన నిర్మాణం కార్మికులకు తాపీ మేస్త్రి లకి మే డే శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో తాపీ సంఘం నాయకులు గీరబోయిన రాములు, గోదారి, శీను, కొండయ్య, ఎల్లయ్య, దుర్గయ్య, శ్రీను, సురేష్, రాజు, మధు, సంపత్, చంద్రయ్య, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కురక్షణ చట్టం 2005 చింతలపాలెం మండల నూతన అధ్యక్షులుగా అమరవరపు రాజేష్

**నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**సూర్యాపేట జిల్లా, చింతలపాలెం : మే1,** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 చింతలపాలెం మండల అధ్యక్షులుగా అమరవరపు రాజేష్ ను మండల అధ్యక్షులుగా ఎన్నిక చేయడం జరిగింది. ఎన్నిక అనంతరం నియామక పత్రం అందించడం జరిగింది .ఈ మేరకు సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ మాట్లాడుతూ....సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ. అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శుభవార్త చెప్పిన లావణ్య త్రిపాఠి.. బుల్లి మెగా హీరో రాబోతున్నాడు



హీరోయిన్ లావణ్య త్రిపాఠి మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ఇద్దరి కలిసి రెండు సినిమాల్లో నటించారు. మిస్టర్, అంతరిక్షం సినిమాల్లో వీరిద్దరు జంటగా కనిపించారు. ఆ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. లావణ్య త్రిపాఠితో ప్రేమాయణం సాగించిన వరుణ్ తేజ్.. తమ ప్రేమను పెళ్లి వరకు తీసుకువెళ్లాడు. వీరి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించడంతో..మెగా ఇంట్లో పెళ్లి బాజాలు మోగాయి.నవంబర్ 1న ఇటలీలో వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠిల పెళ్లిని మెగా ఫ్యామిలీ ఇటలీలో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. పెళ్లి తరువాత వరుణ్ తన సినిమాలతో బిజీగా మారాడు. వరుణ్ ప్రస్తుతం మట్కా అనే సినిమాలో నటిస్తున్నాడు. ఇక లావణ్య త్రిపాఠి పెళ్లి తరువాత చాలా సెలక్టివ్‌గా సినిమాలు చేస్తోంది. ఆమె ఇటీవలే మిస్ పర్ఫెక్ట్ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ తర్వాత మరో సినిమాను ఇప్పటి వరకు ప్రకటించలేదు. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉన్న లావణ్య తన పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది.ఇదిలా ఉంటే లావణ్య త్రిపాఠి తల్లి కాబోతుందంటూ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా ఫ్యామిలీలోకి మరో వారసుడు రాబోతున్నారంట. నాగబాబు కోడలు, హీరో వరుణ్ తేజ్ భార్య లావణ్య త్రిపాఠీ తల్లికాబోతుంది అంటూ ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. లావణ్య త్రిపాఠి తన తల్లితో ఈ శుభవార్త చెప్పినట్లు జనాలు నెట్టింట చర్చించుకుంటున్నారు. దీంతో మెగా ఫ్యామిలీ సంతోషంలో మునిగి తేలుతున్నారని ఈ విషయాన్ని బయటకు రానివ్వకుండా ఉంచారని తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న మెగా పెడుతున్నారు.

# వామ్మో విజయ్ దేవరకొండ మళ్లీ మొదలుపెట్టాడుగా.. అన్న ఖాతాలో మరో హీరోయిన్



విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం "కింగ్డమ్" ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా ఉంది."కింగ్డమ్" ఒక యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని ఒక కొత్త అవతారంలో కనిపించనున్నారు. టీజర్‌లో ఆయన రగ్డ్ లుక్ మరియు ఇంటెన్స్ పాత్ర ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో ఆయన "జెర్సీ" వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాన్ని తెరకెక్కించారు.కాబట్టి "కింగ్డమ్"పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.విజయ్ దేవరకొండ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సత్యదేవ్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాలోని సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే రొమాన్స్‌తో రెచ్చిపోయారు.బీచ్ ఒడ్డున ఇద్దరూ కూర్చొని ఉండగా.. విజయ్‌కి భాగ్యశ్రీ ముద్దు పెడుతుంది. 'ఆ వైట్ షర్ట్ తెలిసినట్లు అనిపిస్తే' అని చెప్పగా.. 'అయితే ఆపొద్దేమో' అంటూ ఘాడమైన లిప్ లాక్‌తో రెచ్చిపోయారు. ఈ ప్రోమో అభిమానులను ఆకట్టుకుంటోంది. రౌడీ హీరో సినిమా అంటే ఆమాత్రం ముద్దులు ఉండాల్సిందే అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మే 2న ఫుల్ సాంగ్‌ను విడుదల చేయబోతున్నారు.ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ నేపథ్య సంగీతం సినిమాపై అంచనాలను మరింత పెంచింది.ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం మరియు హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.ఈ సినిమా 1947 నుండి 1980ల మధ్య ఇండియా-శ్రీలంక సరిహద్దులో జరిగిన చారిత్రక సంఘటనల నేపథ్యంలో సాగుతుందని సమాచారం. విజయ్ దేవరకొండ శరణార్థుల కష్టాలను ఎదుర్కొంటూ ఒక నాయకుడిగా ఎలా ఎదుగుతాడు అనేది కథాంశంగా ఉండవచ్చని తెలుస్తోంది.ఈ సినిమా టీజర్‌కు మంచి స్పందన లభించింది.తెలుగులో జూనియర్ ఎన్టీఆర్, తమిళంలో సూర్య మరియు హిందీలో రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందించడం విశేషం.ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలయ్యే అవకాశం ఉందని కూడా వార్తలు వినిపిస్తున్నాయి.మొత్తానికి, విజయ్ దేవరకొండ "కింగ్డమ్"తో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సినిమా యాక్షన్ మరియు ఎమోషన్స్ కలగలిపిన ఒక పవర్ఫుల్ చిత్రంగా ఉండబోతుందని అంచనా వేయవచ్చు. "కింగ్డమ్" మే 30, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# సూర్య 'రెట్రో' మూవీ రివ్యూ.. అదొక్కటే పెద్ద మైనస్




హీరోలకు హిట్స్ అండ్ ఫ్లాప్స్ అనేవి సర్వ సాధారణం. ఫ్లాప్ వచ్చినప్పుడు డీలా పడడం, హిట్ వచ్చినప్పుడు పొంగిపోవడం అనేది హీరోల జీవితాల్లో కామన్‌గా జరిగేదే. అయితే ఓ హీరో 13 ఏళ్లుగా వరుసగా ఫ్లాప్స్‌ను చవి చూస్తూనే ఉన్నాడు. ఆ హీరో మరెవరో కాదు.. తమిళ స్టార్ హీరో సూర్య. గత కొంతకాలం సరైన హిట్ లేక సతమతం అవుతున్నారు. తాజాగా సూర్య నటించిన చిత్రం రెట్రో. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బుట్టబొమ్మ పూజా హెగ్డె హీరోయిన్‌గా నటించింది. భారీ అంచనాల మధ్య గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా ఎలా ఉందో ఈ సమీక్ష ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

కథజిమొదటి నుంచి గ్యాంగ్ స్టార్‌గా ఉన్న వ్యక్తి పలు కారణాలతో ఆ పనిని వదిలివేయాలని భావిస్తుంటాడు. అయితే అనుకోని పరిస్థితుల కారణంగా మళ్లీ గ్యాంగ్ స్టార్‌గా మారాల్సి వస్తుంది. అయితే ఆ సమయంలో అతనకు ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి.. వాటిని ఎలా ఎదుర్కొన్నాడనే సినిమా కథ.కథ సింపుల్‌గానే ఉన్నప్పటికీ,కథనం మాత్రం డిఫరెంట్‌గా ఉంది. దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు స్క్రీన్ ప్లేతో అదరగొట్టాడు. నాన్ లీనియర్ స్క్రీన్ ప్లే ని వాడుతూ పార్లల్ గా యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కించిన విధానం బాగుంది. ఒకేసారి రెండు సూర్య క్యారెక్టర్‌లకు సంబంధించిన సీన్లను చూపించాడు దర్శకుడు.దర్శకుడు ఆ పాత్రను డిజైన్ చేసిన విధానం కూడా రొటీన్ సినిమాల కంటే భిన్నంగా ఉంది.యాక్షన్ ఎపిసోడ్స్ ని చాలా స్టైలిష్ గా డిజైన్ చేశారు.అయితే కమర్షియల్ ఎలిమెంట్స్ పెద్దగా అయితే కనిపించవు.

ఇక ఆర్టిస్టుల పర్ఫామెన్స్ విషయానికి వస్తే సూర్య మరోసారి తన నటనతో అదరగొట్టాడు. సినిమాను తన భూజాలపై మోశాడు సూర్య. తన క్యారెక్టర్ లో ఒదిగిపోయి నటించాడు.సూర్య ఇప్పటివరకు చేసిన క్యారెక్టర్లన్నింటిలో ఇదొక డిఫరెంట్ క్యారెక్టర్ గా నిలిచిపోతుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. పూజా హెగ్డే పర్ఫామెన్స్ ఈ సినిమాకి కొంతవరకు ప్లస్ అయింది. ఈ సినిమాలో ఆమె పాత్రకి పర్ఫామెన్స్ చేసే స్కోప్ దక్కింది. ప్రకాష్ రాజ్,జోజ్ జార్జ్ ,నాజర్ వంటి సీనియర్ నటులు ఆకట్టుకున్నారు.ఇక మిగతా ఆర్టిస్టులందరు వాళ్ళ పాత్రల పరిధి మేరకు నటించారు.

# ఆచార్య, భోళా శంకర్ సినిమాల కంటే ఘోరమైన సినిమా బాసూ




ఇటీవల కాలంలో సినిమా స్థాయి పెరిగింది. ఇండియన్ సినిమాలు సైతం అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతు న్నాయి. అయితే కొన్ని సినిమాల్లో కంటెంట్ లేకపోయినప్పటికీ భారీగా నిర్మించి చేతులు కాల్చుకుంటున్నారు.భారీ బడ్జెట్‌తో నిర్మించబడి, అంచనాలకు తగ్గకుండా వసూళ్లు చేయలేకపోయిన సినిమాలు చాలానే ఉన్నాయి. శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు 2' సినిమా భారీ బడ్జెట్‌తో నిర్మించబడింది. అయితే, అంచనాలకు తగ్గకుండా వసూళ్లు చేయలేకపోయింది.కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన 'కంగువా' సినిమా కూడా భారీ బడ్జెట్‌తో నిర్మించబడింది. అయితే, బాక్సాఫీస్ వద్ద విఫలమైంది.రామ్ చరణ్ తాజాగా నటించిన గేమ్ ఛేంజర్ సైతం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సినిమా రూ.250 కోట్లకుపైగానే నిర్మాతకు నష్టాలను మిగిల్చింది. అయితే బాలీవుడ్ చరిత్రలోనే 'బాంబే వెల్వెట్'సినిమా అతి పెద్ద బిగ్ డిజాస్టర్‌గా నిలిచింది.అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రణబీర్ కపూర్, అనుష్క శర్మ ,కరణ్ జోహార్ ప్రధాన పాత్రలలో నటించారుకై కై మీనన్, మనీష్ చౌదరి, వివన్ షా , సిద్ధార్థ బసు సహాయక పాత్రలలో కనిపిం చారు. ఈ చిత్రం 15 మే 2015న విడుదలైంది.చరిత్రకారుడు జ్ఞాన్ ప్రకాష్ రాసిన "ముంబై టేబుల్స్" పుస్తకం ఆధారంగా ఈ సినిమా రూపొందించబడింది.ఈ చిత్రం 1969లలో బొంబాయి నేపథ్యంలో సాగుతుంది. ఒక సాధారణ వ్యక్తి ఎలా గొప్ప వ్యక్తిగా ఎదగాలని కలలు కంటాడు, దాని కోసం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కుంటాడు అనేది కథాంశం. ఈ సినిమా విమర్శకుల నుండి మిశ్రమ సమీక్షలను అందుకుంది. దీంతో బాక్స్ ఆఫీస్ వద్ద భారీ నష్టాలను చవిచూసింది. రవీనా టాండన్, విక్కీ కౌశల్ గెస్ట్ రోల్స్ చేశారు. బాంబే వెల్వెట్ మూవీని రూ.115 కోట్లు పెట్టి తీస్తే, కేవలం రూ.43 కోట్లే వసూలు చేసింది.తొలుత ఈ సినిమాను అనురాగ్ కశ్యప్ జాన్ అబ్రహం, అమీర్ ఖాన్, షారుక్ ఖాన్‌తో తీయాలని ప్లాన్ చేశారు. కుదరకపోవడంతో రణబీర్ కపూర్‌తో సినిమాను పూర్తి చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. అయితే అమిత్ త్రివేది కంపోజ్ చేసిన పాటలకు మాత్రం మంచి పేరొచ్చింది.కథను అనేక పార్టులుగా తీయాలని చూడటం వల్లే బాంబే వెల్వెట్ ఫ్లాప్ అయిందని విశ్లేషకులు తేల్చేశారు. బాంబే వెల్వెట్ ఫ్లాప్ కావడంతో అనురాగ్ కశ్యప్ పక్కన పెట్టేశారు.

# నా బెస్ట్ ఫ్రెండ్, నా సర్వస్వం నువ్వే మై లవ్.. కోహ్లీ రొమాంటిక్ పోస్టు.. లైక్ చేసిన సమంత



టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ పెట్టిన ఓ రొమాంటిక్ పోస్టుకు సినీనటి సమంత లైక్ కొట్టింది. బాలీవుడ్ నటి అనుష్క శర్మ 37వ పుట్టినరోజు సందర్భంగా.. భర్త విరాట్ కోహ్లీ.. ఆమెకు రొమాంటిక్ పోస్టుతో శుభాకాంక్షలు తెలిపాడు. అయితో కోహ్లీ పోస్ట్‌ను సమంత లైక్ చేయడం విశేషం. బాలీవుడ్ నటి అనుష్క శర్మ పుట్టినరోజు ఈరోజు. ఈ క్రమంలో ఆమె భర్త, టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తన అధికారిక ఇన్ స్టా ఖాతాలో బర్త్ డే విషెస్ చెప్పాడు.మే 1న అనుష్క తన 37వ పుట్టిన రోజు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా కోహ్లీ ఓ పోస్ట్ చేశాడు. "నా బెస్ట్ ఫ్రెండ్, నా లైఫ్ పార్ట్‌నర్, నా సేఫ్ స్పేస్, నా బెస్ట్ హాఫ్, నా సర్వస్వం" అని ఇన్ స్టా వేదికగా పోస్ట్ పెట్టాడు. అయితే ఈ రొమాంటిక్ పోస్టును సినీనటి సమంత లైక్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.'మా జీవితాలకు నువ్వే దారి చూపే వెలుగువి. ప్రతి రోజూ నిన్ను ఎంతగానో ప్రేమిస్తాం. హ్యాపీ బర్త్ డే మై లవ్' అనే క్యాప్షన్ తో కోహ్లీ ఈ పోస్ట్ చేశాడు. అయితే ఈ పోస్టు కేవలం నిమిషాల్లోనే వైరల్ అయింది. ఈ పోస్టుకు పది నిమిషాల్లోనే 15 లక్షల లైక్స్ రావడం విశేషం. అందులో సమంత కూడా ఉంది.ఇక విరాట్ కోహ్లీతో వివాహం తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైంది అనుష్క శర్మ. ఆమె చివరిగా ఐదేళ్ల కిందట షారుక్ ఖాన్ తో జీరో మూవీలో నటించింది. మరోవైపు విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఐపీఎల్ లో బిజీగా ఉన్నాడు. ఆర్సీబీ తరపున ఆడుతున్న అతడు.. ఈ సీజన్ లో టాప్ ఫామ్ లో ఉన్నాడు. 443 రన్స్ తో దూసుకెళ్తున్నాడు. ప్రస్తుతం ఈ సీజన్ లో ఆరెంజ్ క్యాప్ రేసులో రెండో స్థానంలో ఉన్నాడు కోహ్లీ.

# కూతురు కన్నా తల్లే హాట్‌గా ఉందే



ఇటీవల కాలంలో బాగా పాపులర్ అయిన సెలబ్రిటీల్లో నటి సురేఖ వాణి కూడా ఒకరు. క్యారెకర్ట్ ఆర్టిస్ట్‌గా సినిమాల్లో నటించి సురేఖ వాణి మంచి గుర్తింపు తెచ్చుకున్నామె. అక్కగా, వదినగా, తల్లిగా తన నటనతో సురేఖ వాణి ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే ఈ మధ్య ఆమెకు పెద్దగా ఆఫర్లు రావడం లేదు. దీంతో ఆమె వెండితెర మీద కనిపించి చాలాకాలం అయింది.సురేఖ వాణికి యాక్టింగ్ చేసిన రాని గుర్తింపు సోషల్ మీడియా ద్వారా వచ్చింది. సురేఖ వాణి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. సినిమా విశేషాలతో పాటు, వ్యక్తిగత విషయాలను కూడా సురేఖ వాణి తన సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. కూతురు సుప్రితతో కలిసి సురేఖ వాణి చేసే హంగామా అంతా ఇంతా కాదు. అందం విషయంలో కూతురుతో పోటీ పడుతుందంటే ఆమె గ్లామర్‌ను ఏరకంగా మెయిన్‌టైన్ చేస్తుందో అర్థం చేసుకోవచ్చు.ఇక కూతురు సుప్రితతో కలిసి వైన్ తాగిన వీడియో కూడా ఆ మధ్య మీడియాలో వైరల్ అయింది. కబాలి సినిమా నిర్మాత కె.పి చౌదరికి సురేఖ వాణి బహిరంగానే ముద్దులు పెట్టడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఇదిలా ఉంటే తాజాగా సురేఖ వాణికి సంబంధించిన అరుదైన , ప్రైవేటు ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వయస్సు పెరిగే కొద్ది సురేఖ వాణి అందం పెరుగుతుందంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# విశ్వక్ సేన్ సినిమాకు నిర్మాతగా బీఆర్ఎస్ మాజీ మంత్రి తనయుడు



యంగ్ హీరో విశ్వక్ సేన్.. తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండానే ఇండస్ట్రీలోకి వచ్చి.. తనకంటూ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్నారు. 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో వెండితెరకు పరిచయమైన విశ్వక్.. ఆ తర్వాత ఫలక్ నామా దాస్ మూవీతో మంచి హిట్ అందుకున్నాడు. ఇక ఆ తర్వాత హిట్, పాగల్, అశోక వనంలో అర్జున కళ్యాణం, దాస్ కా దమ్కీ, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సహా పలు సినిమాలతో ప్రేక్షకుల్లో మాస్ ఆడియన్స్ లో క్రేజ్ తెచ్చుకోగలిగాడు.ఇక విశ్వక్ గత చిత్రం " లైలా " భారీ డిజాస్టర్ గా నిలిచింది. ఆ మూవీలో మొదటిసారి విశ్వక్ లేడీ గెటప్ లో కనిపించినా.. ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయాడు. సినిమాలో శృతి మించిన అశ్లీలత, 18ం డైలాగ్స్, వల్గారిటీ ఎక్కువగా ఉన్నాయని విపరీతంగా ట్రోల్ చేశారు. అంతే కాకుండా ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సైతం 30 ఇయర్స్ పృథ్వీ పలు వ్యాఖ్యలు చేయడంతో సినిమాని బ్యాన్ చేయాలంటూ పెద్దఎత్తున ట్వీట్స్ చేశారు. దాంతో వివాదాలు వద్దు అని.. క్షమించాలని మీడియా ఎదుట విశ్వక్ సారీ కూడా చెప్పారు. ఇక సినిమా విడుదల తర్వాత ఇకపై చేయబోయే సినిమాల విషయంలో జాగ్రత్తగా ఉంటానని నోట్ కూడా రిలీజ్ చేశారు.

# 'అతడు' రీరిలీజ్... మైండ్ బ్లోయింగ్ బిజినెస్



సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన అతడు సినిమాకు ఎన్ని సంవత్సరాలు గడిచినప్పటికీ అభిమానులు పెరుగుతున్నారేకానీ తరగడం లేదు. తరం మారుతున్నప్పటికీ కొత్తతరంలోని సినీ ప్రియులు కూడా ఈ సినిమాను బాగా ఇష్టపడుతున్నారు. స్టార్ మా టీవీలో ఈ సినిమాను 1500సార్లకు పైగా ప్రసారం చేశారు. ప్రసారం చేసిన ప్రతిసారీ మంచి టీఆర్పీ రేటింగ్ దక్కించుకుంటోంది. థియేటర్లలో విడుదలైన మొదటి వారం, పదిరోజులు ఈ సినిమా మీద పెద్దగా అంచనాలు లేవు. తర్వాత నుంచి అందరికీ నచ్చింది. ఆరోజుల్లోనే దాదాపు రూ.25 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. మహేష్ బాబు కెరీర్ లోనే ఈ సినిమాకు ప్రత్యేక స్థానం ఉంటుంది.తొలిరోజు టార్గెట్ రూ.10 కోట్లుఅటువంటి గొప్ప సినిమాను మళ్లీ రీరిలీజ్ చేస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో జయభేరి పతాకంపై మురళీమోహన్ నిర్మించారు. ఈ ఏడాది ఆగస్టు 9వ తేదీన మహేష్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అతడును ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు ప్రీరిలీజ్ థియేట్రికల్ వ్యాపారం రూ.3.50 కోట్లు జరిగి ఫిలింనగర్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. థియేటర్లలో ఎక్కువ రోజులు ఆడటంద్వారా అతడు సినిమా రూ.25 కోట్ల గ్రాస్ వసూలు చేస్తుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.10 కోట్ల గ్రాస్ వచ్చే అవకాశం ఉందంటున్నారు. సినిమా విడుదలకు ఇంకా మూడు నెలల సమయం ఉన్నప్పటికీ ఇప్పటికే థియేట్రికల్ వ్యాపారం జరుగుతుండటం గమనార్హం.రాబోయే రెండు సంవత్సరాలు మహేష్ బాబు నుంచి ఎటువంటి సినిమా వచ్చే అవకాశం లేకపోవడంతో ఉన్న సినిమాలనే రీరిలీజ్ చేస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861